సాక్షి 24/7
కృష్ణా జిల్లా
శనివారం 6-1-2018

- గ్రామాల్లో కోడిపందేల జోరు మొదలు
- అడ్డుకుంటామంటున్న రెవెన్యూ, పోలీసులు
- సజావుగా జరిగేందుకు అవగాహన ఒప్పందాలు
- కీలక ప్రాంతాల్లో స్థలాల మార్పు
- పందెంకోళ్లకు భారీ డిమాండ్





'తెల్లారింది లెగండోయ్ కొక్కొరొక్కో..' అంటూ పందెంకోళ్లు నిద్ర లేపుతుంటే, 'పంతం నీదా.. నాదా.. సై..' అంటూ పందెపురాయుళ్లు కత్తులు దూస్తున్నారు. సంక్రాంతి సందడి ప్రారంభమైందో లేదో గ్రామాల్లో కోడిపందేల జోరు రోజురోజుకూ పెరిగిపోతోంది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో పోలీసులను ప్రసన్నం చేసుకునే పనిలో కొందరుంటే, పందెం కోళ్లను దిట్టంగా పెంచి, కత్తులు సిద్ధం చేస్తున్నవారు మరికొందరు. మొత్తం మీద ఈ ఏడాది జిల్లాలో కోడిపందేలకు కోట్లు చేతులు మారుతున్నాయని సమాచారం.

2లో



బ్రహ్మయ్యలింగం చెరువులో అక్రమంగా సాగుతున్న కంకర, మట్టి తవ్వకాలు

అయ్యయ్యో.. బ్రహ్మయ్య

- బ్రహ్మయ్యలింగం చెరువులో యథేచ్ఛగా దోపిడీ
- కంకర, మట్టి తవ్వకాలు
- ఆరు నెలల్లో రూ.13.50 కోట్లు
- చోద్యంచూస్తున్న అధికార యంత్రాంగం
- సూత్రధారి టీడీపీ ప్రజాప్రతినిధి

2లో

అంతా తూచ్!



నిజనిర్ధారణ కమిటీ విచారణకు హాజరైన దుర్గగుడి అర్చకులు

'డిసెంబర్ 26వ తేదీ దుర్గగుడిలో ఎలాంటి తాంత్రిక పూజలు జరగలేదు. ఆలయ ప్రధాన అర్చకుడు బదరీనాథ్‌బాబు అలాంటి వారు కాదు. ఇతర అర్చకుల సహాయం తీసుకున్నారు. అంతే..' అంటూ దుర్గగుడి ఉద్యోగుల సంఘం నిజనిర్ధారణ కమిటీ ముందు వాపోయింది. శుక్రవారం ఉదయం నుంచి 11 గంటల పాటు సాగిన విచారణలో దేవాలయ ప్రతిష్ట దెబ్బతింటోందని వారంతా ఆవేదన చెందారు. అనంతరం ఉద్యోగులంతా కనీసం మీడియాతో కూడా మాట్లాడకుండా గప్‌చుప్‌గా వెళ్లిపోయారు.

2లో

భక్తి కలశం





మంగళగిరి మండలం చినకాకానిలోని ఎన్ఆర్ఐ మెడికల్ కళాశాల ప్రాంగణంలో అశ్వమేధా గాయత్రి యాగం శుక్రవారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. దేశ, విదేశాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. ఈ సందర్భంగా 11 వేల కలశాలతో యాత్ర నిర్వహించారు. యాగం ఈ నెల 8వ తేదీ వరకు ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

18లో

విచ్చలవిడిగా అనధికార లే అవుట్లు

- పెడనలో అక్రమంగా వెలుస్తున్న లే అవుట్లు
- ఆరుగురు అధికారులు సస్పెండ్ కావడంతో చర్చ
- పురపాలక సంఘ ఆదాయానికి భారీగా గండి
- అనధికార లే అవుట్లపై చర్యలు ఏవీ?

13లో

ఎమ్మెల్యే రక్షణనిధిపై దాడికి యత్నం

- టీడీపీ నేతల అనుచిత వ్యాఖ్యలు
- సమస్యలపై ప్రశ్నించినందుకే..
- సభ ముగించి వెళ్లిపోతుండగా ఎమ్మెల్యేపై దుర్భాషలు
- తిరువూరు జన్మభూమిలో తమ్ముళ్ల అతి



ఎమ్మెల్యేపైకి దూసుకొస్తున్న టీడీపీ నేతలు

18లో

అయ్యయ్యో.. 'బ్రహ్మయ్య'

సాక్షి, అమరావతి బ్యూరో: కృష్ణా–పశ్చిమగోదావరి జిల్లా సరిహద్దుల్లోని కొల్లేరు సరస్సుకు ఏటా నవంబర్ నుంచి ఫిబ్రవరి వరకు వేలాది విదేశీ పక్షులు వలస రావడం అందరికీ తెలిసిందే. విజయవాడ శివారులోని బ్రహ్మయ్యలింగం చెరువు కథ మాత్రం కాస్త భిన్నం. ఏటా డిసెంబర్ వచ్చిందంటే చాలు.. పొక్లెయిన్లు, లారీలు వందల సంఖ్యలో ఆ చెరువులోకి దూసుకువస్తాయి. జూన్ వరకు యథేచ్ఛగా కంకర, మట్టిని దోచేస్తాయి. ఏటా ఆరునెలలపాటు నిరాటంకంగా కొనసాగే ఈ దోపిడీ ఖరీదు దాదాపు రూ.13.50 కోట్లు. ఇంత దర్జాగా దోపిడీ సాగుతున్నా అధికార యంత్రాంగం కిమ్మనదు. ఎందుకంటే విజయవాడ శివారు ప్రాంతానికి చెందిన టీడీపీ ప్రజాప్రతినిధే ఈ గ్రావెల్, మట్టి దందా వెనుక సూత్రధారి.

చెరువులో యథేచ్ఛగా తవ్వకాలు

గన్నవరంలోని దాదాపు 1,100 ఎకరాల విస్తీర్ణంలో బ్రహ్మయ్యలింగం చెరువు ఉంది. టీడీపీ ప్రజాప్రతినిధి దోపిడీకి ఆ చెరువు కేంద్ర బిందువు. ఈ చెరువు నుంచి యథేచ్ఛగా కంకర, మట్టిని అక్రమంగా తవ్వేస్తున్నారు. 'నీరు–చెట్టు' పనుల ముసుగులో ఆ ప్రజాప్రతినిధి ఈ దందా సాగిస్తున్నారు. నిబంధనల ప్రకారం నీరు–చెట్టు పనుల కింద చెరువులు, తూముల్లో పూడికతీత, మట్టికోత నివారణ, జల సంరక్షణ, గట్లు పటిష్ట పరచడం వంటి పనులు చేపట్టాలి. అందుకు విరుద్ధంగా బ్రహ్మయ్యలింగం చెరువులో కంకర, మట్టిని తవ్వేస్తున్నారు. దాదాపు 20 అడుగుల లోతు వరకూ తవ్వేశారు. ఓవైపు 'నీరు–చెట్టు' పనుల కింద బిల్లులు చేసుకుంటున్నారు. మరోవైపు కంకర, మట్టి దోపిడీచేస్తూ కోట్లు కొల్లగొడుతున్నారు.

ఆరు నెలల్లో రూ.13.50కోట్లు

బ్రహ్మయ్యలింగం చెరువులో పదిరోజులుగా భారీస్థాయిలో గ్రావెల్, మట్టి దోపిడీ సాగుతోంది. వర్షాకాలం వచ్చే వరకు అంటే జూన్ నెలాఖరు వరకు ఈ దందా కొనసాగిస్తారు. రోజుకు దాదాపు 600 లారీల్లో గ్రావెల్, మట్టిని తరలిస్తుండటం గమనార్హం. రోడ్లు, రైల్వే ట్రాక్‌ల నిర్మాణం, ఇతర కాంట్రాక్టు పనులు, రియల్ ఎస్టేట్ వెంచర్లు తదితర వాటికి ఈ గ్రావెల్, మట్టిని విక్రయిస్తున్నారు. గ్రావెల్ ఒక లారీ లోడ్ కంకర రూ.1,500, మట్టి రూ.వెయ్యి చొప్పున ధర పలుకుతుంది. ఈ ప్రకారం రోజుకు సగటున రూ.7.50 లక్షలు విలువ చేసే కంకర, మట్టిని దోపిడీ చేస్తున్నారు. జూన్ నెలాఖరు వరకు అంటే రానున్న ఆరు నెలల్లో రూ.13.50 కోట్లు దోపిడీకీ తెగించారన్నది స్పష్టమవుతోంది. గత ఏడాది కూడా ఇలాగే 'నీరు–చెట్టు' పనుల పేరుతో తెగించి కంకర, మట్టి దోపిడీ చేశారు. ఈసారి అదే దోపిడీ పునరావృత్తం చేస్తున్నారు. టీడీపీ ప్రజాప్రతినిధి స్వయంగా పర్యవేక్షిస్తున్న వ్యవహారం కావడంతో అధికార యంత్రాంగం ప్రేక్షకపాత్రకే పరిమితమైంది.



రెఢీ

సాక్షి, మచిలీపట్నం: సంక్రాంతి పండుగ సమీపిస్తోంది. జిల్లాలో కోడిపందేల నిర్వహణకు పందెంరాయుళ్లు సన్నాహాలు మొదలుపెట్టేశారు. పైకి పందేలపై ఉక్కుపాదం మోపుతామని స్పష్టీకరిస్తున్న పోలీసులు లోపల పందెం రాయుళ్లతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇందుకు నిర్వహణ కేంద్రం వద్ద ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఇద్దరు చొప్పున కానిస్టేబుళ్లతో భద్రత ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం. కాగా, కలెక్టర్ లక్ష్మీకాంతం కోడిపందేలను అడ్డుకునేందుకు అధికారులతో కూడిన ఓ కమిటీని నియమించారు. ఎక్కడైనా పందేలు జరిగినట్లు సమాచారం అందితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో పందేల నిర్వహణపై ఉత్కంఠ ఏర్పడింది. ఒకవైపు పోలీసులు పందేలను ప్రోత్సహించేందుకు పావులు కదుపుతుండగా, మరోవైపు రెవెన్యూ అధికారులు ఏ మేరకు వాటిని నివారించగలరన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఈ తంతు మొత్తం ప్రజాప్రతినిధుల కనుసన్నల్లోనే జరుగుతుందన్నది వాస్తవం.

జిల్లాలో పరిస్థితి ఇదీ..

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జిల్లావ్యాప్తంగా ఏటా కోడి పందేలు జోరుగా నిర్వహిస్తారు. పెడన నియోజకవర్గంలోని కొంకేపూడి, నందమూరు, పుల్లపాడు, కాకర్లమూడి, నందమూరు, బందరు రూరల్ మండలంలోని కానూరు, గోపువానిపాలెం, మేకవానిపాలెం, పోలాటితిప్ప, రుద్రవరం, మాలకాయలంక, చిన్నాపురం, ఘంటసాల మండలం కొడాలి, శ్రీకాకుళం, పాపవినాశనం, మొవ్వ మండలం కూచిపూడి, గోడపాడు, బార్లపూడి, భట్లపెనుమర్రు, గూడూరు, కంకిపాడు మండలం ఈడ్పుగల్లు, గుడివాడ, నూజివీడు, కైకలూరు నియోజకవర్గాల్లో జోరుగా నిర్వహిస్తారు.

మోపిదేవిలో భారీ సెట్టింగులు

మోపిదేవీ మండలం వెంకటాపురం గ్రామంలో భారీస్థాయిలో పందేల నిర్వహణ జరగనుంది. ఏటా 30 ఎకరాల్లో టెంట్లు వేసి మరీ పందేల నిర్వహిస్తూ ఉంటారు. గత ఏడాది సినీ తారలు సైతం ఇందులో పాల్గొనసుండటంతో వీటికి మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. పందేలు సైతం భారీస్థాయిలో కాయడంలో ఇతర ప్రాంతాల నుంచి ప్రజలు భారీగా తరలివస్తారు. రూ.కోట్లు చేతులు మారతాయి. రూ.లక్ష నుంచి రూ.కోట్లల్లో పందేలు వేస్తుంటారు. కనీసం పందెం కాయాలంటే రూ.లక్ష ఉండాల్సిదేనన్న నిబంధన సైతం ఉంది. ఇప్పటికే పుంజులను పోషించే పనిలో పందెం రాయుళ్లు నిమగ్నమయ్యారు.

కుదిరిన ఒప్పందం

పందేల నిర్వహణకు ఇప్పటి నుంచే పోలీసులు, నిర్వాహకులకు మధ్య ఒప్పందం కుదిరినట్లు విమర్శలు వస్తున్నాయి. ఒక కేంద్రం నిర్వాహకుడు పోలీసులకు ముందస్తుగా రూ.10వేలు, నలుగురు వ్యక్తులు, ఆరు కోళ్లు అప్పగించాలి. నిర్వహణ సమయంలో ఏవైనా అవాంతరాలు ఎదురైతే పోలీసుల ఆధ్వర్యంలో ఉన్న వీటిపై చర్యలు తీసుకున్నట్లు చూపించి కోర్టుకు పంపుతారు. దీంతో పందెం రాయుళ్ల మనుషులను వెతికే పనిలో పడ్డారు. కాగా, ఎలాంటి అసాంఘిక సంఘటనలు జరగకుండా ఇద్దరు కానిస్టేబుళ్లను నియమించనున్నారు.

నిర్వహణపై అయోమయం

వాస్తవానికి కోడిపందేలు జరిగే పదిరోజుల ముందు నుంచీ వాటి విషయంలో స్పష్టత లేకపోవడం, చివరి నిమిషంలో ఏదోలా నిర్వహించడం, పరిపాటిగా మారింది. అయితే, ఈసారి హైకోర్టు ఘాటుగా స్పందించిన నేపథ్యంలో వీటిని ఇటు రెవెన్యూ, పోలీసు విభాగాలు ఎలా అడ్డుకుంటాయనేది ఆసక్తికరంగా మారింది. ఐదేళ్లుగా కోడిపందేల నిర్వహణ జిల్లాలో కొంతమంది నాయకులకు.. ముఖ్యంగా ఎమ్మెల్యేలకు ప్రతిష్టాత్మకంగా మారింది. కోర్టు ఆదేశాలను కూడా పట్టించుకోకుండా గతంలో కొంతమంది ఎమ్మెల్యేలు పందేల్లో పాల్గొనడం, ప్రారంభించడం చేశారు. అయితే, ఈ ఏడాది ముఖ్యమంత్రి సైతం పందేలకు దూరంగా ఉండాలని సూచించారు. వివిధ ప్రాంతాల పందెంరాయుళ్లు తమ ప్రాంతాల్లో పందేలు నిర్వహించాలని, ఆయా ప్రాంతాలకు పోలీసులు రాకుండా చూడాలని స్థానిక నాయకులపై ఒత్తిడి తెస్తున్నారు.

ఏటా ఇదే తంతు

గ్రామాల్లో కోడిపందేలు భారీగా నిర్వహిస్తారనే ప్రచారం నడుస్తోంది. దీనికి తగ్గట్టుగానే కొన్నేళ్లుగా పైన పేర్కొన్న ప్రాంతాల్లో భారీ ఎత్తున పందేలు నిర్వహించిన దాఖాలాలు ఉన్నాయి. రెండేళ్లగా వీటి విషయంలో పలువురు కోర్టుకు వెళ్లగా, వ్యాజ్యాలు కూడా నడిచాయి. కోడిపందేలను నిర్వహించకూడదనే స్పష్టమైన ఆదేశాలు ఉన్న తరుణంలో గడిచిన సంవత్సరం సుప్రీంకోర్టు కత్తులు కట్టకుండా, జీవులను హింసించకుండా ముందుకు వెళ్లవచ్చన్న వాదన తెరమీదకు తీసుకొచ్చింది. దీంతో పందెంరాయుళ్లు యథేచ్ఛగా పందేలు నిర్వహించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను కొంతమంది పక్కదోవ పట్టించారు. తాజాగా హైకోర్టు దీనిపై ఘాటుగా స్పందించింది. డీజీపీ, ప్రధాన కార్యదర్శులను బాధ్యులను చేసింది.

బరులకు దారులివీ..

పందెంరాయుళ్లకు సంవత్సరం మొత్తం ఒక ఎత్తయితే సంక్రాంతి పండుగ మూడు రోజులు ఒక ఎత్తు. దీనికోసం కొంతమంది సంవత్సరం మొత్తం ఎదురుచూస్తారు. కొందరు కోళ్ల పెంపకం ద్వారా ఉపాధి పొందుతున్నారు. ఒక్కో కోడిని సంవత్సరం మొత్తం మేపడం ద్వారా దాని సామర్థ్యాన్ని బట్టి రూ.50వేల నుంచి రూ.2 లక్షల వరకూ అమ్మకాలు, కొనుగోళ్లు జరుపుతున్నారు. ఇదే క్రమంలో ఈసారి పండుగకు కూడా కోళ్ల కొనుగోళ్లు పూర్తయ్యాయి.

స్థలం మార్చి.. ఏమార్చి..

ఎప్పుడూ వార్తల్లో నిలిచే ప్రాంతాలను పక్కనపెట్టి ప్రత్యామ్నాయ ప్రాంతాల్లో పందేల నిర్వహణకు రంగం సిద్ధమవుతోంది. చిన్నచిన్న పందేలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. అయితే, వీటి వివరాలు, ప్రాంతాలు ఎక్కడా బయటకు రాకుండా జాగ్రత్త పడుతున్నారు. ఈసారి కూడా జిల్లాలో భారీగా పందేలు నిర్వహిస్తారని భావిస్తున్నారు.

అంతా తూచ్..!

- డిసెంబర్ 26న ఎలాంటి తాంత్రిక పూజలు జరగలేదు
- ప్రధాన అర్చకుడు బదిరీనాథ్ బాబు అలాంటి వారు కాదు
- దేవాలయ ప్రతిష్ట దెబ్బతింటోంది
- నిజనిర్ధారణ కమిటీకి లేఖ ఇచ్చిన దుర్గగుడి ఉద్యోగులు



గెస్ట్‌హౌస్‌లో నిజనిర్ధారణ కమిటీ సభ్యులు

సాక్షి,విజయవాడ: దుర్గగుడిలో డిసెంబర్ 26వ తేదీ రాత్రి ఎలాంటి తాంత్రిక పూజలు జరగలేదంటూ శ్రీదుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం ఉద్యోగులు, అర్చకుల సంఘం నిర్ధారించింది. శుక్రవారం ఇంద్రకీలాద్రి గెస్ట్‌హౌస్‌లో ఉన్న నిజనిర్ధారణ కమిటీ సభ్యులు రఘునాథ్, చిర్రావూరి శ్రీరామశర్మను వారు కలిసి మాట్లాడి ఒక విజ్ఞాపన పత్రం అందజేశారు. ఆరోజు తాంత్రిక పూజలు జరిగే అవకాశమే లేదని, దేవాలయం ప్రతిష్ట దెబ్బతినడం తమకు ఎంతో బాధ కలిగిస్తోందంటూ ఆ పత్రంలో వివరించారు.

ఏ తప్పు జరగలేదు : ఆలయ సిబ్బంది

వేద పండితుడు గురునాథ ఘనాపాటి మాట్లాడుతూ ప్రధాన అర్చకుడు బదిరీనాథ్ బాబు తాంత్రిక పూజలు ఎప్పుడు చేసే అవకాశం లేదన్నారు. ఆయన పూర్వీకులు ఐదు తరాలుగా అమ్మవారి సేవలోనే ఉన్నారని, ఇప్పటికీ ఏ దేవాలయంలోనైనా స్వామివార్లకు, అమ్మవార్లకు అలంకారం చేయాలంటే ఆయనే వెళ్తారని చెప్పారు. అలాంటి వ్యక్తి తాంత్రిక పూజలు చేసేందుకు సహకరించే అవకాశమే లేదని అభిప్రాయపడ్డారు. బదిరీనాథ్‌బాబు ఒక్కరే పూజా కార్యక్రమాలు నిర్వహించలేరని, ఇతర అర్చకుల సహాయం తీసుకుంటారని చెప్పారు. మహిషాసురమర్దనీదేవి అలంకారం చేయాలంటే సామగ్రి కావాలని, అవేమి అక్కడ లేవని గుర్తుచేశారు. ఈ ఘటనలో దేవస్థానం సూపరింటెండెంట్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్, ఎస్పీఎఫ్ సిబ్బంది ఏ తప్పు చేయలేదని ఆలయ సిబ్బంది, ప్రతినిధులు తెలిపారు. దేవస్థానంలో సిబ్బంది, అర్చకుల్లో గ్రూపులు ఉన్నాయని, వాటివల్లే ఏదో జరిగిందనే ప్రచారం జరుగుతోందనే విమర్శలు ఉన్నాయని, అయితే తామంతా ఒకటేనని నిజనిర్ధారణ కమిటీకి వివరించారు. యూనియన్ నాయకుడు రాజు, వైదిక కమిటీ సభ్యులు ఎం.షణ్ముఖేశ్వరశాస్త్రి, కోటా ప్రసాద్, రంగాబత్తుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గతంలో ఈ సఖ్యత ఏమైంది?

నిజ నిర్ధారణ కమిటీ సభ్యుల్ని కలిసి బయటకు వచ్చిన అనంతరం అర్చకుల్లో విభేదాలు వచ్చాయి. గతంలో ఐదుగురు అర్చకులను దేవస్థానం నుంచి బలవంతంగా బయటకు పంపినప్పుడు ఈ సఖ్యత ఏమైందంటూ రవి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాడు లేని ఐక్యత ఇప్పుడు ఎందకంటూ ప్రశ్నించారు. అన్ని విషయాల్లోనూ దేవస్థానం సిబ్బంది ఏకతాటిపై ఉండాలనేదే తన ఆవేదనంటూ గట్టిగా చెప్పారు.

గప్‌చుప్‌గా..

విచారణ ఎదుర్కొని వచ్చిన వారంతా మౌనంగా వెళ్లిపోయారే తప్ప లోపల ఏమీ జరిగిందో మీడియాకు చెప్పేందుకు నిరాకరించారు. దేవస్థానంలోని విషయాలు బయటకు పొక్కడం వల్ల ఎవరూ నోరు ఎత్తవద్దంటూ ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చినట్లు తెలిసింది. దీంతో అందరూ మౌనంగానే వెళ్లిపోయారు. పాలకమండలి సభ్యులు కూడా అక్కడ కనిపించలేదు. చైర్మన్ యలమంచిలి గౌరంగ బాబును ఆయన చాంబర్‌లో రఘునాథ్, శ్రీరామ్‌శర్మ కలిశారు. ఆరోజు జరిగిన దానిపై ఆయన అభిప్రాయం కోరగా, పోలీసు నివేదిక వచ్చాక చెబుతానని అన్నట్లు తెలిసింది.

11 గంటల పాటు విచారణ

ఉదయం 9 నుంచి రాత్రి 8 గంటల వరకు నిజనిర్ధారణ కమిటీ సభ్యులు విచారణ చేశారు. ఆరోజు వ్యవహారంలో బాధ్యులైన పార్థసారథితో పాటు అర్చకులు, దేవస్థానం ఇద్దరు ప్రధాన అర్చకులు, స్థానాచార్య, ఇతర అర్చకులను పిలిచి విచారణ చేశారు.

గమనిక: సోనోవిజన్, కళానికేతన్, బిగ్‌సి, కో-స్పాన్సర్స్ మరియు ఈపేజీలో ప్రచురించిన షోరూమ్‌లలో షాపింగ్ చేసి లక్కీ డ్రా కూపన్స్ పొందండి

ఈ రోజే ఆఖరి రోజు

సాక్షి పండుగ సంబరాలు

13వ రోజు డ్రా విజేతలు

వేదిక: కళానికేతన్, M.G. రోడ్డు, విజయవాడ


బహుమతి	కూపన్ నెం.	విజేత పేరు	షోరూం పేరు
బంపర్ బహుమతి	069885	యం. సాయిలక్ష్మి	సోనోవిజన్(గుడివాడ)
మొదటి కన్సులేషన్	059721	జ్యోతి	కళానికేతన్
రెండవ కన్సులేషన్	077724	రాజారెడ్డి	కళానికేతన్
మూడవ కన్సులేషన్	069999	M.N.ఫణికుమార్	సోనోవిజన్
నాల్గవ కన్సులేషన్	030357	డి. రాజేష్	బిగ్-సి
ఐదవ కన్సులేషన్	049512	పి. పావని	వరుణ్‌మోటార్స్

సాక్షి పండుగ సంబరాలు

(డి. 06-01-2018)

14వరోజు డ్రా నేటి సాయంత్రం 4 గంటలకు

వేదిక DARA'S MOBILE & GADGET SUITE విజయా టాకీస్ సెంటర్ ఏలూరు రోడ్డు, విజయవాడ



మీ కోసం

విద్యుత్ బిల్లుల చెల్లింపు...

- కైకలూరు : కైకలూరు విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద ఉదయం నుంచి విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని బిల్ కలెక్టర్ ఏవీఎల్ శ్రీనివాసరావు చెప్పారు.
- ముదినేపల్లి రూరల్ :మండలంలోని పెద గొన్నూరులో ఉదయం 9 గంటల నుంచి విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని బిల్ కలెక్టర్ మన్నన్ తెలిపారు.

వీఐపీ డైరీ

- కై కలూరు : మండల తహసీల్దారు శ్రీను నాయక్, ఎంపీడీవో దివాకర్, వ్యవసాయాధికారి రమేష్ నాయుడు, ఎంఈవో రామారావులు జన్మభూమి –మా ఊరు కార్యక్రమాల్లో పాల్గొంటారు.
- తహసీల్దార్ పి. మధుసూదనరావు, ఎంపీడీవో వి. పూర్ణచంద్రరావు ఇంగ్లిపాకలంక, నందిగామలంక, పెనుమాకలంకలో జరిగే జన్మభూమి గ్రామసభలో పాల్గొంటారు.
- ముదినేపల్లి రూరల్ : ఎంపీడీవో కె.మణికుమార్, తహసీల్దార్ ఎం.సూర్యారావు చేవూరు, కాకరవాడ, సింగరాయపాలెంలో జరిగే జన్మభూమి గ్రామ సభల్లో పాల్గొంటారు.

‘జన్మభూమి’ కష్టాలు..!

- సర్కారీ స్కూళ్ల విద్యార్థులతో ప్రభుత్వ చెలగాటం
- జన్మభూమి సందర్భంగా విద్యార్థులతో ర్యాలీలు
- పరీక్షల సమయంలో నష్టపోతున్న విద్యార్థులు
- ఉపాధ్యాయులకు అదనపు బాధ్యతలపై ఆగ్రహం

సాక్షి ఫోకస్

కైకలూరు :

ప్రభుత్వ సొంత డబ్బా ప్రచారానికి విద్యా వ్యవస్థను సాధనంగా ఉపయోగిస్తున్నారు. ప్రజా సంక్షేమంలో విద్యార్థులను భాగస్వాములుగా చేస్తామనే వంకతో వారి చదువులను చిదిమేస్తున్నారు. పరీక్షలు దగ్గర పడుతున్న తరుణంలో పంచాయతీల వద్ద గ్రామ సభల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు పడరాని పాట్లు పడుతున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు, విద్యార్థులు జన్మభూమిలో తప్పనిసరిగా భాగస్వాములను చేయాలనే ఉత్తర్వులు విద్యావ్యవస్థపై ప్రభావం చూపుతుంది. బోధనేతర కార్యక్రమాల్లో టీచర్లు, విద్యార్థులను భాగస్వాములను చేయరాదంటూ విద్యాహక్కు చట్టం స్పష్టంగా పేర్కొంది. చదువే ప్రధానాంశంగా వారి జీవనం సాగాల్సి ఉంది. అటువంటిది ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాలకు ఉపాధ్యాయులు, విద్యార్థులను భాగస్వాములు చేయడంపై పలువురు విమర్శిస్తున్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఫిబ్రవరి ఒకటి నుంచి ప్రాక్టికల్ పరీక్షలు, 28 నుంచి పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి. గ్రామసభలు జరిగే పంచాయతీల పరిధి లోని పాఠశాలల్లో గడిచిన మూడేళ్లలో ప్రభు త్వ పథకాలపై వ్యాస, మౌఖిక, ఉపన్యాస, చర్చల వంటి కార్యక్రమాలను నిర్వహించా లని ఆదేశించింది. అదే విధంగా పీఈటీలు క్రీడలు నిర్వహిస్తున్నారు. దీంతో విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారు.



రామవరంలో మంత్రి కామినేని కోసం ఎదురుచూస్తూ నీరశించిన విద్యార్థులు

నియోజకవర్గ పరిధిలో ప్రాథమిక పాఠశాలలు	175
ప్రాథమికోన్నత పాఠశాలలు	46
ఉన్నత పాఠశాలలు	31
మొత్తం	252

విద్యార్థులకు తప్పని తిప్పలు....

నియోజకవర్గం వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ ప్రాతినిధ్య నియోజకవర్గం కావడంతో అత్యుత్సహంగా విద్యార్థులను అధికారులు, నాయకులు గ్రామ సభలకు తరలించారు. కైకలూరు మండలం ఈ నెల 4న దొడ్డిపట్ల, రామవరం గ్రామాల్లో గ్రామ సభలు జరిగాయి. రామవరం గ్రామ సభ మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమయ్యింది. మంత్రి కామినేని శ్రీనివాస్ మధ్యాహ్నం 2 గంటలకు వచ్చారు. దొడ్డిపట్ల హైస్కూల్ విద్యార్థులను ఉదయం 8 గంటల నుంచి దొడ్డిపట్ల, రామవరం గ్రామ సభలకు ఉపయోగించారు. పాపం మధ్యాహ్నం 3 గంటల వరకు రామవరంలో మం త్రి కామినేని కోసం ఆకలితో అలమటిస్తూ ఉపాధ్యాయులు, విద్యార్థులు వేచివున్నారు. మండవల్లి మండలం చింతపాడులో ఈ నెల 3న జన్మభూమి సభ జరిగింది. మంత్రి కామినేనికి స్వాగతం పలకడానికి విద్యార్థులను గంట సమయం మండుటెండలో నిలబెట్టారు. ఇదే పరిస్థితి అనేక చోట్ల కనిపిస్తోంది.

మదనపడుతున్న టీచర్లు.....

ప్రభుత్వ ఉత్తర్వులను కాదనలేక ఉపాధ్యాయులు మదనపడుతున్నారు. ప్రతి రోజూ డాక్యుమెంటేషన్, పోటీలను ఎంఈవో కార్యాలయానికి పంపిచే బాధ్యతను ఆయా పాఠశాలల హెచ్ఎంలు తీసుకోవల్సి వస్తోంది. కార్పొరేషన్ విద్యాసంస్థలను మినహాయించి, కేవలం ప్రభుత్వ ఉపాధ్యాయులకు బాధ్యత అప్పగించడం అన్యాయమని పేరు చెప్పడానికి ఇష్టపడని ఓ ఉపాధ్యాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే జనవరిలో జరగాల్సిన ఎస్ఏ– 1 పరీక్షలను జన్మభూమి సభల రిత్యా డిసెంబరులోనే నిర్వహించారన్నారు. ఏమైన విద్యావ్యవస్థ కు రాజకీయం అంటించడంపై విద్యావేత్తలు, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పేద విద్యార్థులంటే చులకనే..



పేద విద్యార్థులకు చదువే ప్రాణం. అటువంటిది ప్రభుత్వ కార్యక్రమాలకు ఉపయోగించడం సరైనది కాదు. పరీక్షలు దగ్గరపడుతున్న రోజుల్లో విద్యార్థులతో మరుగుదొడ్ల సర్వే చేయిస్తున్నారు. ఇటువంటి పనులు విద్యార్థుల చదువుపై ప్రభావం చూపుతుంది. ఇప్పటికైనా గ్రామసభలకు విద్యార్థులను తీసుకురాకుండా చూడాలి.

– కె.లాజరు, కైకలూరు, కలిదిండి మండాల సీపీఎం కార్యదర్శి

విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్నారు..



మంత్రులకు స్వాగతం పలకడానికి గంటల తరబడి విద్యార్థులు ఎండలో వేచి ఉంటున్నారు. రాజకీయ నాయకులు ప్రభావం విద్యాలయాలపై పడడంతో ఉపాధ్యాయులు మౌనంగా ఉంటున్నారు. కార్పొరేట్ స్కూల్స్‌ను మినహాయించి కేవలం ప్రభుత్వ పాఠశాలలను బాధ్యులుగా చేయడం అన్యాయం. ఈ చర్యలను పూర్తిగా ఖండిస్తున్నాను.

– ఎస్.డి.భాషా, కైకలూరు

కోర్టు వద్దన్నా కోడిపందేలకు ఏర్పాట్లు

మండవల్లి : కోర్టు కోడిపందేలకు అడ్డుచెప్పినా నిర్వాహణకు నాయకులు ఏర్పాటు చేయడంపై స.హ.ప్ర.ఐ. వేదిక రాష్ట్ర కార్యదర్శి యల్.ఎస్ భాస్కరరావు శుక్రవారం సాయంత్రం మాట్లాడుతూ చట్టాలను గౌరవించి అమలు చేయాల్సిన నేతలు ఈవిధంగా ప్రవర్తించడం శోచనీయమన్నారు. ఇటువంటి నాయకులను ప్రజాప్రతినిధులుగా ఎన్నుకున్నామా అని ప్రజలు ముక్కుమీద వేలు వేసుకుంటున్నారని విమర్శించారు. చట్టవిరుద్ధంగా రహదారుల పక్కన, నివాసాలమధ్య బ్రాందీషాపులు, బెల్టుషాపులు నిర్వహిస్తూ, ప్రజలను మద్యానికి బానిసలు చేస్తూ కుటుంబాలను వీధిపాలు చేస్తున్నారని విమర్శించారు.

వెండితెర తెలుగు/హిందీ



కైకలూరు
విజయలక్ష్మి : ఎమ్‌సీఏ
మాగంటి : హలో!
ముదినేపల్లి:
పూర్ణిమా థియేటర్ : ఎమ్‌సీఏ

చేవూరులో సంక్రాంతి సంబరాలు

ముదినేపల్లి రూరల్ : మండలంలోని చేవూరు యూపీ స్కూల్లో సంక్రాంతి సంబరాలు ప్రధానోపాధ్యాయుడు కలిదిండి కిషోర్‌బాబు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. మెయిన్ రోడ్డుపై రంగవల్లుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. విద్యార్థుల రంగవల్లులు గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ పోటీల్లో హర్షిత, కీర్తి, అశ్వితప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందారు. వీరికి యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు వి.సత్యనారాయణ, ఎస్ఎమ్ సి. చైర్మన్ వి.సజనీ కిర ణ్, ఉపాధ్యాయురాలు బి.ఝాన్సీలక్ష్మి బహుమతులందజేశారు. వివిధ అంశాలతో చేపట్టిన సైన్స్ ఎగ్జిబిషన్ తిలకించి గ్రామస్తులు విద్యార్థులను అభినందించారు.



రంగవల్లుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

డిజిటల్ తరగతి గది ప్రారంభం

ముదినేపల్లి రూరల్ : మండలంలోని వణుదుర్రు యూపీ స్కూల్లో డిజిటల్ తరగతి గదిని ఎంపీపీ పోసిన కుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు భూపతి నాగకళ్యాణి శుక్రవారం ప్రారంభించారు. గ్రామానికి చెందిన యూఎస్ఏలో స్థిరపడ్డ బర్ల శ్రీనివాస్ తండ్రి అప్పారావు జ్ఞాపకార్థం డిజిటల్ తరగతిగదికి అవసరమైన ఉపకరణాల కోసం రూ. లక్ష వితరణ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యురాలు మాట్లాడుతూ విదేశాల్లో స్థిరపడినప్పటికీ జన్మభూమిపై మమకారంతో విద్యాభివృద్ధికి సాయమందించిన శ్రీనివాస్‌ను అభినందించారు. మండల ప్రత్యేకాధికారి ఎండీ యాకూబ్ బాషా, ఎమ్యీవో బొడ్డు శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయుడు జి.రమేష్, టీడీపీ నేతలు కొత్తూరి విఠల్, బొప్పన సుందర రామయ్య, పోసిన పాండురంగారావు పాల్గొన్నారు.

రాజన్న రాజ్యం వైఎస్ జగన్‌తోనే సాధ్యం

- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త దూలం నాగేశ్వరరావు
- కానుకొల్లులో రచ్చబండ, పల్లెనిద్ర



రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఎన్నార్

కానుకొల్లు(మండవల్లి) :

రాజన్న రాజ్యం వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. మండలంలోని కానుకొల్లు గ్రామంలో రచ్చబండ, పల్లెనిద్ర కార్యక్రమం మండల అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, మండల బీసీ విభాగం అధ్యక్షుడు శొంఠి వీరముసలయ్య ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. డీఎన్నార్ మాట్లాడుతూ దివంగత నేత వైఎస్ రాజశేఖరెడ్డి పాలనలో స్వర్ణయుగం చూచిన రైతులు ఇప్పుడు రాతియుగం చూస్తున్నారని విమర్శించారు. రైతులను రుణమాఫీ అని ప్రలోభపెట్టి వారిని నట్టేటముంచిన ఘనత చంద్రబాబు ప్రభుత్వానిదేనన్నారు. ప్రభుత్వం మూడు సంవత్సరాల నుంచి దాళ్వాసాగుకు నీరందించలేక చేతులెత్తేయడంతో రైతులు ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రైతుల సమస్యలు మంత్రి కామినేనికి పట్టవా అని ప్రశ్నించారు. ప్రజల కష్టాలు తీరాలంటే టీడీపీ పాలనను అంతమొందించి వైఎస్సార్ సీపీనీ గెలిపించి వైఎస్ జగన్‌ను సీఎంను చేయాలన్నారు. ప్రజల సమస్యలు తీర్చడానికి వైఎస్ జగనన్న నవరత్నాలు ప్రకటించి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయడానికి ఎదురుచూస్తున్నారని తెలిపారు. అన్నవస్తున్నాడు, నవరత్నాలు తెస్తున్నాడు కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. గ్రామస్తులు పలు సమస్యలను డీఎన్నార్, నేతల దృష్టికి తెచ్చారు. రాష్ట్ర నాయకులు నిమ్మగడ్డ బిక్షాలు, చేబోయిన వీర్రాజు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులను డ్వాక్రా మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులను మోసం చేసిందని ధ్వజమెత్తారు. ఎంపీపీ సాకా జసింత, వైస్ ఎంపీపీ యార్లగడ్డ సత్యనారాయణ, జిల్లా కార్యదర్శులు జాస్తి బాబూరాజేంద్రప్రసాద్, పరింకాయల వెంకటేశ్వరరావు, గుడివాడ బాలాజి, బోనం శేషగిరి, తేరా అలెక్స్, మెండెం ఏసుమణి, వెలగపల్లి బేబీసరోజిని, ఎంపీటీసీలు పెరుమాళ్ళ కొండారెడ్డి, షేక్ ఇస్మాయిల్, మండల కార్యదర్శులు నర్రా వెంకటేశ్వరరావు, పెడసనగంటి కనకాచారి, ఎరిచర్ల సులోచన, గ్రామ అధ్యక్షుడు గోబోతుల శ్రీనివాసరావు, గ్రామ పార్టీ నాయకులు చిట్టూరి నరేష్, రాజులపాటి సత్యనారాయణ, గోబోతుల పెద్దిరాజు, పరసా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నూతన పీఆర్‌టీయూ కార్యవర్గం ఎన్నిక

కైకలూరు : మండల నూతన పీఆర్‌టీయూ ఎన్నిక స్థానిక ఎంపీయూపీఎస్ ఉర్దూ పాఠశాలలో గురువారం జరిగింది. మండల అధ్యక్షుడిగా పి.వి.సుబ్రహ్మణ్యం (వింజరం), జనరల్ సెక్రటరీగా కె.చక్రవర్తి (ఆచవరం)లు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సంఘ నాయకులు సి.హెచ్.చంద్రశేఖర్, జి.వి.ఎస్.రామాంజనేయులు, బలరాం, సముద్రుడు, ప్రభాకర్, గోపయ్య, జయరాంనాయుడు, సురేష్‌కుమార్, రామారావు, నాగరాజు, దానం ప్రసాద్, శివాజీలు పాల్గొన్నారు. నూతన కార్గవర్గాన్ని శుక్రవారం పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

ఆకట్టుకుంటున్న నగర సంకీర్తన

మండవల్లి : మండవల్లిలో కొనసాగుతున్న నగరసంకీర్తన కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. స్థానిక బాబా ఆలయం నుంచి భక్తులు శుక్రవారం ఉదయం బయలుదేరి గ్రామంలోని వీధుల్లో నగరసంకీర్తన నిర్వహించారు. బాబా భక్తులు బాబాపై సంకీర్తలను ఆలపించారు. కార్యక్రమం ఈ నెల 13వరకు జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

తెగుళ్ల నివారణకు సూచనలు పాటించాలి

అయ్యవారిరుద్రవరం(మండవల్లి) : మండలంలోని అయ్యవారిరుద్రవరంలో మినుము పైరులో తెగుళ్లను గమనించినట్లు మండవల్లి సబ్‌డివిజన్ ఏడీఏ ఐ విజయభాను శుక్రవారం తెలిపారు. పొలాల్లో చౌడు ఎక్కువగా ఉండడంతో వేరుకుళ్లు తెగులు, పచ్చపురుగు, పొగాకు లద్దిపురుగు ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు. చౌడు నివారణకు 2 కేజీల మల్టికే, 500 గ్రాముల జింక్ 200 లీటర్ల నీటితో కలిపి పిచికారి చేయాలని పేర్కొన్నారు. లద్దిపురుగు నివారణకు నివాలూరాన్ 250 మి.లీ 1 కేజీ విషపుఎరలు వాడాలని తెలిపారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ


విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేస్తున్న ట్రస్టు సభ్యులు

ముదినేపల్లి రూరల్ : మండలంలోని పెదపాలపర్రు పంచాయతీ పరిధిలోని పాఠశాలల విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, స్కూల్ బ్యాగులు శుక్రవారం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన గంటా వెంకటరమణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చైర్మన్ గంటా కిషోర్‌కుమార్ బ్యాగులను అందజేశారు. గ్రామంలోని సీఎస్ఐ, మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలు, చినప్రత్తిపాడు సీఎస్ఐ పాఠశాల విద్యార్థులకూడా అందించారు. ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ తనతండ్రిపేరున నెలకొల్పిన ట్రస్ట్ ఆధ్వర్యంలో 5ఏళ్లుగా విద్యాభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. గ్రామ ప్రముఖులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడలపై యువత ఆసక్తి పెంచుకోవాలి

కాళ్ళపాలెం (కలిదిండి) : యువత క్రీడలపై ఆసక్తి పెంచుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశించడం అభినందనీయమని నియోజకవర్గ నేతలు వైఎస్సార్ సీపీ సమన్వయకర్త దూలం నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నాయకుడు మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం కాళ్ళపాలెంలో దివంగత ఎమ్మెల్యే వంగవీటి మోహనరంగా మెమోరియల్ 13 వ వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా యువత క్రీడలపై ఆసక్తి పెంచుకుని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలనే లక్ష్యంతో నిర్వహించే ఆటలను స్నేహ భావంతో ఆడాలన్నారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఇతరులకు ఆదర్శవంతంగా పారదర్శకతతో వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మురళీ, మాజీ సర్పంచ్ పేటేటి వివేకానంద, పన్నాస బుజ్జి, కోర్టు సన్నీ, పేటేటి ప్రసాద్, అరవింద్, హరిప్రసాద్, యుగంధర్, పవన్, నాగరాజు, కోడే నాగరాజు పాల్గొన్నారు.

మంత్రి గారు.. ఇంటి జాగా ఇప్పించడయ్యా..

- జన్మభూమి గ్రామ సభలో మంత్రికి వినతి
- అర్జీలు అందిస్తుంటే అడ్డుకుంటున్న పోలీసులు
- అలిగిన టీడీపీ నాయకులు


కైకలూరు సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కామినేని శ్రీనివాస్

కైకలూరు : మంత్రి గారు.. ఇప్పటికే రెండు పర్యాయాలుగా జన్మభూమి సభల్లో ఇంటి కోసం అర్జీలు ఇచ్చాం. ఇప్పటికై నా మాకు ఇంటి స్థలం ఇప్పించాలని పలువురు మహిళలు కోరారు. మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు అధ్యక్షతన కైకలూరు పంచాయతీ కార్యాలయం వద్ద జన్మభూమి – మా ఊరు కార్యక్రమం శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ కై కలూరు పంచాయతీ ప్రజలకు రూ.1.90 కోట్లతో శాండ్ వాటర్ ఫిల్టరును సంక్రాంతికి ప్రారంభిస్తామన్నారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో జరగని విద్యుత్ ట్రాన్స్‌పార్మర్లు, సబ్ స్టేషన్ల ఏర్పాటు నియోజకవర్గంలో జరిగిందన్నారు. ఆక్వా రైతులందరికి నాణ్యమైన విద్యుత్‌ను సబ్సిడీపై అందిస్తున్నామన్నారు. కొల్లేరు ఆపరేషన్ సమయంలో ధ్వంసం చేసిన జిరాయితీ భూములన్నింటిని మరో ప్రాంతంలో తిరిగి పంపిణి చేస్తామని హామీ ఇచ్చారు. పోలవం పూర్తయితే రెండో పంటకు ఖచ్చితంగా నీరందిస్తామని చెప్పారు. ఇదిలా ఉంటే గ్రామ సభ ప్రారంభంలో జన్మభూమి కమిటీ సభ్యుడు వీరాబత్తిన సుధా, పోలవరపు లక్ష్మీరాణిలను ఆహ్వానించడకపోవడంతో వారు అలిగారు. తర్వాత స్టేజీమీదకు రావాలని ఆహ్వానించిన వెళ్లలేదు. సమస్యలపై అడుగుతున్న ప్రజలను పోలీసులు, మంత్రి అనుచరులు అడుగడుగునా అడ్డుకున్నారు. శిథిలావస్థకు చేరిన టీటీడీ కార్యాలయానికి మరమ్మతులు చేయాలని బీజేపీ రాష్ట్రా కార్యవర్గ సభ్యులు వేంపాటి విష్ణురావు వినతిపత్రం అందించారు. ఉదయం ఆటపాకలో జరిగిన జన్మభూమి సభకు మంత్రి కామినేనితో మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ హాజరయ్యారు. కార్యక్రమాల్లో కై కలూరు, ఆటపాక సర్పంచ్‌లు శ్యామలత, అప్పారావు, జెడ్పీటీసీ విజయలక్ష్మీ, ఎంపీపీ బండి సత్యవతి, ఏఎంసీ చైర్మన్ సామర్ల శివకృష్ణ, ఎంపీటీసీలు, ప్రత్యేకాధికారి ఆనందబాబు, తహసీల్దారు శ్రీను నాయక్, ఎంపీడీవో ఆర్.దివాకర్, ఈవో డి.లక్ష్మీనారాయణ, బీజేపీ నాయకులు అడవి కృష్ణ, అమృతకమలాకరరావులు పాల్గొన్నారు.

సమస్యలపై అధికారులను నిలదీసిన ప్రజలు

లోడిదలంక (కలిదిండి) : గ్రామానికి మంచినీరు లేదని, ఉపాధి పనులకు బిల్లులు చెల్లించలేదని, ట్యాపుల్లో నీరు దుర్వాసన కొడుతున్నాయని శుక్రవారం లోడిదలంకలో జరిగిన జన్మభూమి–మా ఊరు గ్రామ సభలో పలువురు గ్రామస్తులు అధికారులను నిలదీశారు. సర్పంచ్ రాకపోవడంతో ఉప సర్పంచ్ బద్రపల్లి ధర్మారావు అధ్యక్షతన సభలో ప్రభుత్వం ద్వారా చేసిన అభివృద్ధి పనులను ఎంపీడీవో ఆంజనేయులు తెలియచేశారు. గ్రామంలో దాదాపు రూ. 3 లక్షల ఉపాధి పనుల బిల్లులు 2016 నుంచి పెండింగ్‌లో ఉన్నాయని చేసిన పనికి డబ్బు చెల్లించకపోతే తాము ఏమితిని బతకాలని వేదికవద్దకు వెళ్లి ఎంపీడీవోను నిలదీశారు. ఫీల్డ్ అసిస్టెంట్‌ను వివరణ కోరగా బిల్లులు పెండింగ్ ఉన్నాయని సగం బిల్లు బ్యాంకుకు జమ అయినట్లు సమాచారం వచ్చిందని చెప్పారు. మంచినీటి వంతుకోసం ఎదురు చూస్తున్నామని కార్యదర్శి సారధి చెప్పారు. రక్షిత మంచినీటి పథకం ట్యాంకు మెట్లు పడిపోయాయని శుభ్రం చేయడానికి ఎక్కే అవకాశం లేక కడగలేక పోతున్నామని కార్యదర్శి చెప్పారు. మెట్లు నిర్మాణానికి తాను నిధులు మంజూరు చేయిస్తానని ఎంపీడీవో హామీ ఇచ్చారు. సభలో డ్వాక్రా గ్రూపులకు రుణాలు మంజూరు చేస్తున్నామని వెలుగు ప్రాజెక్ట్ ఏపీఎం ఆదినారాయణ తెలిపారు. ఆర్ఐ రత్నకుమారి ఐదుగురికి రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ప్రత్యేకాధికారి గ్రామానికి రాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి, సంతోపురం, సానారుద్రవరం గ్రామాల్లో కూడా గ్రామ సభలు జరిగాయి.


పులపర్రు(మండవల్లి) : ప్రజల చెంతకు అధికారులు వచ్చి సమస్యలు పరిష్కరించడమే జన్మభూమి గ్రామసభల ఉద్దేశ్యమని రాష్ట్ర ఆరోగ్య, వైద్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ అన్నారు. పులపర్రు, నుచ్చుమిల్లి, తక్కెళ్ళపాడు గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు ఆయా సర్పంచ్‌ల అధ్యక్షతన జరి గాయి. పులపర్రు గ్రామసభలో మంత్రి కామినేని శ్రీనివాస్ పాల్గొని ప్రసంగించారు. మంత్రి మాట్లాడుతూ కార్యాలయాల చుట్టూ తిరిగి సమస్యలు పరిష్కరించుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

కృష్ణాజిల్లా | శనివారం | జనవరి | 6 | 2018 సాక్షి

భవిష్యం

మేషం: ముఖ్య నిర్ణయాలలో మార్పులు వచ్చే అవకాశం ఉంది. అనుకోని ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. దైవ దర్శనాలు చేసుకుంటారు. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి.

వృషభం: పనుల్లో స్వల్ప అవరోధాలు. ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. ఆరోగ్య భంగం. రుణాలు చేయాల్సి వస్తుంది. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశ.



మిథునం: బాకీలు వసూలు అవుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. పరిచయాలు పెరుగుతాయి. ఇంటాబయటా అనుకూలం. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు హోదాలు.

కర్కాటకం: కుటుంబ సమస్యలు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

సింహం: అప్రయత్న కార్యసిద్ధి. పోటీపరీక్షల్లో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితులు.

కన్య: కొత్త రుణాలు చేస్తారు. దూర ప్రయాణాలు చేసే అవకాశం ఉంది. ఆరోగ్య భంగం. బంధువులతో మాటపట్టింపులు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిళ్లు.

తుల: ఉద్యోగయత్నాలు కలసివస్తాయి. సంఘంలో గౌరవం. కుటుంబంలో శుభకార్యాలు. ఆర్థికాభివృద్ధి. వృత్తి, వ్యాపారాలు సజావుగా కొనసాగుతాయి.

వృశ్చికం: నూతన ఉద్యోగ యోగం. ముఖ్య నిర్ణయాలు. మీ ఆశయాలు నెరవేరతాయి. స్థిరాస్తి లాభం. వ్యాపారులకు ఊహించని లాభాలు. ఉద్యోగులకు ప్రమోషన్లు.

ధనుస్సు: శ్రమకు ఫలితం కనిపించదు. ఉద్యోగ యత్నాలు నిరాశ కలిగిస్తాయి. ముఖ్యమైన పనులు ముందుకు సాగవు. వ్యాపార, ఉద్యోగాలు నిరుత్సాహపరుస్తాయి.

మకరం: బంధువుల నుంచి సమస్యలు. ఆర్థిక ఇబ్బందులు. ప్రయాణాలు వాయిదా వేస్తారు. వ్యాపారాలలో గందరగోళం. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.

కుంభం: కొత్త మిత్రులు పరిచయం అవుతారు. శుభవార్తలు అందుతాయి. వ్యవహారాలలో అనుకూలత. సంఘంలో గౌరవం పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో సమస్యలు అధిగమిస్తారు.

మీనం: విద్యార్థులు శుభవార్తలు అందుకునే అవకాశం ఉంది. వ్యవహార విజయం. ఆహ్వానాలు, గ్రీటింగ్‌లు అందుతాయి. దైవ దర్శనాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం



- **సుదర్శనం :** రూ. 300 దర్శనం ఈ నెల 9 నుంచి మార్చి 31 తేది వరకు అందుబాటులో ఉన్నాయి.
- **వసతి గదులు :** మార్చి నుంచి అందుబాటులో ఉన్నాయి.బుక్కింగ్ చేసుకునే వారు గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకురావలెను.
- **డైరీ :** తిరుమల తిరుపతి దేవస్థానం 2018 డైరీ రూ. 120, క్యాలెండర్ రూ. 90లకు అందుబాటులో కలవు.
- **ఆర్జిత బ్రహ్మోత్సవం :** (ప్రతిరోజు) మధ్యాహ్నం 1.30గంటలకు – రూ. 200 (ఒకరికి)
- **అష్టదళపాద పద్మారాధన :** ప్రతి మంగళవారం ఉదయం 5.30 గంటలకు – రూ. 1250 (ఒకరికి)
- **సుప్రభాతం :** ప్రతిరోజు ఉదయం 2.30 గంటలకు – రూ. 120 (ఒకరికి)
- **ఊంజల సేవ :** ప్రతిరోజు మధ్యాహ్నం 1.00 గంటకు – రూ. 200 (ఒకరికి)
- **వసంతోత్సవం :** ప్రతిరోజు మధ్యాహ్నం 2.30 గంటలకు – రూ. 300 (ఒకరికి)
- **నిజపాదదర్శనం :** ప్రతి శుక్రవారం ఉదయం 5.30 గంటలకు – రూ. 200 (ఒకరికి)
- **విశేషపూజ :** ప్రతి సోమవారం ఉదయం 6.30 గంటలకు – రూ. 600 (ఒకరికి)
- **కల్యాణం :** ప్రతిరోజు మధ్యాహ్నం 12గంటలకు – రూ. 1000 (జంటకు)
- తిరుమలలో వివాహం చేసుకునే వారు ముందుగా టీటీడీ ఈ–దర్శనం కౌంటర్ వద్ద నమోదు చేయించుకోవాలి.
- దర్శనం, గదులను 90 రోజులు ముందు నుంచి జారీ చేస్తారు.
- **ఆర్జిత సేవల టిక్కెట్లు** 60 రోజుల ముందు నుంచి జారీ చేస్తారు.
- **కౌంటర్ పనిచేయు వేళలు :** ఉదయం 9 నుంచి 1గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి 6గంటల వరకు, ఫోన్ : 220172, ప్రతి మంగళవారం సెలవు

– చిలకలపూడి (మచిలీపట్నం)

తిరుమలలో శుక్రవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 15 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయింత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణసేవ–ఖాళీలేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

విమాన వేళలు

గన్నవరం విమానాశ్రయం నుంచి విమానాలు బయలుదేరు వేళలు

న్యూఢిల్లీకి		
ఎయిరిండియా	09.05	ప్రతిరోజు
ఎయిరిండియా	17.30	ప్రతిరోజు
ఎయిరిండియా	20.40	ప్రతిరోజు
హైదరాబాద్‌కు		
స్పైస్‌జెట్	08.35	ప్రతిరోజు
ఎయిరిండియా	12.10	బుధవారం మాత్రమే
స్పైస్‌జెట్	14.40	బుధవారం మినహా
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	17.35	ప్రతిరోజు
బెంగళూరుకు		
స్పైస్‌జెట్	07.45	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మినహా
స్పైస్‌జెట్	20.10	ప్రతిరోజు
ఎయిరిండియా	08.25	గురు, శుక్ర, శని, ఆది
చెన్నైకు		
ఎయిరిండియా	12.35	ప్రతిరోజు
స్పైస్‌జెట్	17.20	మంగళవారం మినహా
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మాత్రమే
విశాఖపట్నానికి		
ఎయిరిండియా	12.30	బుధవారం మినహా
ఎయిరిండియా	15.35	బుధవారం మాత్రమే
ఎయిరిండియా	18.40	గురు, శుక్ర, శని, ఆది
తిరుపతికి		
ఎయిరిండియా	15.30	బుధవారం మినహా అన్ని రోజులు

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు

జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి

కోనేరుసెంటర్(మచిలీపట్నం): జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు మరిన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రహదారులపై జరిగే ప్రమాదాలను విశ్లేషించి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రమాదాలకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజలను చైతన్యపరిచేలా రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఇందుకోసం జిల్లాలోని డీఎస్పీలు, నేషనల్ హైవే అధికారుల ఆధ్వర్యంలో నిరంతరం సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. జాతీయ రహదారి నెంబరు 16, 30, 65, 165, 216 జిల్లా మీదుగా 382 కిలోమీటర్ల విస్తీర్ణంలో వెళుతున్నాయన్నారు. ఆయా మార్గాల్లో జరిగిన ప్రమాదాలను ప్రత్యక్షంగా పరిశీలించి వాటికి గల కారణాలను చిత్రీకరించి వాట్సాప్ ద్వారా తనకు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. తద్వారా తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచి నివారణ చర్యలు చేపడతామన్నారు. ప్రమాదాల నియంత్రణకు ప్రచార రథం ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించి అప్రమత్తం చేశామన్నారు. జిల్లాలోని అధికారులు ప్రజలకు హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించి మీడియా ద్వారా భద్రత ప్రమాణాలపై చర్యలు తీసుకోవాలని సూచించారు.

వీఐపీ డైరీ

- **కైకలూరు :** ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ కైకలూరు నియోజకవర్గంలో జరుగనున్న జన్మభూమి – మా ఊరు కార్యక్రమంలో పాల్గొంటారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటారు.
- రాష్ట్ర న్యాయ, యువజన సర్వీసులు, క్రీడా శాఖ మంత్రి కొల్లు రవీంద్ర శనివారం మచిలీపట్నంలో ఉంటారు.
- బందరు ఎంపీ, లోక్‌సభ ప్యానల్ స్పీకర్ కొనకళ్ల నారాయణరావు మచిలీపట్నంలో ఉంటారు.
- జెడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనూరాధ గంపలగూడెం మండలంలో పర్యటిస్తారు.
- కలెక్టర్ బి. లక్ష్మీకాంతం, జాయింట్ కలెక్టర్ కె. విజయకృష్ణన్ మచిలీపట్నంలో ఉంటారు.
- జాయింట్ కలెక్టర్–2 పి. బాబూరావు విజయవాడలో ఉంటారు.
- జెడ్పీ సీఈవో కె. శ్రీదేవి పెదపారుపూడి మండలంలో పర్యటిస్తారు.

–చిలకలపూడి(మచిలీపట్నం)

దుర్గగుడి సమాచారం



- తెల్లవారుజామున 3 గంటలకు ఆలయం తెరుస్తారు. అనంతరం దుర్గమ్మకు వస్త్రాలంకరణ సేవ చేస్తారు.
- తెల్లవారుజామున 4 గంటలకు ఖడ్గమాల పూజ, ఉదయం 6 గంటలకు యాగశాలలో నవగ్రహ హోమం జరుగుతాయి.
- ఉదయం 6, 10.45, 4.45 గంటలకు త్రికాలార్చన నిర్వహిస్తారు.
- ఉదయం 7 నుంచి 9 గంటల వరకు రుద్ర హోమం, అనంతరం లక్ష కుంకుమార్చన, శ్రీచక్ర నవార్చన, శాంతి కల్యాణం, చండీ హోమం జరుగుతాయి.
- ఉదయం 11 గంటలకు సౌభాగ్య ప్రదాయిని పూజ చేస్తారు.
- మధ్యాహ్నం 12 గంటలకు మహా నివేదన, సాయంత్రం 4 గంటలకు స్వర్ణ పుష్పార్చన, సాయంత్రం 6 గంటలకు పంచహారతులు సమర్పిస్తారు.
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేస్తారు.

–ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమం)

చికెన్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ రైతు ధర	:	89, 96, 106
చికెన్ విత్ స్కిన్	:	172
చికెన్ విత్ స్కిన్‌లెస్	:	182

కోడి గుడ్ల ధరలు (నెక్)

రైతు ధర -రూ.3.93

వాతావరణం

రానున్న 24 గంటల్లో పంజాబ్ నుంచి పశ్చిమబెంగాల్ మధ్య ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కమ్ముకుని ఉంటుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు వర్షం కురుస్తుంది. కేరళలో చెదురుమదురు వాన పడే అవకాశం ఉంది. రాజస్తాన్, మధ్యప్రదేశ్‌లలో చల్లని ఈదురు గాలు వీసే అవకాశం ఉంది.

గుంటూరు వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం
30.0°/16.2°
29.7/17.0

జాతీయం

నగరం	గరిష్ఠ	కనిష్ఠ
ఢిల్లీ	18.1	07.2
కోల్‌కతా	22.3	11.1
బెంగళూరు	27.2	15.5
ముంబై	29.6	16.8
చెన్నై	29.5	20.5

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ఠ/కనిష్ఠ	పట్టణం/జిల్లా	గరిష్ఠ/కనిష్ఠ
ఒంగోలు	31.3/20.1	తిరుపతి	29.9/14.2
కర్నూలు	31.2/18.1	విజయవాడ	29.7/17.0
మహబూబ్‌నగర్	31.2/16.6	ఏలూరు	29.6/19.0
కడప	31.1/15.5	రాజమండ్రి	29.6/19.0
ఖమ్మం	31.0/10.4	తాడేపల్లిగూడెం	29.6/19.0
ఆదిలాబాద్	31.0/06.0	నల్లగొండ	29.6/15.2
అనంతపురం	30.7/16.2	కరీంనగర్	29.6/10.7
నెల్లూరు	30.6/20.8	హైదరాబాద్	29.4/13.3
నిజామాబాద్	30.5/15.5	రంగారెడ్డి	29.4/13.3
మెదక్	30.5/11.0	కాకినాడ	29.0/18.4
వరంగల్	30.2/14.0	విశాఖపట్నం	28.2/19.2
గుంటూరు	30.0/16.2	శ్రీకాకుళం	27.7/15.5
చిత్తూరు	29.9/14.2	విజయనగరం	27.7/15.5

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.00 న్యూస్ ఫీచర్
ఉ.08.30 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.30 న్యూస్ ఫీచర్
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.12.00 మూవీ మ్యాటర్స్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.00 రీజనల్ న్యూస్
రా.08.00 సాక్షి న్యూస్
రా.08.30 బతుకు చిత్రం
రా.09.00 న్యూస్ 360
రా.09.30 జ్యూక్ బాక్స్
రా.10.30 మూవీ మ్యాటర్స్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్

ఉ.07.00 సిరి సిరి మువ్వ
ఉ.09.30 సీతాకోకచిలుక
మ.12.00 రణధీర
సా.06.00 పెళ్లాంతో పనేంటి
రా.09.00 అదృష్టం



హెచ్‌బీవో

ఉ.07.28 ఆల్మోస్ట్ హీరోస్
ఉ.10.41 కొల్లాటరల్ బ్యూటీ
మ.12.27 ద డార్క్ నైట్ రైజెస్
సా.05.16 పుస్ ఇన్ బూట్స్
రా.09.00 ద కంజ్యూరింగ్




మా మూవీస్

ఉ.09.30 దడ
మ.12.00 సాహసం
మ.03.00 రక్షణ
సా.06.00 మన్మథుడు
రా.09.00 ఊకొడతారా ఉలిక్కిపడతారా



మూవీస్ నౌ

ఉ.10.20 శాన్ ఆండ్రియాస్
మ.12.35 క్యాసినో రాయల్
మ.03.30 ద యాక్సిడెంటల్ స్పై
సా.05.15 ఎపిక్ మూవీ
రా.09.00 జర్నీ 2



స్టార్ మూవీస్

ఉ.06.08 హోటల్ ట్రాన్సిల్వేనియా
ఉ.07.55 బేబీస్ డే ఔట్
మ.01.52 డాక్టర్ స్ట్రేంజ్
సా.04.11 చైనీస్ జోడియాక్
రా.09.00 థోర్ 2: ద డార్క్ వరల్డ్



జీ సినిమా

ఉ.04.45 బాంబే టు బ్యాంకాక్
ఉ.08.14 శివలింగ
ఉ.11.08 తారే జమీన్ పర్
మ.02.28 బాఘీ
రా.11.44 ఖేల్ పవర్ కా

జీఎస్టీ అమలు గందరగోళం



అంతర్జాతీయ సదస్సును ప్రారంభిస్తున్న ప్రొఫెసర్ కెనడీ అన్‌డిబో ఒంగారో

వన్‌టౌన్ : ఒకే దేశం–ఒకే పన్ను పేరుతో ప్రవేశ పెట్టిన వస్తుసేవల పన్ను విధానం (జీఎస్టీ) అమలు అంతా గందరగోళంగా నెలకొందని పలువురు వక్తలు తెలిపారు. పన్ను విధానంపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తేనే జీఎస్టీతో ప్రజలకు మేలు చేకూరుతుందని చెప్పారు. కేబీఎన్ కళాశాల కామర్స్ అండ్ మేనేజమెంట్ విభాగం ఆధ్వర్యంలో 'జీఎస్‌టీ ప్రాక్టీస్ – ఏ క్రాస్ కంట్రీ ఎక్స్‌పీరియన్స్' అనే అంశంపై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు ముఖ్యఅతిథిగా హాజరైన కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఎస్.రామకృష్ణారావు మాట్లాడుతూ జీఎస్‌టీపై ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో ఎటువంటి అవగాహన కలగలేదని తెలిపారు. కెన్యాకు చెందిన డేస్టార్ విశ్వవిద్యాలయం (నైరోబి) స్కూల్ ఆఫ్ హ్యూమన్ అండ్ సోషల్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ కెనడీ అన్‌డిబో ఒంగారో మాట్లాడుతూ ఆసియా దేశాలను ప్రభావితం చేసిన మహాత్మాగాంధీ, ఆఫ్రికన్ దేశాలను ప్రభావితం చేసిన నెల్సన్‌మండేలా వంటి మహనీయులు ప్రజలకు ఆమోదయోగ్యమైన పన్నుల విధానం ఉండాలని అప్పుడే దేశానికి మేలు జరుగుతుందని ఆకాంక్షను వ్యక్తం చేశారన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య కె.వియన్నారావు మాట్లాడుతూ జీఎస్టీలో తీసుకొచ్చిన మార్పులు క్షేత్రస్థాయిలో వినియోగదారులకు అమలు కావటంలేదని ఆవేదన చెందారు. మిజోరామ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, మేనేజమెంట్ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్సెస్ డీన్ ఆచార్య ఎన్‌వీఆర్ జ్యోతికుమార్ కీలకోపన్యాసం చేస్తూ గడిచిన ఏడు దశాబ్ధాల స్వాతంత్ర భారతదేశంలో ఎన్నడూ లేని విధంగా జీఎస్‌టీ ప్రజలను తీవ్రంగా ప్రభావితం చేసిందన్నారు. సభకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు అధ్యక్షత వహించారు. యూజీసీ సౌజన్యంతో, కృష్ణా విశ్వవిద్యాలయం భాగస్వామ్యంతో ఈ సదస్సును నిర్వహిస్తున్నట్లు వివరించారు. కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు ఉప్పల సాంబశివరావు, ఎస్.రజిత్‌కుమార్ మాట్లాడుతూ సదస్సు జరగటం ఆనందంగా ఉందన్నారు. ఈ సదస్సులో కన్వీనర్ డాక్టర్ బెజవాడ రామయ్య, సీనియర్ అధ్యాపకులు సిహెచ్ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ జీవీఎస్ఎన్ఎస్‌పీ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ సదస్సులో వక్తలు

11 మంది గుట్కా విక్రేతల అరెస్టు

రూ. లక్ష విలువైన ప్యాకెట్లు స్వాధీనం



నిందితులను చూపిస్తున్న పోలీసులు

కంచికచర్ల : నిషేధిత గుట్కా ప్యాకెట్లు విక్రయించినా, నిల్వ ఉంచినా తగిన చర్యలు తీసుకుంటామని ఎస్సై దావాల సందీప్ హెచ్చరించారు. మండలంలోని కంచికచర్ల, పరిటాల గ్రామాల్లో గుట్కా ప్యాకెట్లు విక్రయిస్తున్న 11మందిని శుక్రవారం అరెస్టు చేశామని తెలిపారు. వారి నుంచి రూ. 1.లక్ష విలువైన గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. రెండు సార్లు కన్నా ఎక్కువసార్లు గుట్కా ప్యాకెట్లు విక్రయిస్తుండగా అరెస్టు చేస్తే నిందితులపై రౌడీషీట్ తెరుస్తామని హెచ్చరించారు.

చార్జిషీటులో పేర్లు చేర్చాలని ఆదేశం

మలుపు తిరిగిన భారతీయుడు బద్రీనారాయణ కేసు

పెనమలూరు: పెనమలూరు భారతీయుడు బద్రీనారాయణ కేసు మలుపు తిరిగింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న నలుగురు టీడీపీ నాయకును పోలీసులు చార్జిషీటులో చూపకపోవటంతో బాధితుడు కోర్టును ఆశ్రయించగా కోర్టు శుక్రవారం నిందితుల పేర్లు చార్జిషీటులో చూపాలని ఆదేశాలు ఇచ్చిందని సమాచారం. పెనమలూరులో బద్రీనారాయణకు భారతీయుడిగా పేరు ఉంది. గ్రామంలో జరిగే అక్రమాలు, అన్యాయాలపై ఆయన తరచూ స్పందించి అధికారులకు ఫిర్యాదులు చేస్తుంటాడు. ఆయన వల్ల టీడీపీ నేతలకు తలనొప్పిగా మారింది. బద్రీనారాయణ 2016 జనవరి 27వ తేదీన వాకింగ్‌కని వేకువజామున 4 గంటలకు ఇంటి నుంచి బయలుదేరాడు. ఈ క్రమంలో ఆయనపై పలువురు వ్యక్తులు కర్రలు, ఇనుప రాడ్లతో దాడి చేసి గాయపరిచారు. ఈ ఘటనలో కాలు విరిగింది. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు టీడీపీ నేతలు కోయా ఆనంద్, మారుపూడి ధనకోటేశ్వరరావు, కిలారు ఆంజనేయులు, శుభాకర్, శ్రీనివాసాచక్రవర్తిపై పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. రాజకీయ ఒత్తిళ్లతో పోలీసులు కేసు నీరుకార్చే యత్నం చేశారు. చివరికి కోయా ఆనంద్ ప్రమేయంతోనే శ్రీలం సురేష్, శ్రీలంరమేష్, కొక్కిలిగడ్డ నాగేశ్వరరావు, షేక్.నాగుల్‌మీరా, షేక్.ఇనయతుల్లాలు హత్యాయత్నానికి పాల్పడ్డారని పోలీసులు చార్జిషీటులో చూపారు. టీడీపీ నేతలు నలుగురు పేర్లు ఎఫ్ఐఆర్‌లో ఉన్నా చార్జిషీటులో చూపలేదు. దీనిపై బాధితుడు తనకు అన్యాయం జరిగిందని విజయవాడలో మెట్రోపాలిటన్ కోర్టును ఆశ్రయించాడు. కోర్టు పూర్వపరాలు విచారణ చేసి చార్జిషీటులో తొలగించిన టీడీపీ నేతల పేర్లు చేర్చాలని ఆదేశించిందని సమాచారం. ఈ విషయమై సీఐ దామోదర్‌ను వివరణ కోరగా కోర్టు ఉత్తర్వులు తనకు అందలేదన్నారు.

సివిల్ సర్వీసు ఉద్యోగాలపై రేపు అవగాహన



సదస్సుకు సంబంధించిన వివరాల పత్రాన్ని విడుదల చేస్తున్న అకాడమి మేనేజింగ్ డైరెక్టర్ రామస్వామి, శ్రీకాంత్

మొగల్రాజపురం (విజయవాడ తూర్పు): సివిల్ సర్వీసు ఉద్యోగాలైన ఐఏస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ తదితర ఉన్నతస్థాయి ప్రభుత్వ ఉద్యోగాల సాధనపై పీబీ సిద్ధార్థ ఆడిటోరియంలో ఆదివారం ఉచిత అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని నందిని ఐఏఎస్ అకాడమీ మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్.రామస్వామి తెలిపారు. సిద్ధార్థ ఆడిటోరియంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రామస్వామి మాట్లాడారు. సదస్సునకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ మధుసూదనాచారి, కృష్ణా జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం, మున్సిపల్ కమిషనర్ జె.నివాస్, తెలంగాణ స్టేట్ కో–ఆపరేటివ్ సొసైటీ కమిషనర్ వీరబ్రహ్మం, దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ఐఏఎస్ అధికారులు పాల్గొంటారని చెప్పారు. ఐఏఎస్, ఐపీఎస్ ఉద్యోగాలు సాధించడానికి పేదరికం, తెలుగు మీడియం అడ్డంకి కాదని పట్టుదల ఉంటే చాలనే విషయాన్ని స్పష్టం చేయడానికే ఈ అవగాహనా సదస్సు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. సదస్సుకు తల్లిదండ్రులతో సహా విద్యార్థులు హాజరుకావచ్చని స్పష్టం చేశారు. సదస్సుకు వచ్చే వారు ముందుగా 96664 74466, 80199 88299 నెంబర్లల్లో తప్పనిసరిగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రతిభ చూపిన వారికి రాయితీలు అందచేస్తామని వెల్లడించారు.

నయన మనోహరం...శ్రీవారి కళ్యాణం

- ఘనంగా నిత్యోత్సవాలు
- భారీగా తరలివస్తున్న భక్తులు

పటమట(విజయవాడ ఈస్ట్) : పటమట రైతుబజారు ఎదురుగా ఉన్న ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో శ్రీ లక్ష్మీ శ్రీనివాస వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీవారి నిత్యోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం మూలమూర్తికి అభిషేకం కన్నులపండువగా జరిగింది. అర్చకులు బంగారు శంకంతో కృష్ణాజలంలో కస్తూరి, జువ్వాది, చందనం సుగంధ ద్రవ్యాలను కలిపి స్వామివారికి అభిషేకం చేశారు.

నిజ పాద దర్శనం

108 కలశాలతో చేసిన అభిషేకం అనంతరం స్వామివారి నిజపాద దర్శన భాగ్యాన్ని భక్తులకు కల్పించారు. అనంతరం స్వామివారిని అలంకరించి పంచ హారతులు అందించారు. సుప్రభాత సేవతో ప్రారంభమైన కై ంకర్యాలు తోమాలసేవ కొలువు, సహస్ర నామార్చన, నివేదాలు, అనంతరం ఆరు ర్హోమం జరిగింది. చివరగా స్వామి కల్యాణం భక్తుల జయజయ ధ్వానాల నుడమ నయన మనోహరంగా జరిగింది.

పోటెత్తిన భక్తులు

శుక్రవారం శ్రీవారిని దర్శించేందుకు భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు బారులు తీరారు. భక్తులందరికీ నిర్వాహకులు అన్నసంతర్పణ చేశారు.



అంగరంగ వైభవంగా శ్రీవారి కల్యాణం



శ్రీవారి కళ్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు

మహిళల కోసం సౌభాగ్య వ్రతం

శుక్రవారం మహిళల కోసం నిర్వాహకులు సౌభాగ్య వ్రతాన్ని నిర్వహించారు. విజయదుర్గా పీఠాధిపతి బృందం పర్యవేక్షణలో జరిగిన ఈ వ్రతంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వేద, నాద, వాద్య, గాన సమ్మేళనాల మధ్య శ్రీవారికి సహస్ర దీపాలంకరణ, ఊంజల్ సేవ నిర్వహించారు. మాతాశివ చైతన్య, విజయదుర్గా పీఠాధిపతులు ప్రవచనం చేశారు. తొలుత గురుపూజోత్సవం జరిగింది.

స్వామి వారిని దర్శించుకున్న ప్రముఖులు

శ్రీవారి నిత్యోత్సవాల్లో పలువురు ప్రముఖులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. శాసనసభ ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్, ఏపీ ప్రభుత్వం సృజనాత్మకత, సాంస్కృతిక సమితి సీఈవో డాక్టర్ డి.విజయ్‌భాస్కర్, రాష్ట్ర దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి మన్మోహన్‌సింగ్, కో–ఆపరేటివ్ సొసైటీ స్పెషల్ కమిషనర్ జి.మురళి, నగర మున్సిపల్ కమిషనర్ జె.నివాస్, పారిశ్రామికవేత్త కోగంటి సత్యం తదితరులు శుక్రవారం స్వామి వారిని దర్శించుకున్నారు. కోగంటి సత్యం రూపొందించిన 'గోవింద–గోవింద' గ్రంథాన్ని సాంస్కృతిక శాఖ సీఈవో డాక్టర్ డి. విజయ్‌భాస్కర్ ఆవిష్కరించారు. కమిటీ సభ్యులు జి.నాని, డి. శ్రీనివాస్, చిన్న, ఉదయగిరి, ఎం. కృష్ణ, ఆర్. ఉమామహేశ్వరరావు, శ్రీధర్ పాల్గొని అతిథులను సన్మానించారు.

త్వరలో ఎల్పీఎస్ డిజైన్ల ఆమోదం

సీఆర్డీఏ కమిషనర్ చెరుకూరి శ్రీధర్



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్

విజయవాడ : ల్యాండ్ పూలింగ్ స్కీమ్(భూ సమీకరణ పథకం) లే అవుట్ల డిజైన్లను త్వరలో ఆమోదించనున్నట్లు ఏపీ సీఆర్డీఏ కమిషనర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ తెలిపారు. శుక్రవారం ఆయన నగరంలోని సీఆర్డీఏ కార్యాలయంలో అమరావతి రాజధానిలో చేపట్టిన ఎల్పీఎస్ లేఅవుట్లు, ప్రభుత్వ హౌసింగ్ ప్రాజెక్టులపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. శ్రీధర్ మాట్లాడుతూ పనులు చేపట్టిన ప్రతి జోన్‌లోను ఆరు నెలల్లో కొంత భాగాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని కాంట్రాక్టు సంస్థలను ఆదేశించినట్లు తెలిపారు. ఎల్పీఎస్ జోన్లలో 5 ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రభుత్వ హౌసింగ్ ప్రాజెక్టులకు సంబంధించి మూడు ప్యాకేజీల పనుల ప్రగతిపై ఆయన ప్రత్యేకంగా సమీక్షించారు. మార్చి10 లోగా ప్రతి ప్యాకేజీలోనూ సిల్ట్ శ్లాబ్ వేయాలని చెప్పారు. అన్ని ప్రాజెక్టు సైట్‌లలో వెంటనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని ప్యాకేజీల్లోను నిర్మాణ పనులు వేగం పెంచాలన్నారు. ఫైల్ ఫౌండేషన్‌లకు సంబంధించిన లక్ష్యాలను సమీక్షించిన కమిషనర్ మరిన్ని రిగ్‌లను వెంటనే సమకూర్చుకోవాలని ఆదేశించారు. సీఆర్డీఏ ఎస్ఈ సీహెచ్. ధనుంజయ మాట్లాడుతూ రాయపూడి సమీపంలో ప్యాకేజీ–1లో ఎమ్మెల్యేలు, ఆలిండియా సర్వీసు అధికారులు నివాసాల ప్రాజెక్టు పనులు వివరాలు వెల్లడించారు. 12 ఫ్లోర్లతో 18 టవర్లు నిర్మాణానికి సబంధించి ఫైల్ ఫౌండేషన్ పనులు సాగుతున్నాయని చెప్పారు. ఎమ్మెల్యేలకు 12 టవర్లలో 288 ఫ్లాట్లు, ఐఏఎస్ అధికారులకు 6 టవర్లలో 144 ఫ్లాట్లు మొత్తం 432 ఫ్లాట్లు నిర్మిస్తున్నట్లు వివరించారు. నేలపాడులో ప్యాకేజీ–2లో చేపట్టిన ఎన్జీవోల నివాసాల పనులను ఎల్ అండ్ టీ ప్రతినిధులు వివరించారు. ఈ ప్యాకేజీలో ఒకొక్క క్లస్టర్‌లో రెండు టవర్లు చొప్పున మొత్తం 12 ఫ్లోర్లతో 22 టవర్లు 1968 అపార్టుమెంట్లు పార్కింగ్ పోడియంతో నిర్మిస్తున్నారని వివరించారు. సమావేశంలో సీఆర్డీఏ అదనపు కమిషనర్ నగిలి షణ్మోహన్, సీఈలు ఎం.ఎ.షుకూర్, టి. ఆంజనేయులు, కె.రాజేంద్రప్రసాద్, జక్కా శ్రీనివాసరావు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అడిషినల్ డైరెక్టర్ ఎస్.వి.ఆర్.కె. ప్రసాద్, ఎస్ఈలు ఎం.జక్రయ్య, ప్రాజెక్టు మేనేజర్ సీహెచ్. దొరబాబు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో విద్యార్థిని మృతి

సూర్యారావుపేట(విజయవాడ సెంట్రల్): అనుమానాస్పద స్థితిలో విద్యార్థిని మృతి చెందిన సంఘటన సూర్యారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మాంటిస్సోరి కళాశాలలో ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతున్న చలమలశెట్టి సాయిలక్ష్మి(18) సూర్యారావుపేటలోని దేవి ఆయిల్‌మిల్ రోడ్డులో తల్లిదండ్రులతో కలిసి ఉంటుంది. నాలుగు రోజుల నుంచి సాయిలక్ష్మి ఆరోగ్యం బాగలేకపోవడంతో ఇంటిలోనే ఉంటుంది. ఈ క్రమంలో గురువారం మధ్యాహ్నం తన ఇంటిలో ఒక గదిలో ఫ్యాన్‌కు ఉరివేసుకుంది. పక్క గదిలో ఉన్న తండ్రి వరప్రసాద్ ఆ గదిలోకి వెళ్లి చూడగా ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించడంతో కిందకు దించి ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లాడు. ప్రభుత్వ వైద్యులు సాయిలక్ష్మిని పరీక్షించి చనిపోయినట్లు నిర్ధారించారు.అనంతరం పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పగించారు. తండ్రి పిర్యాధు మేరకు పోలీసులు శుక్రవారం అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు.


డ్రైవర్‌పై దాడి చేసిన ఇద్దరికి ఆరు నెలల జైలు

ఉయ్యూరు: బస్సు డ్రైవరుపై దాడి చేసిన ఘటనలో ఇద్దరికి ఆర్నెల్లు జైలు శిక్ష పడింది. రూరల్ ఎస్ఐ రామారావు తెలిపిన వివరాల ప్రకారం...మండలంలోని ఆకునూరు సెంటరులో 2015లో కంకిపాడుకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ కె.శ్రీనివాసరావుపై ఎస్. నాగేంద్రబాబు, షేక్ జిన్నాలు దాడికి పాల్పడ్డారు. బస్సును ఆపి డ్రైవరుపై దాడి చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామన్నారు. ఉయ్యూరు జూనియర్ సివిల్ కోర్టు, ఏడో అదనపు మెట్రోపాలిటిన్ న్యాయస్థానంలో కేసుకు సంబంధించిన తుదివాదనలు పూర్తవ్వడంతో న్యాయమూర్తి అనితారెడ్డి దాడికి పాల్పడ్డ ఇద్దరికి ఆర్నెల్లు జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారన్నారు.

రేపు అమరావతి మారథాన్ రన్

- 8వేల మంది పాల్గొంటారని అంచనా
- భారీగా ట్రాఫిక్ మళ్లింపు

విజయవాడ: అమరావతి మారథాన్ రన్ ఆదివారం నగరంలో నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి మూడు విభాగాల్లో జరిగే ఈ పరుగును ఆరోజు ఉదయం 6 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారు. రాష్ట్ర విభజన అనంతరం అంతర్జాతీయ ప్రమాణాలతో మూడో సారి మారథాన్ రన్ నిర్వహిస్తున్నారు. సుమారు 8వేల మంది ఈ పరుగులో పాల్గొనవచ్చని అంచనా వేస్తున్నట్లు రేస్ డైరెక్టర్ నన్నపనేని మురళి ఓ ప్రకటనలో తెలిపారు. డీప్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 21కె, 10కె, 5కె రన్ మూడు విభాగాల్లో నిర్వహిస్తోంది. గుంటూరు, విజయవాడ పట్టణాలనుంచి విద్యార్థులు, యువకులు, పౌరులు, పోలీసులు, వివిధ శాఖల అధికారులు పెద్ద ఎత్తున పాల్గొననున్నారు.



ట్రాఫిక్ మళ్లింపు ఇలా...

అమరావతి మారథాన్ రన్‌లో భాగంగా ఆదివారం ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టినట్లు పోలీసు కమిషనర్ డి.గౌతం సవాంగ్ చెప్పారు. రన్ సందర్భంగా నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా ట్రాఫిక్ క్రమబద్ధీకరించినట్లు తెలిపారు. –బందరురోడ్డుపై వెటర్నరీ జంక్షన్ నుంచి, డీసీపీ బంగ్లా, రాఘవయ్య పార్కు, ఆర్టీసీ వై జంక్షన్, పోలీసు కంట్రోల్ రూమ్, ఫ్లైఓవర్, సీతమ్మ వారి పాదాలు, ప్రకాశం బ్యారేజ్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉదయం 4 గంటల నుంచి 10 గంటల వరకు ఎటువంటి ట్రాఫిక్ అనుమతించరు.

- బెంజిసర్కిల్ నుంచి వన్‌టౌన్ వైపు వెళ్లాల్సిన వాహనదారులు, బెంజిసర్కిల్, నిర్మలా కాన్వెంట్ జంక్షన్, పిన్నమనేని పాలిక్లీనిక్ రోడ్డు, శిఖామణి సెంటర్, రెడ్‌సర్కిల్, సివిల్ కోర్టులు, రాజగోపాలాచారి వీధి, చల్లపల్లి బంగ్లా, రైల్వేస్టేషన్, ప్రకాశం బొమ్మ, లోబ్రిడ్జి, గద్దబొమ్మ, కాళేశ్వరరావు మార్కెట్‌కు మళ్లించారు.
- వన్‌టౌన్ నుంచి బెంజిసర్కిల్ వైపు వెళ్లాల్సిన వాహనదారులు లోబ్రిడ్జి, ప్రకాశం బొమ్మ, పాత ప్రభుత్వాస్పత్రి, ఏలూరు, లాకులు, అలంకార్ సెంటర్, లెనిన్ సెంటర్, ఏలూరు రోడ్డు, చుట్టుగుంట, నైస్ బార్ జంక్షన్, మధు గార్డెన్స్, సిద్ధార్థ కళాశాల జంక్షన్, మదర్ థెరిస్సా జంక్షన్, పిన్నమనేని పాలీక్లీనిక్ రోడ్డు, నిర్మలా కాన్వెంట్ జంక్షన్‌కు వెళ్లాలి.
- బస్టాండ్ వైపు నుంచి బెంజి సర్కిల్ వైపు నుంచి, అదే మార్గంలో ఎదురుగా రాకపోకలు సాగించే వాహనదారులు బెంజిసర్కిల్, స్క్రూబ్రిడ్జి, నేషనల్ హైవే, కృష్ణలంక పోలీసు స్టేషన్, బస్టాండ్, మీదుగా మళ్లించారు.
- బస్టాండ్ నుంచి కృష్ణలంక ప్రాంతం, రాణిగారి తోట ప్రాంతం నుంచి ఏలూరు రోడ్డుకు వెళ్లాల్సిన వాహనదారులు బెంజిసర్కిల్, నిర్మలాకాన్వెంట్, జంక్షన్ నుంచి పిన్నమనేని పాలిక్లీనిక్ రోడ్డు మీదుగా ఏలూరు రోడ్డుకు చేరుకోవాలి.
- వెటర్నరీ జంక్షన్ వద్ద వాహనదారులను, నేతాజీ బ్రిడ్జి వైపునుంచి వాటర్ ట్యాంక్ రోడ్డులో శిఖామణి సెంటర్ వైపునకు అనుమతించరు.

పార్కింగ్ ప్రదేశాలు

- స్వరాజ్యమైదానం, బిషప్ హజరయ్య, హైస్కూల్‌లో పరుగులో పాల్గొనే క్రీడాకారులు సాధారణ ప్రజలు తమ వాహనాలను పార్కింగ్ చేసుకోవాలి.

రన్ ఇలా...

- స్టేడియం నుంచి ప్రకాశం బ్యారేజీ మీదుగా సీఎం నివాసం వరకు
- స్టేడియం నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు
- స్టేడియం నుంచి పోలీస్ కంట్రోల్ రూమ్ వరకు

బధిర యువతిపై లైంగిక దాడి

గుణదల(విజయవాడ ఈస్ట్): అభం..శుభం.. తెలియని ,నోరు తెరచి తన బాధ చెప్పుకోలేని ఓ యువతిని పెళ్లి చేసుకుంటానని మోసం చేశాడో యువకుడు. కొన్ని నెలలుగా లైంగిక దాడికి పాల్పడి ఉడాయించే ప్రయత్నం చేసిన ఆ యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రీస్తురాజపురంలో గురువారం రాత్రి వెలుగులోకి వచ్చింది. గుణదల విజయనగర్ కాలనీకి చెందిన ఓ బధిర యువతి బీసెంట్ రోడ్డులో కుట్టు పని చేస్తుంది. అదే ప్రాంతానికి చెందిన చెన్నకేశవులు (26) ఆటో డ్రైవర్‌గా పనిచేస్తాడు. ఆమెను పెళ్లి చేసుకుంటానని నమ్మించి లొంగదీసుకున్నాడు. నాలుగు రోజుల క్రితం యువతికి ఆరోగ్యం బాగోకపోవడంతో పెద్దలు ఆస్పత్రికి తీసుకువెళ్లగా ఆమె గర్భవతి అని చెప్పడంతో తల్లిదండ్రులు కుంగిపోయారు. యువతి చెన్నకేశవుల విషయం బయటపెట్టింది. దీంతో బాధితులు మాచవరం పోలీసులను ఆశ్రయించారు.

పోలీసుల అదుపులో యువకుడు..

కేసు నమోదు చేసిన పోలీసులు చెన్నకేశవులును గురువారం అదుపులోకి తీసుకున్నారు.సమాచారం సేకరించేందుకు అతడు సహకరించకపోవడంతో పోలీసులు లాఠీకి పనిచెప్పారు. దీంతో స్పృహ తప్పి పడిపోవడంతో అతడిని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు.ఇంతలో తమ కుమారుడిని పోలీసులు లాకప్ డెత్ చేస్తున్నారంటూ యువకుడి కుటుంబ సభ్యులు స్టేషన్ ఎదుట నిరసనకు దిగారు. శుక్రవారం అతడిని ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేసి తిరిగి స్టేషన్ కు తీసుకువచ్చారు. డీసీపీ గజరావు భూపాల్ ఏసీపీ సత్యానందం స్టేషన్‌కు చేరుకుని ఆ యువతిని పెళ్లి చేసుకోవాల్సిందిగా అడిగారు. ఎంత అడిగినా తాను పెళ్లి చేసుకోనని పోలీసుల ఎదుటే చెప్పడంతో అతని పై 376(2)(ఎన్)(ఎల్) కేసు రిజష్టర్ చేశారు.



పుస్తక మహోత్సవంపై అభిమానంతో..



పుస్తకాన్ని ఆసక్తిగా చదువుతున్న చిన్నారి



కాసేపు ఆటవిడుపు

అనువాద సంగమం

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): ఉత్తమ సాహిత్యాన్ని పాఠకులకు చేరువ చేసేందుకు 'పీకాక్ క్లాసిక్స్' నడుంబిగించింది. జాతీయ, అంతర్జాతీయ భాషల్లో వివిధ దేశాల్లో ఉత్తమంగా నిలిచిన రచనలను తెలుగులోకి అనువదించి ప్రచురిస్తున్న పీకాక్ క్లాసిక్స్ పదేళ్లలో అద్భుతమైన గ్రంథాలను పాఠకులకు చేరువ చేసింది. వివిధ భాషల్లోని ఉత్తమ రచనలను ఎంపిక చేయడమే కాకుండా వాటిని అనువ

పీకాక్.. స్టాల్ నంబరు 92

దించి సాహితీప్రియులకు అందించేందుకు ఆ సంస్థ సంపాదకుడు గాంధీ నిత్యం పాటుపడుతూనే ఉన్నారు. ఇప్పటివరకు కేవలం 100 పుస్తకాలే ప్రచురించినా, అన్నీ ఆణిముత్యాలే అనే ప్రసంశలు లభించాయి. ఆధునిక కాలంలో అత్యుత్తమ శ్రేణి తాత్వికుడు ఎమాన్యుయల్ కాంట్, కమ్యూనిస్టు ప్రవక్తలు మార్క్స్, ఎంగెల్స్, రచనలు ఈ స్టాల్‌లో లభిస్తున్నాయి. మహారచయితలుగా పేరొందిన గోర్కీ, షేక్స్‌పియర్ సాహిత్యం కూడా ఈ స్టాల్‌లో అందుబాటులో ఉన్నాయి. డార్విన్, గెలీలియో, జగదీష్ చంద్రబోస్, వాస్కోడిగామా, కొలంబస్, శ్రీనివాసన్ రామానుజన్ వంటి ప్రముఖుల జీవిత చరిత్రలు ఇక్కడ లభిస్తున్నాయి. భారతీయ తత్వశాస్త్రం, కాళిదాసు నాటకాలు, జాతక కథలు, పోతన భాగవతం, వాల్మీకి రామాయణం వంటి గ్రంథాలు అందుబాటు ధరల్లో ఉన్నాయి. ఇలియడ్ వంటి రచనలు ఈ స్టాల్‌కు అదనపు ఆకర్షణ. కాలంకథ, కాలబిలాలు–పిల్ల విశ్వాలు వంటి గ్రంథాలు ఎక్కువగా అమ్ముడుపోతున్నాయి.

విభిన్న సాహిత్యాలకు చెందిన గ్రంథాలు

సాధారణంగా ఒక్కో పబ్లిషర్ ఒకరకమైన సాహిత్యాన్ని మాత్రమే ప్రోత్సహిస్తూ ప్రచురిస్తూ ఉంటాడు. పీకాక్ క్లాసిక్స్ సంస్థ మంచి సాహిత్యం, విలువలు కలిగిన సాహిత్యం అనే భావన కలిగి ఉన్న అన్నింటినీ తెలుగులోకి అనువదిస్తుంది.

బాలసాహిత్యంలోనూ చక్కని రచనలు

పీకాక్ క్లాసిక్స్ సంస్థ బాలల సాహిత్యానికి కూడా



పెద్దపీట వేస్తోంది. ముఖ్యంగా బాలల్లో పుస్తక పఠనంపై ఆసక్తిని పెంచే లక్ష్యంతో వారి మేధస్సుకు పదునుపెట్టేలా పలు రచనలను అందుబాటులో తెచ్చింది. వేమన ద్విభాషా శతకం, జర్మన్ జానపద కథలు, ముల్లానస్రుద్దీన్ కథలు, అస్కార్ వైల్డ్ కథలు, జంగిల్‌బుక్, పంచతంత్రం, ముగ్గురు బొండాంగాళ్లు, జానపద కథామృతం, చిట్టిరాజా, బంగారుదీవి, సీగల్స్ వంటి పుస్తకాలు ఈ స్టాల్‌లో చిన్నారులను ఆకట్టుకుంటున్నాయి.

30 శాతం రాయితీ

సాధారణంగా పబ్లిషర్ పంపిణీదారులకు ప్రత్యేకంగా రాయితీని ఇవ్వటం జరుగుతుంది. ఈ ఏడాది వంద పుస్తకాల మైలురాయిని దాటిన సందర్భంగా పాఠకులకు 30 శాతం రాయితీ ఇవ్వాలని ఈ సంస్థ నిర్ణయించింది. ఈ స్టాల్‌లో పుస్తకాల ప్రారంభ ధర రూ.24 నుంచి లభిస్తోంది. మంచి సాహిత్యం తక్కువ ధరలో అందిస్తున్నామని నిర్వాహకులు చెబుతున్నారు.

ఉత్తమ సాహిత్యాన్ని అందిస్తున్నాం



అంతర్జాతీయంగా ఉత్తమంగా అనిపించిన సాహిత్యాన్ని తెలుగులోకి అనువదించాం. కేవలం ఒకే విధమైన సాహిత్యమే కాకుండా అన్ని వర్గాలకు అవసరమైన సాహిత్యాన్ని తెలుగు పాఠకులకు అందుబాటులోకి తెచ్చేందుకు నిరంతరం తపిస్తున్నాం. ఆంగ్లమైనా, ఇతర అంతర్జాతీయ భాషలైనా సాహిత్యం బాగుంటే దానిని తెలుగులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాం. ఆ క్రమంలో వంద పుస్తకాలను పాఠకులకు మా సంస్థ ద్వారా అందించాం. సాహిత్యంలో క్లాసిక్స్‌గా పేర్కొనే పుస్తకాలు మా స్టాల్స్‌లో లభిస్తాయి.

– ఏ.గాంధీ, సంపాదకుడు

సామాజిక అంశాల సమాహారమే కథ

విజయవాడ కల్చరల్: సామాజిక అంశాల సమాహారమే కథ అని విఖ్యాత కథకుడు మధురాంతకం నరేంద్ర అన్నారు. నవ్యాంధ్ర పుస్తక మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం సీవీ సాహిత్య వేదికపై కథ అంశంగా సాహిత్య సదస్సు జరిగింది. ఈ సందర్భంగా కథకులు, భాషావేత్త తిరుపతికి చెందిన మధురాంతకం నరేంద్ర కథ అంశంగా కీలకోపన్యాసం చేశారు. కథ తెలుగువారి జీవితంలో భాగమన్నారు. కథలపై ఇతర భాషల ప్రభావం ఉన్నా తన ఉనికిని కాపాడుకుంటూ వస్తూనే ఉందన్నారు. (కథా నిర్మాణంలో నూతన ధోరణులు–నూతన ప్రయోగాలు) అంశంగా మహ్మద్ ఖదీర్‌బాబు, (సామాజిక అంశాల ప్రతిఫలనం తెలుగు కథ)పై పెనుగొండ లక్ష్మీనారాయణ, (గ్రామీణ నేపథ్యం–కథ)పై కాట్రగడ్డ దయానంద్, (ఆధునిక స్త్రీ పాత్రలు)పై కుప్పిలి పద్మ ప్రసంగించారు. రచయిత్రి మణి వడ్లమాని రచించిన వాత్సల్య గోదావరి పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరించారు.

జ్యోతిష్యశాస్త్ర స్టాల్ సందర్శన



విజయవాడ కల్చరల్: జ్యోతిష్య శాస్త్రవేత్త అచ్చిరెడ్డి రచించిన పుస్తకాల స్టాల్‌ను శుక్రవారం జిల్లా పూర్వ కలెక్టర్ ప్రభాకరరెడ్డి సందర్శించారు. పలు పుస్తకాలను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా పుస్తక మహోత్సవాల ప్రతినిధి బాబ్జీ మాట్లాడుతూ అచ్చిరెడ్డి జ్యోతిష్యశాస్త్రంలో పరిశోధన చేశారని, 400 పుస్తకాలకు పైగా రచించారన్నారు. వాస్తు శాస్త్రం, సంఖ్యా శాస్త్రానికి సంబంధిన పుస్తకాలను రచించారని వివరించారు.

పుస్తక మహోత్సవంలో నేడు

- సాయంత్రం 3 గంటలకు 'నవ్వుల పందిరి' తెలుగు సాహిత్యంలో హాస్యం కార్యక్రమం సీవీ సాహిత్యవేదికపై జరుగుతుంది.
- సాయంత్రం 6 గంటలకు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు పుస్తకాల ఆవిష్కరణ సీవీ సాహిత్య వేదికపై జరుగుతుంది.
- సాయంత్రం 6 గంటలకు జీవీ రత్నాకర్ పుస్తకావిష్కరణ అబ్దుల్ కలామ్ ప్రతిభా వేదికపై జరుగుతుంది.
- సాయంత్రం 6.30 గంటలకు విద్యార్థుల ఆత్మహత్యలపై సదస్సు అబ్దుల్ కలామ్ ప్రతిభా వేదికపై జరుగుతుంది.

– వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ)

ఒకే కుటుంబం నుంచి నలుగురుపైగా సాహితీవేత్తలు రావడం అరుదు. అదీ కథా సాహిత్యంలో అయితే మరీ విచిత్రం. ఏడుకు పైగా కథా సంపుటాలు, అంతకుమించిన పరిశోధనలు, తెలుగు ఆంగ్ల సాహిత్యంలో అపరిమిత పరిజ్ఞానంతో పాటు వృత్తిరీత్యా భావకుడు, ప్రవృత్తిరీత్యా కథకుడు, అధ్యాపకుడు. ఆయనే విఖ్యాత కథకుడు మధురాంతకం నరేంద్ర. స్వరాజ్యమైదానంలోని పుస్తక మహోత్సవంలో జరుగుతున్న సాహిత్య సభలో కీలక ఉపన్యాసం ఇవ్వడానికి తిరుపతి నుంచి వచ్చారు. కథా సాహిత్యం అంశంగా శుక్రవారం ఆయన 'సాక్షి'తో కొద్దిసేపు ముచ్చటించారు.

– విజయవాడ కల్చరల్

ఘర్షణ ఉన్నచోటే కథ ఉంటుంది

విఖ్యాత కథకుడు మధురాంతకం నరేంద్ర



అతిథితో కాసేపు

సాక్షి : మిమ్మల్ని ప్రభావితం చేసిన కథకులు

నరేంద్ర : శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి, బుచ్చిబాబు, రాచకొండ విశ్వనాథశాస్త్రి నన్ను ప్రభావితం చేశారు. మా తండ్రి మధురాంతకం రాజారాం ప్రభావం కూడా నాపై ఉంది. కథకు సంబంధించి అక్షరాభ్యాసం జరిగింది ఆయన వద్దే. బెంగాలీ రచయితలు, శరత్, రవీంద్ర కవీంద్ర, ఆంగ్ల కథకులు చహోవ్, రష్యన్ కథకులు టాల్‌స్టాయ్ కథల ప్రభావం నాపై ఉంది.

సాక్షి : కథా ప్రయాణంలో వాదాల వివాదం ప్రభావం ఎంత?

నరేంద్ర : కథా ప్రయాణం సాఫీగా జరుగుతున్న ప్రారంభ దశలో స్త్రీవాదం, దళితవాదంతో పాటు ఇతర వాదాల ప్రభావం బాగా ఉండేది. అప్పుడు చాలా మంచి కథలు వచ్చేవి. వాదాలు వికృతరూపం దాల్చినపుడు కథా గమనం కుంటుపడింది. కథానిక మూలాల ఉనికి గురించి ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

సాక్షి : కథ ఎలా పుడుతుంది?

నరేంద్ర : ఘర్షణ ఉన్నచోట కథకు బీజం పడుతుంది. బాధలు, కన్నీళ్లు, కష్టాలు, సామాన్యుడి సమస్యలు, దోపిడీలు, దగాకోరుతనం ఉన్నచోట కథకు కావాల్సిన ముడివస్తువు లభిస్తుంది.

సాక్షి : గతంలో కథలు విస్తృతంగా వచ్చేవి. ఇప్పుడు అంతగా రాకపోవడానికి కారణం.

నరేంద్ర : అందుకు తగిన వాతావరణం లేకపోవటం కారణం కావచ్చు. మిగతా ప్రాంతాలతో పోలిస్తే కోస్తా ఆంధ్రాలో కథలు తక్కువ సంఖ్యలో వస్తున్నాయి. పత్రికల సంఖ్య కూడా తక్కువైపోయింది. చాలామంది కథకులు సంపుటాలుగా వేసుకుంటున్నారు.

సాక్షి: వేర్పాటు ఉద్యమాన్ని (ప్రత్యేక తెలంగాణ) కథ ప్రభావితం చేసిందంటారా?

నరేంద్ర : తెలంగాణ ఉద్యమ సమయంలో అన్ని సాహిత్య ప్రక్రియలతో పాటు కథ ఉద్యమ స్ఫూర్తికి ఉపయోగపడింది. సాహిత్య ప్రయోజనం అదే.

సాక్షి : మీది కథా కుటుంబం కదా.

నరేంద్ర : అవును మా తండ్రిగారు మధురాంతకం రాజారాం. తమ్ముడు మహేంద్ర (ఇప్పుడు లేడు), నేను, అమ్మగారు కూడా కథలు రాశారు.

ప్రజా సంకల్ప యాత్ర

మనవడ్ని చూసినాం.. చాలు



'మా లాంటి వాళ్ల కోసం మా మనవడు (వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి) ఎండల్లో నడిసొస్తాండాడంటే చూడాలని వచ్చినాం. ఆయన్ను చూసినాం. మా బాగోగులు అడిగినాడు. సొంత బిడ్డలా మాట్లాడినాడు. పెద్దాయన్ను (వైఎస్ రాజశేఖరరెడ్డి)ని దగ్గర నుంచి చూసినట్లుండాది. మా మనవడు అధికారంలోకి రాగానే ముసలోళ్లకంతా నెలకు రూ.2వేల పింఛన్ ఇస్తామన్నాడు. ఊరూరా ఇదే విషయం చెబుతాం. అందరూ దీవిస్తా ఉండాం. మా మనవడు కచ్చితంగా సీఎం అవుతాడు..' అంటూ కురబపల్లెకు చెందిన వృద్ధులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా పుంగనూరు నియోజకవర్గంలోని గాండ్లపల్లె నుంచి పాదయాత్రగా బయలుదేరిన జననేత అక్కడే ఉన్న వృద్ధుల్ని కలిశారు. ఆప్యాయంగా పలకరించి వారి బాగోగులు అడగడంతో వృద్ధులు ఉప్పొంగిపోయారు. – చిత్తూరు అర్బన్

మాఫీ లేదు..పెట్టుబడీ లేదు



సాక్షి, చిత్తూరు : ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం చిత్తూరు జిల్లా సదుం మండలం గాండ్లపల్లెలో వరి రైతు సుధాకర్‌తో జననేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాట్లాడారు. రైతుతో కలిసి ధాన్యం తూర్పారబట్టారు. అనంతరం అన్నదాత కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏం అడిగారంటే..

జగన్: ఈ వరి ధాన్యం ఏ రకం?

రైతు: సోనామసూరి సార్

జగన్: ఎకరాకు ఎంత ఖర్చవుతుంది?

రైతు: రూ.30 వేల వరకు అవుతుందన్నా..

జగన్: ఎంత దిగుబడి వస్తుంది?

రైతు: 25 బస్తాల వరకు..

జగన్: ఖర్చులు పోను ఎంత మిగులుతుంది?

రైతు: ఏం మిగలట్లేదు సార్. 75 కేజీల బస్తా రూ.1000. ఇంకా రూ.5 వేలు చేతి నుంచే పడుతోంది. పాడి ఉండబట్టి ఇల్లు గడుస్తోంది.

జగన్: బ్యాంకులో ఎంత రుణం ఉంది? అప్పు మాఫీ అయ్యిందా?

రైతు : రూ.1లక్ష దాకా అప్పు ఉంది. ఒక్క రూపాయీ మాఫీ కాలేదు సార్. చంద్రబాబు నాయుడు మోసం చేసినాడు. బ్యాంకు నుంచి రెండు రోజులకొక సారి వడ్డీ అయినా కట్టాలని ఫోన్ వస్తా ఉండాది. పెట్టుబడులు చూసుకుందుమా..? అప్పులు కట్టుకుందుమా?. ఆ మహానుభావుడు వైఎస్ రాజశేఖరరెడ్డి ఉన్నపుడు రూ.50 వేల దాకా మాఫీ అయ్యింది

జగన్: పాలలో అయినా మిగులుతోందా?

రైతు: ఆడికాడికి సరిపోతా ఉండాది సార్..

జగన్: పాలు లీటర్‌కు రూ.4 రాయితీ ఇస్తామని హామీ ఇచ్చాం తెలిసిందా?

రైతు: తెలిసింది సార్. బాగుంది. పాలపై రాయితీ ఇస్తే చాలా మంచిది. రైతు భరోసా కింద రూ.12,500 ఇస్తారని కూడా తెలిసింది.



కదిలిన జగన్ సైన్యం



గాండ్లపల్లెలో రైతులు ప్రేమగా చుట్టిన తలపాగాతో జననేత జగన్‌మోహన్‌రెడ్డి



ఆనంద క్షణం..



అదిగదిగో అన్న..






తలపాగా ఇ



నవరత్నాలు తెస్తా : అకా






చెల్లెమ్మ అభివాదం..


జగనన్న అభిమానం..


రాజన్న బిడ్డను చూడాలని..


జనకెరటం : చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని సదుంలో జరిగిన బహిరంగ సభకు తరలివచ్చిన అశేష జనం

న ఉత్సాహం

గుండె నిండా సంకల్పం..
లక్ష్య సాధనపై పట్టుదల..
ప్రజలతో మమేకమవ్వాలనే
బలమైన కాంక్ష..
ఎంచుకున్న మార్గంపై విశ్వాసం..
వెంట అనుసరిస్తున్న వేలాది జనం..

.. ఇవీ వైఎస్సార్‌సీపీ అధినేత..విపక్ష నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని నవ్యోత్సాహంతో పాదయాత్రలో ముందుకు నడిపిస్తున్న అంశాలు.. మెండైన ఆత్మవిశ్వాసంతో అలుపెరుగుని ఆయన అడుగులు రాష్ట్ర చరిత్రను ప్రభావితం చేస్తున్నాయి. ఉదయం తొలి అడుగు పడింది మొదలు చీకటి పడ్డాక బస చేరేవరకూ జనం మధ్యే ప్రస్తానం.. రాజన్న వారసత్వంగా పుణికిపుచ్చుకున్న చెరగని చిరునవ్వు.. సామాన్యుడ్ని అక్కున చేర్చుకునే ప్రేమానురాగం ఈ సంకల్ప సూరీడి విశిష్టతలు. ఇవి చూసే చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గ పల్లె ప్రజలు తమ నాయకుడొచ్చాడని సంబర పడుతున్నారు.. ప్రేమతో అభిమానాలు కురిపిస్తున్నారు.

Praja Sankalpa Yatra



రైతు బిడ్డగా..


...లా చుట్టాలి..


అధైర్యపడొద్దు అండగా ఉంటా..


...క్కాచెల్లెమ్మలకు భరోసా ఇస్తున్న జననేత


నేనున్నానని : దివ్యాంగుడికి ధైర్యంచెబుతూ..

అభిమానం తోడుగా..


తాత కష్టం వింటున్న మనుమడు

అనురాగ హారతి


గాండ్లపల్లెలో హారతి పడుతున్న అక్కాచెల్లెమ్మలు

ఆత్మీయ సెల్ఫీ


జగనన్నతో సెల్ఫీ తీసుకుంటున్న చెల్లెమ్మ

చిరు కానుక


యాదవ సంఘం నాయకుల కానుక

విన్నపాలు


కందూరు క్రాస్ వద్ద అక్కాచెల్లెమ్మల వినతి

మనువడి ఆప్యాయత


గాండ్లపల్లెలో తాతయ్యను పలకరిస్తూ..

దివ్యమైన భరోసా


సదుంలో దివ్యాంగుడితో మాట్లాడుతూ..



■NIOS & APOS ద్వారా డైరెక్ట్ 10th ఒకే సం౹౹లో ఇంటర్. శ్రీ కృష్ణదేవరాయ యూనివర్శిటీ ద్వారా డైరెక్ట్ డిగ్రీ & PG. శ్రీ మేధాశ్వీ అకాడమీ ✆ 81217 63666 [B-817]



FLAT FOR SALE

■కుంచనపల్లి రామ్స్ ఎన్‌క్లేవ్‌లో పుల్లీ ఫర్నిష్‌డ్ 1640 చ౹౹అ౹౹ల 3 BHK ఫ్లాట్ 2015లో నిర్మించినది అమ్మకమునకు కలదు. సంప్ర : ✆ 99088 35953 [B-839]

■నిడమానూరుఢిల్లీ పబ్లిక్ స్కూల్ దగ్గర, పంచాయితీ ఆఫీస్ ప్రక్కన శ్రీ రాజేశ్వర రెసిడెన్సీ నందు 2BHK, 3BHK మెయిన్‌రోడ్ దగ్గర గృహప్రవేశానికి సిద్ధంగా ఫ్లాట్స్ అమ్మకం. ✆ 9912030774, 9849913676. [B-0886524]

■విజయవాడ, బెంజిసర్కిల్‌కి అతి దగ్గరలో 2 B/R ఫ్లాట్స్ అతి తక్కువ ధరలో లిఫ్ట్, కారు పార్కింగ్, అన్ని సౌకర్యాలతో అమ్మకం. సంప్ర ✆ 95051 83218 [B-664]

■పెనమలూరు శ్రీహరి గార్డెన్స్‌లో గృహ ప్రవేశమునకు సిద్ధంగా వున్న పుల్లీ ఫర్నిష్ సూపర్ డీలక్స్ 2 BHK Flats అమ్మకమునకు కలవు. ✆ 70329 00579 [B-1277]

■విజయవాడ, బందరు రోడ్డులో సిరీస్ కంపెనీ వెనుక New 3 BHK DLX FLats అన్ని సౌకర్యములతో అమ్మకం. ✆ 97034 79999 / 96762 32233 [B-385]

■విజయవాడ - జక్కంపూడి రోడ్డులోని కొత్తూరు, తాడేపల్లి వద్ద లక్ష్మీ టవర్స్‌లో డబుల్ బెడ్ రూమ్ ఫ్లాటు అమ్మబడును. 9290872402, 9949072998, 9949276305 [G-599504]

■VJA, సింగ్‌నగర్, ఫ్లై ఓవర్ ప్రక్కన పెట్రోలు బంకు వెనుకవైపు 2&3 B/R ఫ్లాట్స్ POP సీలింగ్, ఉడ్‌వర్క్, లిఫ్ట్, జనరేటర్, లోను సౌకర్యంతో అమ్మకం. ✆ 77027 03975, 90143 53734 [B-825]

■మచిలీపట్నం పోర్టు సిటిలో న్యూ మున్సిపల్ కార్యాలయం దగ్గర లేఅవుట్స్ ఫ్లాట్స్ కలవు గజం కేవలం 3900 మాత్రమే ✆ 90320 51508 [B-696752]

HOUSE FOR SALE

■గన్నవరం ఔటర్‌రింగ్ రోడ్డుకి అతి సమీపంలో గన్నవరం నుండి 8 KM దూరంలో గన్నవరం to గుడివాడ రోడ్డులో వెల్దిపాడులో 700 చ౹౹గ౹౹ స్థలంలో ఇల్లు అమ్మబడును. 45 లక్షలు. ✆ 92916 60918 [B-926633]

■41 లక్షలకే ఇండివిడ్యువల్ & Duplex హౌస్‌లు బందరు రోడ్డుకి సమీపంలో 100 అ౹౹ల రోడ్‌ఫేస్ రైల్వేస్టేషన్‌కి 4 కి.మీ. & ఎయిర్‌పోర్టుకి 8 కి.మీ. దూరంలో 80%లోను MP డెవలపర్స్ ✆ 98481 34126 [B-828]

LAND FOR SALE

■ గుడివాడ నుండి కైకలూరు వెళ్ళె జాతీయ రహదారి ప్రక్కన పెరికెగుడెంలో ఇండస్ట్రీయల్, గోడౌన్‌లకు అనుకూలమైన 4 ఎకరాల పొలం అమ్మబడును. సం౹౹9121236466, 9848136466 [C-699314]

■ కైకలూరు మెయిన్ రోడ్డు రిజిస్టర్ ఆఫీసు దగ్గర 6 సెంట్ల స్థలం అమ్మబడును. సంప్రదించండి : 9121236466, 9848136466 [C-699315]

PLOT FOR SALE

■AP రాజధాని అమరావతి, ఔటర్ రింగ్‌కి దగ్గరగా మధ్య తరగతి వారికి అందుబాటులో మెయిన్ రోడ్డు ఫేస్ వెంచర్ నందు ప్లాట్స్ చ౹౹గ౹౹ 3000/- & CRDA ప్లాట్స్ కలవు. ✆ 9346575859. [B-699656]

■సంక్రాంతి బంపర్ ఆఫర్! 100 చ౹౹గ౹౹ రూ. 2 లక్షల 50వేలు కలది కేవలం లక్షా 99 వేలు మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారికి రిజిస్ట్రేషన్ ఉచితం. సంప్ర : ✆ 92909 50950 [B-836]

■మంగళగిరి-హాయ్‌ల్యాండ్ వద్ద ఎలక్ట్రానిక్స్ సిటీకి 1 KM, NRI & INT. స్టేడియంకు 5 KM రాజధానికి 2 KMలో 70% లోన్‌తో CRDA Plots ✆ 93948 92988, 88856 63889 [B-835]

■మధ్యతరగతివారు అధిక ఆదాయం సంపాదించే అవకాశం. తక్కువపెట్టుబడి, ఎక్కువ భూమి. 22 సెంట్లు, 100 ఎర్ర చందనం చెట్లు (పట్టాదారు పాస్‌బుక్‌తో) స్పాట్ రిజి౹౹ 8వ సం౹౹ నుండి ఆదాయం 15గ్రా. గోల్డ్ ఫ్రీ.✆ 88018 03689 [B-0215]

■4లక్షలకే 100చ.గ.ల ఇళ్ళ స్థలాలు, పెనుగంచిప్రోలు తిరుపతమ్మతల్లి గుడికి, ఇళ్ళకు, బ్యాంకులకు అతి దగ్గరలో ఫార్మా సిటికి 7కి.మీ హైవే కారిడార్‌కి 5కి.మీ దూరంలో స్పాట్ రిజిస్ట్రేషన్‌తో. 9491357465 [G-676393]

■విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్ రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు, చ౹౹గ౹౹ రూ. 4900/-, 7900/- మీ సొంతం. ✆ 99493 73454 [B-662]

■నూతన రాజధాని, కంచికచర్ల దగ్గరలో NH-9, బి.టి. రోడ్ ప్రక్కన, AP CRDA No. 74/2016 అప్రూవల్ ప్లాట్స్, చ౹౹గ౹౹ రూ. 1900/-, 2900/-,4500/-,6500. ✆ 99486 43388 [B-668]

■ఆగిరిపల్లి దగ్గర, ఈదర గ్రామంలో ఇళ్ళ మధ్యలోని మా వెంచర్ నందు 14మలబారు చెట్లతో గజం 2,999/-మాత్రమే. 12సులభవాయిదాలు & స్పాట్ రిజిస్ట్రేషన్ కలదు. తోటలు కావలసిన వారు సంప్రదించండి. ✆ 99482 02823. [B-0926967]

■కంచికచర్ల దగ్గర, గోకరాజుపల్లి గ్రామం, SVR వెంచర్‌లో ప్లాట్ నెం. 66, వెస్ట్ ఫేస్, 200 చ౹౹గ౹౹ (40'x45') కొలతలు గల స్థలం చ౹౹గ౹౹ రూ. 1,500/- ఫిక్స్‌డ్‌రేటు. సంప్ర :✆ 94414 14737 [B-811]

■VJA-HYD హైవే చిల్లకల్లు జంక్షన్ నుండి 3 Km తిరుమలగిరి నందు ఇళ్ళ మధ్య BT రోడ్ ఫేస్ తిరుమల గార్డెన్ నందు గజం కేవలం 2300/- మాత్రమే. Ph: 9392785678, 9394085188 [G-676394]

■APలో ఎవ్వరు ఇవ్వలేని ఛాలెంజ్ ధర CRDA Approval Site రాజధానికి దగ్గర మరియు ఔటర్ రింగ్‌రోడ్డు దగ్గరలో చ౹౹గ౹౹ Rs. 3999 మాత్రమే. ✆ 90301 41199 [B-004]

TO-LET

■VJA అయ్యప్ప నగర్ VSR రోడ్డు, 1st లైనులో 3 BHK ఓపెన్ కిచెన్, కారు పార్కింగ్, లిఫ్ట్ సౌకర్యం అన్ని సౌకర్యాలతో అద్దెకు ✆ 77996 27277, 2554449 [B-837]

HOSTEL FOR TO-LET

■విజయాటాకీస్ దగ్గర 80 మంది పట్టే రన్నింగ్ హాస్టల్ ఫర్నిచర్‌తో కలిపి అద్దె పద్ధతిలో అమ్మకం. & గ్రౌండ్ ఫ్లోర్ 300, 1600 SFT ఆఫీసులు, షాపు, గోడౌన్లకు అద్దెకు ✆ 94407 82499 [B-207]



BUSINESS OFFER



■వర్షిత క్యాండిల్స్. ఇబ్రహీం పట్నం, విజయవాడ, మీ ఇంట్లోనే ఉండి మైనపు వత్తులు తయారుచేసి రోజుకు 600-1200 సంపాదించే అవకాశం. అచ్చుమైనం సప్లై చేయబడును. అగ్రిమెంట్ కలదు. సెల్: 90599 17348 [L-700558]

■Golden Opportunity for Investment. Double Your Amount in 6 to 9 Months. Land Security & Agreement. 100% Safe & Secure Investment 9396773456 [G-676395]

■నిరుద్యోగులకు శుభవార్త! మీ సామర్థ్యం మీద మీకు నమ్మకం ఉందా Eazyspot. Com app listings ద్వారా డబ్బు సంపాదించుకునే అవకాశం కొరకు సంప్ర: 9100889946, 9100889947. [H-695590]

GOLD FINANCE



■బంగారం బ్యాంకులలో & ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న వస్తువులను విడిపించి కొనబడును. సంప్రదించండి. ✆ 99487 05090, 9160555654. [B-699567]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 91606 90477 [B-6127]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 93460 30358 [B-6126]

■బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్) సంప్ర౹౹ ✆ 95813 29448. [B-699562]

■బ్యాంకుల లోను ప్రైవేటు సంస్థలలోను తాకట్టు పెట్టిన బంగారాన్ని విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్ నో చార్జెస్. సంప్ర: 8790624566 [C-884000]

■Gold Netic బంగారం బ్యాంకులో, తాకట్టు సంస్థలలో ఉన్నది విడిపించి కొత్తబంగారం ధరకు కొనబడును.మరియు గిఫ్ట్‌కూపన్ ద్వారా బహుమతులు గలవు. ✆ 96427 96420, 96427 96421 [O-617701]

■సాయి గోల్డ్ ఫైనాన్స్-బంగారం బ్యాంకులలో మరియు ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో ఉన్నవి విడిపించి, ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. ✆ 81868 32028, 95536 53719 [O-617578]

WEIGHT LOSS

■5వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు,తొడలు,పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7386383627. [H-15092]

AYURVEDA

■శృంగార సమస్య శీఘ్రస్కలనం పలుచని వీర్యం, నరాల బలహీనత, అంగం వంకర & స్తంభించకపోవడం, ఈ సమస్యల కోసం మా గులికలు, క్రీమ్ & ఆయిల్ లింగవర్ధక యంత్రం ద్వారా పరిష్కారం పొందండి. 7539880120 [W-688271]

TOURS & TRAVELS



■■గోవాసిటి+కర్ణాటక 20 క్షేత్రాలు జనవరి 19న, జనవరి 29న శిరిడి+5 జ్యోతిర్లింగాలతో 21 క్షేత్రములు యాత్ర, మహాశివరాత్రికి ఫిబ్రవరి 7న రామేశ్వరం 30క్షేత్రాలు యాత్ర లక్ష్మీటూర్స్ 9866246466 [B-884291]

BEAUTY COURSE



■సంక్రాంతిసందర్భంగా వారంరోజుల్లో బేసిక్ బ్యూటీకోర్సు నేర్పించి సర్టిఫికెట్ ఇవ్వబడును. అడ్వాన్స్, ఐటెక్, ఆరోమా పూర్తి డిప్లొమా కోర్సులలో 50% ఫీజు తగ్గింపు (స్త్రీలకు మాత్రమే) ✆ 79898 94579 [B-455]

MOSQUITO SCREENS

■దోమలుఉన్నాయా? ఇంపోర్టెడ్ మస్కిటో డోర్స్ & సిస్టమ్స్. జర్మన్‌బ్రాండ్ క్యాఫ్, చిమ్నీస్ & హబ్స్, కిచెన్ ఎస్సెస్సరీస్. స్మార్ట్ కిచెన్ 'n' ఇంటీరియర్స్,M.G. రోడ్, VJA ✆ 90630 10101 [B-834]

లీజుకు కావలెను

■Ten Tyres Rockbody 2014-17 Tippers-6, 6 Units 2016-17 Model-5 Tippers Earthwork కి, 200 మిషన్లు లీజుకి కావలెను. సెల్ : 96427 71999, 82971 39999. [R-154]

ASTROLOGY



■కేరళ క్షుద్రమాంత్రిక జ్యోతిష్యం. ఉచిత భవిష్యం ఖచ్చిత పరిష్కారం. స్త్రీ, పురుషుల ఏ రకమైన కఠిన సమస్యయైనా 2 గం.ల్లో పరిష్కారం చూపబడును. పండిత్ వామన్ భట్. 72888 01008. [V- 688779]



■ VJA, వన్‌టౌన్, వించిపేటలోని రియల్ ఎస్టేట్ ఆఫీసునందు లేడి టెలికాలర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ & ఏజెంట్లు అర్జంటుగా కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 79951 41549 [B-926995]

■ ఉపాధి కోసం ఎదురు చూస్తున్న యువతకు P/F టైమ్. మంచి ఆదాయం సంపాదించే అవకాశం. Q: డిగ్రీ ఆపైన, గృహిణులు, ఉద్యోగస్తులు, Rtd. ఉద్యోగస్తులు ✆ 96116 72426 [B-2577]

■ ట్విల్స్ క్లాతింగ్ లిమిటెడ్ వారి గోడౌన్ నందు పనిచేయుటకు హెల్పర్లు (M/F) కావలెను. ఎనికేపాడు, విజయవాడ ✆ 94407 15489, 93945 07828 [B-4850]

■ డెలివరీబాయ్స్(Male)-జీతం+TA+DA రాష్ట్రంలోఅన్నిజిల్లాలకు తిరిగి డెలివరీ ఇవ్వగలవారు డ్రైవింగ్‌లైసెన్స్‌తోసంప్ర. కె.ఎల్.కంప్యూటర్‌హౌస్, టెంపుల్‌స్ట్రీట్,లబ్బీపేట,VJA.✆9246475194/2 [B-4851]

■ Wanted Computer Operators (Female) Degree, with Tally knowlecge, Job timings : 9:30 am - 7 pm. Contact : 92464 75192 / 194, or mail : subbaraopvin@yahoo.com [B-4851]

■ సరైన ఉద్యోగం కోసం సమయం, డబ్బు వృధా చేస్తున్నారా? కేవలం 3 నెలల్లో ప్రముఖ సంస్థలో ఖచ్చితమైన ఉద్యోగం కొరకు డా౹౹ రెడ్డీస్ ఫౌండేషన్ వారి ''గ్రో'' శిక్షణలోచేరండి✆9502083686 [B-467]

■ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. విజయవాడ సిటీ, పాయకాపురం, పోరంకి, కానూరు ఏరియాలలో ఫ్యాక్టరీ, స్కూళ్ళలలో డ్యూటీ చేయుటకు. ✆ 9490248039, 9490380213. [B-699651]

■ LKG to 5th Class All Subjects Trained & Experiance Teachers and watchman & aayas Wanted. Contact: ✆ 8523836111. [B-699652]

■ ఫిక్స్‌డ్ శాలరీ, DHFLలో పనిచేయుటకు స్త్రీ/పులు కావలెను. వ: 18+, Q: 10th, VRS, గృహిణులకు ప్రాధాన్యత. DRM Naidu, సంప్ర : ✆ 97051 41493 [B-888]

■ ఏలూరురోడ్డు, బందర్‌రోడ్డులో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. డ్యూటీ 8 గం౹౹, 12 గం౹౹, మంచి జీతం. సంప్ర :✆ 79897 27510, 79939 37636 [B-0224]

■ గోల్డెన్ ఆపర్చ్యునిటీ. ఒక ప్రముఖ కంపెనీలో Part/Full టైమ్ వర్క్ చేసుకునే అద్భుత అవకాశం. అందరికీ అవకాశం కలదు. Age : 24+, Q: డిగ్రీ. ✆ 93936 66599 [B-213]

■ లేడీ ఇన్‌ఛార్జి పూర్తి కంప్యూటర్ నాలెడ్జితో డోర్ ఫ్యాక్టరి, పైపుల రోడ్డులో కుడివైపు 5వ లైను నందు 10am to 8pm చేయుటకు వెంటనే కావలెను. సంప్ర: ✆ 92464 72842. [B-0926694]

■ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం మరియు వసతి కలదు. ✆ 70953 15555, 70956 27777 [B-0223]

■ Wanted Telecallers, Office Girls Salary : 6000/- to 15,000/- Cell ✆ 87906 09955 [B-1308]

■ విజయవాడలో ప్రముఖ ఫ్లెక్సీ ప్రింటింగ్ నందు అనుభవంగల ఫోటోషాపి డిజైనర్స్, ఫ్లెక్సీ పేస్టింగ్ వర్కర్స్, కంప్యూటర్ Excel ఆపరేటర్స్ కావలెను. మంచి జీతం. ✆ 96662 00448, 9951888817. [B-0886545]

■ Work From Home. are you Looking for part time Jobs? Contact: 9866455718, 9985336827. [B-595849]

■Benz Circle, Trend Set Mall,2nd Floor గల Mantrini Fashion నందు Sales girlsగా పనిచేయుటకు inter-degree చదివిన అభ్యర్థులు కావలెను, టైం: 11am-9pm. జీతం: 7000-8000 +overtime. 9581054054 [G-676335]

■ఉద్యోగ అవకాశాలు AP నందు అర్హతః 10th-మాస్టర్‌డిగ్రీ.ఆకర్షణీయమైన జీతం కలదు. సంప్రః Techno Fin IT Solustion Pvt. Ltd. లక్ష్మీపురం, గుంటూరు. 90303 15618, 90303 15620 [G-676345]

■ ప్రముఖ బ్యూటీ పార్లర్‌లో వర్క్ చేయుటకు లేడీస్ & జంట్స్, బ్యూటీషియన్స్ & థెరపిస్ట్‌లు కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర౹౹ ✆ 9014 771 771. [B-595836]

■ గన్నవరం షారోన్ ల్యాబరేటరీలో పని చేయుటకు అనుభవం గల LAB టెక్నీషియన్స్, LAB అసిస్టెంట్స్, PRO's, రిసెప్షనిస్ట్ కావలెను. Qul : DMLT, MLD, 10th, ఇంటర్. ✆ 99855 20511 / 73862 46003 [B-440]

■ ప్రముఖ ఆటోమొబైల్ షాపులో పనిచేయుటకు సేల్స్‌మెన్స్, హెల్పర్స్, గోడౌన్ స్టాఫ్ కావలెను. మనోజ్ ఆటో మొబైల్స్, గవర్నరుపేట, విజయవాడ. ✆ 9000778748, 9502814024 [B-699564]

■ మేనక జాబ్ సర్వీసెస్. మీ అర్హతలకు తగిన ఉద్యోగాలకై వెంటనే సంప్రదించండి. పార్ట్ టైమ్ జాబ్స్ కలవు. ✆ 9052003997, 0866-3245252. [B-0221]

■ Idea Cellular Ltd Postpaid డిస్ట్రిబ్యూటర్ కొరకు రాష్ట్ర వ్యాప్తంగా డీలర్స్, సబ్ డీలర్స్, మా. ఎగ్జిక్యూటివ్స్, ఫ్రీ లాన్సర్స్ కావలెను. నో ఇన్వెస్ట్‌మెంట్, Only Income. ✆ 7207667207. [B-595846]

■ Idea Office నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ (F)-3, Sales Executives (M)-6 అర్జంట్‌గా కావలెను. ✆ 90301 43999, 91337 78999 [B-0222]

■ నో ఇన్వెస్ట్‌మెంట్, నో డోర్ టు డోర్ సేల్స్ పార్ట్ / ఫుల్ టైమ్ చేస్తూ హై ఇన్‌కం యర్న్ చేసుకునే అవకాశం. A. 20+, Q. 10th టు ఏదైనా డిగ్రీ. సంప్ర. ✆ 80198 36864 [B-883]

■ లేడీ కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. భవానీపురం, విద్యాధరపురం వారికి ప్రాధాన్యత. నేరుగా సంప్ర. శ్రీ హరినాథ్ ఆయిల్ ట్రేడర్స్, కుమ్మరిపాలెం సెంటర్, విద్యాధరపురం, విజయవాడ. [B-0926975]

■ పెద్ద వారికి సేవచేయుటకు యువతీ యువకులు వెంటనే కావలెను. జీతం: 10,000/- ఉచిత భోజనం+ వసతి. ECIL, Hyd. 9502192727, 9000165899. [HA-17107]

■ మీ ఇంటి వద్దనే ఉంటూ చేతి వ్రాత ద్వారా ప్రతివారం అధిక ఆదాయం, (అందరూ అర్హులే) సంప్రదించండి: మధు సాయి సర్వీసెస్. 7097286312, 7097286317. [H-695931]

■ప్రముఖ సెక్యూరిటీ సంస్థ నందు G.కోడూరు, కొండపల్లి, I.D.A ఏరియాల నందు సెక్యూరిటీలో Exp.గల సెక్యూరిటీ సూ౹౹వైజర్స్,సె౹౹గార్డ్స్ అర్జెంటుగా కావలెను.8గం౹౹డ్యూటీ. 96662 71042 [G-676350]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



- విజిలెన్స్‌కు వైఎస్సార్ సీపీ నేతల ఫిర్యాదు
- విచారణ చేపట్టిన అధికారులు
- ఒకేసారి ఆరుగురు సస్పెన్షన్

విచ్చలవిడిగా

అనధికార లేఅవుట్లు

పెడన :

పెడన పురపాలక సంఘంలో అనధికార లే అవుట్‌లు విచ్చలవిడిగా వెలుస్తున్నాయి. ఈ విషయంలో ఒకేసారి ఆరుగురు సస్పెండ్ కావడం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. దీంతో డీఎంఏ చరిత్రలో పెడన రికార్డులకు ఎక్కింది. పట్టణంలో 30 వరకు అనధికార లే అవుట్‌లు ఉన్నాయని రెవెన్యూ అధికారుల గణాంకాలు చెబుతుండగా పురపాలక లెక్కలు మాత్రం పది నుంచి 11 వరకు మాత్రమే ఉన్నాయని చెబుతుండడం గమనార్హం.

అప్పుడే స్పందించి ఉంటే....

ప్రత్యేక అధికారి పరిపాలన అనంతరం టీడీపీ పాలకవర్గం ఏర్పడింది. వైఎస్సార్ సీపీ కౌన్సిలర్లు 2014 నవంబరులో జరిగిన కౌన్సిల్ సమావేశంలో అనధికార లే అవుట్లు గురించి ప్రస్తావించారు. అనధికార లేఅవుట్లు చాలా ఉన్నాయని వీటి ద్వారా పురపాలక సంఘానికి రావాల్సిన ఆదాయం రావడం లేదని నియోజకవర్గ ప్రజాప్రతినిధికి, పాలకవర్గం దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించకుండా అనధికార లే అవుట్‌లు ఏర్పాటుచేసిన వారిని వెనకేసుకొచ్చారు. పాలకవర్గం స్పందించకపోవడంతోపాటు పురపాలక ఉద్యోగులను వెనకేసుకు రావడంతో పురపాలక సంఘ ఆదాయానికి భారీగా గండి పడిందని పేర్కొంటూ అప్పటి ప్రతిపక్ష కౌన్సిల్ నాయకుడు, ప్రస్తుత చైర్మన్ బండారు ఆనందప్రసాద్ తోపాటు కౌన్సిలర్లు గరికిముక్కు చంద్రబాబు, కటకం ప్రసాద్, మెట్ల గోపీప్రసాద్, వీరంకి నరసింహారావు, పిచ్చుక సతీష్ తదితరులు విజిలెన్సుకు ఫిర్యాదు చేశారు. విజిలెన్సు అధికారి అనురాధ స్పందించి స్వయంగా పెడన విచ్చేసి విచారణ నిర్వహించారు. విచారణ సమయంలో బదిలీపై వెళ్లిన వారిని సైతం పురపాలక సంఘానికి పిలిపించి విచారణ చేశారు. విచారణ అనంతరం ప్రస్తుతం పురపాలక పరిపాలన విభాగం ప్రిన్సిపల్ సెక్రటరీ ఆర్ కరికల్ వలవెన్ ఆదేశాలతో అప్పట్లో వివిధ పోస్టుల్లో ఉన్న ఆరుగురు ఉద్యోగులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రస్తుతం పెడనలో పనిచేస్తున్న గోవిందకుమారి 2015లో విధులు చేపట్టారు. ఈమె వచ్చిన తరువాత కూడా ప్రభుత్వానికి లే అవుట్లు గురించి నివేదికలు ఇవ్వకపోవడంతో ఈమెపై కూడా వేటు పడింది. వాస్తవంగా అప్పటి జూనియర్ అసిస్టెంటు కీలకంగా వ్యవహరించి ఈ అనధికార లేఅవుట్టుకు శ్రీకారం చుట్టారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కమిషనర్‌ను సైతం భయభ్రాంతులకు గురిచేసి టీపీఎస్ లేకుండానే అన్నీ తానై ఈ అనధికార లే అవుట్లుకు అనుమతులు ఇచ్చారనే విమర్శలు కూడా వస్తున్నాయి. ప్రస్తుత అధికారులు ఈ లే అవుట్లు గురించి ఎటువంటి చర్యలు తీసుకుంటారని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం అధికారయంత్రాంగం అంతా జన్మభూమి కార్యక్రమాల్లో తలమునకలయ్యారు.

పురపాలక సంఘ ఆదాయానికి గండి

అనధికార లే అవుట్‌ల కారణంగా ఇటు పురపాలక సంఘం ఆదాయానికి సుమారు రూ.ఆరు కోట్లు గండి పడినట్లు విశ్వసనీయ సమాచారం. వ్యవసాయ భూములను నివాస భూములుగా మారిస్తే రెవెన్యూ విభాగానికి కన్వర్షన్ ఫీజు కింద ఒక ఎకరానికి రూ.4లక్షలు వరకు చెల్లించాలి. పురపాలక పరిధిలోని లే అవుట్లుకు అనుమతి పొందాలంటే లే అవుటులోని మొత్తం స్థలంలో పది శాతం రిజర్వు స్థలాన్ని పురపాలక సంఘానికి రిజిస్ట్రేషన్ చేయాలి. డెవలప్‌మెంటు ఛార్జీలు కింద 14 శాతం చెల్లించాలి. ఈ విధంగా చెల్లించకుండా పాలకవర్గం లేని హయాంలో ప్రత్యేక అధికారి పరిపాలనలో కొందరు ఉద్యోగులు పావులు కదపడంతో అనధికార లే అవుట్లు వెలిశాయి. విజిలెన్సు విచారణలో పది శాతం రిజర్వు స్థలం ధరతోపాటు కన్వర్షన్ ఫీజు మొత్తం కలిపి సుమారు రూ.6కోట్లుపైగా పురపాలక సంఘ ఆదాయానికి గండిపడి ఉంటుందని అంచనా.

ఆరోగ్యవంతమైన సమాజం కోసం కృషి చేయాలి

కలెక్టర్ బి.లక్ష్మీకాంతం

విజయవాడ: వ్యక్తిగత మరుగుదొడ్లను ప్రతి ఒక్కరూ వినియోగించుకుని ఆరోగ్యవంతమైన సమాజానికి పాటుపడాలని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అన్నారు. శుక్రవారం ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ కళాశాల జాతీయ సేవా పథకం(ఎన్.ఎస్.ఎస్ యూనిట్) విద్యార్థులతో వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన కల్పించాలన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం విద్యార్థులపైనే ఉందని కలెక్టర్ అన్నారు. ర్యాలీలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెలగ జోషి, ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారులు డాక్టర్ వి.ఫణికుమార్, ఎం. హరిప్రసాద్ పాల్గొన్నారు.

జన్మభూమి నిర్వహణలో విస్సన్నపేట, మొవ్వ బెస్ట్

భవానీపురం(విజయవాడపశ్చిమం): జన్మభూమి కార్యక్రమ నిర్వహణలో రాష్ట్రంలో విస్సన్నపేట, మొవ్వ బెస్ట్ మండలాలుగా ఎంపికయ్యాయని కలెక్టర్ బి లక్ష్మీకాంతం చెప్పారు. శుక్రవారం ఆయన తన క్యాంప్ కార్యాలయం నుంచి జన్మభూమి నోడల్ అధికారులతో గ్రామ సభల నిర్వహణపై టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. గురువారం జరిగిన జన్మభూమి నిర్వహణను ప్రామాణికంగా తీసుకుని రాష్ట్రంలో 10 బెస్ట్ మండలాల ఎంపికలో కృష్ణాజిల్లా నుంచి విస్సన్నపేట, మొవ్వ ఎంపికయ్యాయని తెలిపారు. గ్రామాలకు సంబంధించి పెడన, ఉంగుటూరు ఎంపికయ్యాయని చెప్పారు. ప్రతి మండలంలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేసే అధికారం ప్రతి నోడల్ అధికారికి ఇచ్చామన్నారు.

తెలుగురాష్ట్ర ప్రజాసమితి నూతన కార్యవర్గం ఎన్నిక

గాంధీనగర్(విజయవాడ సెంట్రల్): తెలుగు రాష్ట్ర ప్రజాసమితి (టీపీఆర్ఎస్) నూతన కార్యవర్గం ఎన్నికైంది. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో టీపీఆర్ఎస్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. టీపీఆర్ఎస్ జాతీయఅధికార ప్రతినిధి మండవ సౌజన్య, మహిళా అధ్యక్షురాలుగా పెద్దింటి ధనలక్ష్మి, రాష్ట్ర అధ్యక్షుడుగా కృపారావు బూదాల, ఉపాధ్యక్షుడుగా అప్పికొండ ప్రసాద్, అధికార ప్రతినిధిగా కామాంచి రవికుమార్ ఎన్నికయ్యారు. గౌరవ సలహాదారులుగా శ్రీనివాసరావు, మాగుంట కృష్ణారావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జాతీయ అధ్యక్షుడు ఆర్ ఎన్ రాజా మాట్లాడుతూ విభజన హామీలు అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయన్నారు. ఏపీకి తీవ్రమైన అన్యాయం జరుగుతున్నా కేంద్రంలో మంత్రులుగా చెలామణి అవుతున్న టీడీపీ ఎంపీలు తమ పదవులకు రాజీనామా చేయడం లేదన్నారు. తక్షణమే టీడీపీ కేంద్రమంత్రులు రాజీనామా చేయాలని కోరారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోరుతూ మార్చిలో టీపీఆర్ఎస్ ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు.

వీఆర్వో మృతి కేసులో మూడో నిందితుడి అరెస్టు

కోడూరు : రెవెన్యూ కార్యాలయంలో విధులు నిర్వర్తించేందుకు వస్తున్న వీఆర్వోపై దాడి చేసి మృతికి కారణమైన మూడో నిందితుడిని కోడూరు పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. అవనిగడ్డ సీఐ మూర్తి పోలీస్‌స్టేషన్‌లో నిందితుడిని మీడియా ముందు ప్రవేశపెట్టారు. సీఐ తెలిపిన వివరాలు.. మండల పరిధిలోని మందపాకలకి చెందిన సిరివెళ్ల నాంచారయ్య విధినిర్వహణలో భాగంగా డిసెంబర్ 14వ తేదీ రాత్రి కార్యాలయానికి వస్తున్నాడు. గ్రామానికి చెందిన జరుగు శ్రీరామమూర్తి, రాజశేఖర్, గోపి కలిసి నాంచారయ్యపై దాడిచేశారు. నాంచారయ్య చికిత్స పొందుతూ 16వ తేదీ రాత్రి మృతి చెందాడు. ఈ కేసులో ఇప్పటికే శ్రీరామమూర్తి, రాజశేఖర్‌ను అరెస్టుచేయగా, గోపిని జరుగువానిపాలెంలో అరెస్టుచేసినట్లు సీఐ చెప్పారు. ఎస్ఐ ప్రియకుమార్ పాల్గొన్నారు.

3,463 టిక్కీల మిర్చి కొనుగోలు

నందిగామ : స్థానిక ఏఎంసీ ఆవరణలో ఏర్పాటుచేసిన మిర్చి కొనుగోలు కేంద్రానికి వివిధ ప్రాంతాలకు చెందిన రైతులు శుక్రవారం 5,427 టిక్కీలు అమ్మకానికి తీసుకురాగా 3,463 టిక్కీలను వ్యాపారులు కొనుగోలు చేశారు. అత్యధిక ధర రూ.7,350 పలుకగా, అత్యల్ప ధర రూ.3,600 పలికింది.

రైల్వేస్టేషన్‌లో జీఎం విస్తృత తనిఖీ

రైల్వేస్టేషన్(విజయవాడ): రైల్వేస్టేషన్‌లో శుక్రవారం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ వినోద్‌కుమార్‌యాదవ్ తనిఖీలు చేశారు. సాధారణ తనిఖీలలో భాగంగా జీఎం ఈ తనిఖీలు నిర్వహించారు. ప్రయాణికులకు మరిన్ని మెరుగైన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. స్టేషన్‌లోని 1, 2వ నంబరు ప్లాట్‌ఫాంలు, విశ్రాంతిమందిరాలను పరిశీలించారు. పండుగ రద్దీ దృష్ట్యా ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు చేపట్టాలని డీఆర్ఎం ఆర్. ధనుంజయులును జీఎం ఆదేశించారు. డివిజన్‌లోని పలు స్టేషన్లలలో ప్రయాణికులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పించనున్నట్లు రైల్వే జీఎం తెలిపారు. జీఎం వెంట డీఆర్ఎం ఆర్.ధనుంజయులు, ఏడీఆర్ఎం ఎం.వి.రామరాజు, ఇన్‌చార్జ్ పీఆర్వో జే.వి.ఆర్కేరాజశేఖర్, స్టేషన్ మేనేజర్ సురేష్, పలువురు ఆర్పీఎఫ్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.



తనిఖీలు చేస్తున్న రైల్వే జీఎం వినోద్‌కుమార్‌యాదవ్

జీఎంను కలిసిన మచిలీపట్నం ఎంపీ కొనకళ్ల

దక్షిణ మధ్య రైల్వే జీఎం వినోద్‌కుమార్‌ను మచిలీపట్నం ఎంపీ కొనకళ్ల నారాయణరావు శుక్రవారం విజయవాడ రైల్వేస్టేషన్‌లో ఒకటో నంబరు ప్లాట్‌ఫాంపై గల వీఐపీ లాంజ్‌లో సమావేశమయ్యారు. గుడివాడ–మచిలీపట్నం డబ్లింగ్ పనులను త్వరగా చేపట్టాలని కోరారు. దీనిపై రైల్వే జీఎం సానుకూలంగా స్పందించారని రైల్వే వర్గాలు తెలిపాయి.

యాదవులకు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- 7న ధర్నాచౌక్‌లో నిరాహార దీక్ష

గాంధీనగర్(విజయవాడ సెంట్రల్): అన్ని రంగాల్లో వెనుకబడిన యాదవులకు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు పీఎం కొండయ్య డిమాండ్ చేశారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుచేసి ఏటా రూ. వెయ్యి కోట్లు కేటాయించాలని డిమాండ్‌చేశారు. ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుచేయాలని కోరుతూ ఈనెల 7న ధర్నాచౌక్‌లో ఒక రోజు నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. తిరుపతి, తిరుమల దేవస్థానంలో సన్నిధి గొల్లలకు వంశపారంపర్య హక్కుగా ఉన్న మిరాశీ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఆలయ ఉద్యోగులకు ఇస్తున్న వేతనాలు చెల్లించాలని డిమాండ్‌చేశారు. టీటీడీ చైర్మన్‌గా యాదవులను నియమించాలని కోరారు. నామినేటెడ్ పదవుల్లోనూ యాదవులకు ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. యాదవ మహాసభ నాయకులు తట్టి అర్జున్‌రావు, వెంకట సత్యనారాయణ పాల్గొన్నారు.

మౌజన్ హత్య కేసులో అనేక అనుమానాలు

ముస్లిం మైనార్టీ అసోసియేషన్ నాయకులు

గంగూరు (పెనమలూరు): రాజమండ్రి లాలా చెరువు వద్ద మసీదులో మౌజన్ హత్యకేసులో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని గంగూరు ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండి.ఫిజా తెలిపారు. గంగూరులో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. మత గురువు హత్య కేసులో మణికుమార్ అనే చిల్లర దొంగను అరెస్టు చేశారని తెలిపారు. చోరీకి వచ్చిన వ్యక్తి మసీదులో పవిత్ర గ్రంథాలు ఎందుకు తగులపెడతారని ప్రశ్నించారు. ఈ ఘటనలో ఇంకా పలువురు ప్రమేయం ఉందనే అనుమానాలున్నాయని పేర్కొన్నారు. గతంలో జరిగిన విద్యార్థి ఆయేషామీరా హత్య కేసులా కాకుండా ఈ కేసును ప్రభుత్వం సమగ్రంగా విచారణ చేసి కుట్రను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.

విశాఖపట్నం-కొల్లం మధ్య ప్రత్యేక రైలు

రైల్వేస్టేషన్(విజయవాడ): పండుగల నేపథ్యంలో ప్రయాణికుల రద్దీ దృష్ట్యా వివిధ ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు విజయవాడ డివిజన్ ఇన్‌చార్జ్ పీఆర్వో జే.వి.ఆర్కేరాజశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విశాఖపట్నం–కొల్లం ప్రత్యేక రైలు(08567)జనవరి 10, 13, 17, 20 తేదీల్లో రాత్రి 11 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 3.45 గంటలకు కొల్లం చేరుతుంది. కొల్లం–విశాఖపట్నం ప్రత్యేక రైలు(08568) జనవరి 12, 15, 19, 22 తేదీలలో ఉదయం 5.45గంటలకు కొల్లంలో బయలుదేరి మరుసటిరోజు మధ్యాహ్నం 12.30గంటలకు విశాఖపట్నం చేరుతుంది. ఈ ప్రత్యేక రైలు వయా విజయవాడ మీదుగా రాకపోకలు సాగిస్తాయని, ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని పీఆర్వో తెలిపారు.

'చుక్కలనే పూవులతో పెద్ద చెట్టులాగా కనిపిస్తోంది ఆకాశం'



గంగనపల్లె వెంకటరమణ
స్కూల్ అసిస్టెంట్ (తెలుగు),
జెడ్పీహెచ్ఎస్, పి.వి.జి. పల్లె,
పుల్లంపేట, వైఎస్ఆర్ కడప జిల్లా

4. వెన్నెల

సామర్థ్యం: 1. అవగాహన- ప్రతిస్పందన

♦ కింది పద్యాలకు ప్రతిపదార్థాలు రాయండి. *4 మార్కులు*

సూచనలు:

1. అన్వయక్రమాన్ని పాటిస్తూ, క్రియా పదంతో ముగించినందుకు 1 మార్కు.
2. అన్ని పదాలకు సరైన అర్థాలు రాసినందుకు (సంధి పదాలను విడదీసి రాయాలి) 3 మార్కులు.

**1. సురుచిర తారకా కుసుమ శోభి నభోంగణభూమిఁ గాలమ
న్గరువపు సూత్రధారి జతనంబున దిక్పతికోటి ముందటన్
సరసముగా నటింపఁగ నిశాసతి కెత్తిన క్రొత్తతోఁపుఁ బెం
దెర యన నొప్పె సాంధ్య నవదీధితి పశ్చిమ దిక్తటంబునన్**

ప్రతిపదార్థం:
సురుచిర = చాలా అందమైన
తారకా = చుక్కలనే; కుసుమ = పూల చేత
శోభి = అలంకరించిన
నభః + అంగణ భూమిన్ = ఆకాశమనే రంగస్థలం (వేదిక)పై
కాలము + అన్ = కాలమనే
గరువపు = గొప్ప;
సూత్రధారి = సూత్రధారి (దర్శకుడు)
జతనంబున = ప్రయత్న పూర్వకంగా
దిక్పతి కోటి = దిక్పాలకుల సమూహం
ముందటన్ = ముందు (ఎదుట)
సరసముగా = చక్కగా (యుక్తంగా)
నటింపగ = నాట్యం చేయడానికి సిద్ధపడిన
నిశాసతికి = రాత్రి అనే స్త్రీకి
ఎత్తిన = నిలిపిన (పట్టిన)
క్రొత్త = కొత్తదైన; తోఁపున్ = ఎర్రని
పెన్ + తెర = పెద్ద తెర; అనన్ = అన్నట్లుగా
పశ్చిమ దిక్ + తటంబునన్ = పడమటి తీరంలోని (పడమటి దిక్కున)
సాంధ్య = సంధ్యకు సంబంధించిన (సంధ్యాకాలపు)
నవ దీధితి = కొత్త వెలుగు
ఒప్పెన్ = ప్రకాశించింది

♦ **కింది పద్యాలను పాదభంగం లేకుండా పూరించి, భావాలను రాయండి.** *4 మార్కులు*

సూచనలు:

1. పాదభంగం లేకుండా పద్యాన్ని పూరించినందుకు (4 × ½) 2 మార్కులు.
2. సరైన భావం రాసినందుకు 2 మార్కులు మొత్తం.

1. 'దెసలను కొమ్మ లొయ్య .... సముత్సుకాకృతిన్' అనే పద్యాన్ని పూరించి, భావాన్ని రాయండి.

పద్యం:
**దెసలను కొమ్మ లొయ్య నతిదీర్ఘములైన కరంబులన్ బ్రియం
బెసఁగఁగ నూఁది నిక్కి రజనీశ్వరుఁ డున్నతలీలఁ బేర్చు నా
కస మను పేరి భూరుహము కాంత నిరంతర తారకా లస
త్కుసుమ చయంబు గోయుటకొకో యనఁ బ్రాఁకె
సముత్సుకాకృతిన్**

భావం: దిక్కులనే కొమ్మలతో, ప్రకాశించే చుక్కలనే పూవులతో పెద్ద చెట్టులాగా కనిపిస్తోంది ఆకాశం. తన పొడవైన చేతులతో ఆ పూవులను అందుకునేందుకా అన్నట్లు చంద్రుడు మిక్కిలి ఉత్సాహంతో విజృంభించాడని ఎర్రన వర్ణించాడు.

సామర్థ్యం : 2. వ్యక్తీకరణ (స్వీయ రచన)

♦ లఘు సమాధాన ప్రశ్నలు. *2 మార్కులు*

1. **వెన్నెల పాఠ్యాంశాన్ని రచించిన కవి గురించి రాయండి.**
కవి: ఎర్రా ప్రెగ్గడ (ఎర్రన) **కాలం:** 14వ శతాబ్దం
రచనలు: భారతంలో అరణ్య పర్వ శేషం, హరివంశం, నృసింహపురాణం,రామాయణం మొదలైనవి.
బిరుదులు: శంభుదాసుడు, ప్రబంధ పరమేశ్వరుడు
శైలి: ఎర్రన రచనలో వర్ణనలు అధికంగా ఉంటాయి. తరువాతి కాలంలోని కవుల వర్ణనకు ఎర్రన వర్ణనలే ప్రేరణనిచ్చాయి.
ఇతర విషయాలు: కవిత్రయంలో మూడవవాడు ఎర్రన. ఈయన గురువు శంకరస్వామి. తల్లిదండ్రులు పోతమాంబిక, సూరనార్యులు. ఎర్రన అద్దంకిని రాజధానిగా చేసుకొని పాలించిన ప్రోలయ వేమారెడ్డి ఆస్థాన కవి.

2. వెన్నెల పాఠ్యాంశ నేపథ్యాన్ని రాయండి.
హిరణ్యకశిపుడు వనవిహారం చేసిన సందర్భంలో వసంత రుతువును, సాయం సమయాన్ని, చంద్రోదయాన్ని ఎర్రన వర్ణించాడు. రోజంతా తీవ్రమైన ఎండను ప్రసరింపజేసిన సూర్యుడు ఇంకా ఉష్ణ తాపాన్ని పెంచితే అసుర నాయకుడైన హిరణ్యకశిపుడు సహింపడేమో అన్నట్లు నెమ్మదిగా పక్కకు తొలగిపోయాడు. ఆ తర్వాత ప్రకృతిలో వచ్చిన మార్పులను వర్ణించడమే ఈ పాఠ్యాంశ నేపథ్యం.

3. కావ్య ప్రక్రియను గురించి రాయండి.
ఎర్రన రచించిన 'వెన్నెల' పాఠ్యాంశం కావ్య ప్రక్రియకు చెందింది. ప్రాచీన తెలుగు సాహిత్య ప్రక్రియల్లో కావ్య ప్రక్రియ ఒకటి. ఇందులో వర్ణనలు ఎక్కువగా ఉంటాయి. కావ్యాల్లో శృంగార, భక్తి, వీర రసాలకు, కథాకథనానికి ప్రాధాన్యం ఉంటుంది. నృసింహ పురాణం, హరివంశం మొదలైనవి ఎర్రన కావ్యాలు.

4. వెన్నెలను వర్ణించడానికి కవి ఏయే అంశాలను ఎన్నుకున్నాడో తెల్పండి.
కవిత్రయంలో మూడవ వాడు ఎర్రన. ఈయన తన నృసింహపురాణంలో వెన్నెలను ఎంతో రమణీయంగా వర్ణించాడు. వెన్నెల తెల్లగా ఉంటుంది. కాబట్టి ధవళ వర్ణాన్ని సూచించే పాలసముద్రం, ప్రకాశిస్తున్న చంద్ర బింబం, సరస్సులో విచ్చుకున్న కలువపూలు, చంద్ర కాంత శిలలు, అందమైన స్త్రీల చిరునవ్వుల కాంతి అనే అంశాలను ఎన్నుకొని కవి వెన్నెలను వర్ణించాడు.

5. 'కాటుక గ్రుక్కినట్టి కరవటంబన జగదండఖండ మమరె' ఈ మాటలు కవి ఏ సందర్భంలో పేర్కొన్నాడో వివరించండి.
సాయం సంధ్యా సమయంలో ఆకాశంలో దట్టంగా వ్యాపించిన చీకటిని వర్ణిస్తున్న సందర్భంలో కవి ఎర్రన పలికిన మాటలివి. అధికమైన చీకటి కారణంగా కంటికి ఏమీ కనిపించడం లేదు. ఇది ఎట్లా ఉందంటే దిక్కులు, ఆకాశం, భూమి ఒకదానిలో ఒకటి కలిసిపోయి, బాగా కాటుక నింపిన భరిణె (కరవటంబు) లాగా విశ్వమంతా నల్లగా ఉందని కవి పేర్కొన్నాడు. కవి ఊహ నిజంగా అద్భుతం.

♦ **మరికొన్ని మాదిరి ప్రశ్నలు**

6. పున్నమి నాటి చంద్రబింబాన్ని చూస్తే చంద్రుడిలో ఏమేమి ఉన్నట్లుగా మీరు అనుభూతి చెందుతారు?
7. పౌర్ణమి నాటి కలువలను చూస్తుంటే మీకు కలిగే ఆనందం ఎలా ఉంటుందో ఊహించి రాయండి.
8. వెన్నెలను చూసిన కలువలు ఎలా ప్రతిస్పందించాయో మీ పాఠం ఆధారంగా రాయండి.
9. చంద్రుడు తన వెన్నెలతో ప్రపంచానికి ఆహ్లాదాన్ని ఎలా కలిగించాడని ఎర్రన వర్ణించాడు?

♦ **మాదిరి వ్యాసరూప సమాధాన ప్రశ్నలు. 5 మార్కులు**

1. వెన్నెల పాఠ్యభాగ సారాంశాన్ని మీ సొంతమాటల్లో రాయండి. (లేదా)



2. వెన్నెల విస్తరించిన విధానాన్ని మీ సొంతమాటల్లో రాయండి. (లేదా)
3. రాత్రి అనే ఆలోచన రానీయక, చీకటి అనే పేరును విననీయక ఆనంద తరంగంలా విస్తరించిన వెన్నెల విజృంభణను మీ సొంతమాటల్లో రాయండి.

సామర్థ్యం : 3. భాషాంశాలు (పద జాలం)

♦ **కింది పదాలను సొంతమాటల్లో ఉపయోగించి రాయండి.**

1. స్మిత కాంతి = చిరునవ్వుల వెలుగు
ఇంటికి వచ్చిన అతిథులను స్మితకాంతితో పలకరించాలి.
2. దివి = ఆకాశం
సూర్యచంద్రులు దివిలో ప్రయాణిస్తారు.
3. మిక్కుటం = ఎక్కువ
పెద్దనోట్ల రద్దు కారణంగా పేద ప్రజలు మిక్కుటంగా బాధలు పడ్డారు.
4. రజనీకర బింబం = చంద్ర బింబం
పౌర్ణమి నాటి రజనీకరబింబం ఎంతో ఆనందాన్నిస్తుంది.

నానార్థాలు

1. వెల్లి = ప్రవాహం, పరంపర, పాలవెల్లి
2. కుండలి = పాము, నెమలి, వరుణుడు
3. నిట్టవొడుచు = ఉప్పొంగు, విజృంభించు, రోమాంచితమగు

పర్యాయ పదాలు

1. చాడ్పు = విధం, భంగి, రీతి, తీరు
2. వెల్లి = ప్రవాహం, వెల్లవ
3. కైరవం = కలువ, కల్హారం, కుమదం, ఇందీవరం
4. కౌముది = వెన్నెల, చంద్రిక, జ్యోత్స్న
5. చంద్రుడు = ఇందుడు, శశాంకుడు, నిశాకరుడు
6. తమస్సు/తమం= చీకటి, ఆంధ్యం, అంధకారం, ఇరులు

ప్రకృతులు-వికృతులు

1. సంధ్య – సంజ; 2. దిశ – దెస
3. ధర్మము – దమ్మము 4. రాత్రి – రాతిరి
5. నిశ – నిసి 6. గౌరవము – గారవము
7. యత్నము–జతనము 8. చంద్రుడు–చందురుడు

వ్యాకరణాంశాలు

♦ **కింది పదాలను విడదీసి, సంధి పేరు రాయండి**

1. రజనీశ్వరుడు = రజని + ఈశ్వరుడు –సవర్ణదీర్ఘ సంధి
2. చంద్రికాంబోధి = చంద్రిక + అంబోధి –సవర్ణదీర్ఘ సంధి
3. సముత్సుకాకృతిన్ = సముత్సుక + ఆకృతిన్ –సవర్ణదీర్ఘ సంధి
4. దివసేంద్రుడు = దివస + ఇంద్రుడు –గుణ సంధి
5. కాంతోపలంబులు = కాంత + ఉపలంబులు –గుణ సంధి
6. తలమెక్కి = తలము + ఎక్కి –ఉత్వ సంధి
7. చంద్రుడుదయించె = చంద్రుడు + ఉదయించె –ఉత్వ సంధి
8. ఖండమమరె = ఖండము + అమరె –ఉత్వ సంధి
9. దీర్ఘములైన = దీర్ఘములు + ఐన –ఉత్వ సంధి
10. ధీరంబైన = ధీరంబు + ఐన –ఉత్వ సంధి
11. అత్యంత = అతి + అంత –యణాదేశ సంధి
12. వంటాముదము = వంట +ఆముదము –అత్వ సంధి
13. ఏమనిరి = ఏమి + అనిరి –ఇత్వ సంధి
14. అవ్విధంబున = ఆ + విధంబున –త్రిక సంధి
15. చనదొరు = చనదు + ఒరు –ఉత్వ సంధి

♦ **కింది పదాలకు విగ్రహ వాక్యాలు రాసి, సమాసాలను పేర్కొనండి.**

1. నలుదెసలు = నాలుగు సంఖ్య గల దెసలు –ద్విగు సమాసము
2. సూర్యచంద్రులు= సూర్యుడునూ, చంద్రుడునూ –ద్వంద్వ సమాసము

♦ **కింది పద్యపాదాల్లోని అలంకారాన్ని గుర్తించండి. లక్షణ సమన్వయం చేయండి.**

అభినుతేందు చంద్రికాంబోధి యఖిలంబు నీట
నిట్టలముగ నిట్టవొడిచె.
– ఇందులో రూపకాలంకారం ఉంది.
ఇక్కడ వెన్నెల (చంద్రిక) అనే సముద్రము (అంబుధి) నుంచి చంద్రుడు (అభినుత + ఇందు) నిండుగా (నిట్టలముగా) ఆవిర్భవించాడు (నిట్టవొడిచె) అని చెప్పడం జరిగింది. ఉపమేయమైన వెన్నెలకు ఉపమానమైన సముద్రానికి అభేదం చెప్పబడింది. కాబట్టి ఇది రూపకాలంకారం.

పద్యాలు – లక్షణాలు

♦ **తేటగీతి:**

1. ఇది ఉపజాతి పద్యం. నాలుగు పాదాలు ఉంటాయి
2. ప్రతిపాదంలో ఒక సూర్యగణం, రెండు ఇంద్ర గణాలు, మరలా రెండు సూర్య గణాలు వస్తాయి. (సూర్యుడొక్కరుండు, సురరాజులిద్దరు, దినకర ద్వయంబు తేటగీతి)
3. ప్రతిపాదంలో ఒకటో అక్షరానికి నాలుగో గణ మొదటి అక్షరానికి యతి చెల్లుతుంది.
4. ప్రాస నియమం ఉండదు.

♦ **ఆటవెలది:**

1. ఇది ఉపజాతి పద్యం. నాలుగు పాదాలు ఉంటాయి
2. ఒకటి, మూడు పాదాల్లో వరసగా మూడు సూర్య గణాలు, రెండు ఇంద్ర గణాలు ఉంటాయి.
3. రెండు, నాలుగు పాదాల్లో ఐదు సూర్యగణాలే ఉంటాయి. (ఇన గణ త్రయంబు, ఇంద్ర ద్వయంబు హంస పంచకంబు ఆటవెలది)
4. ప్రతి పాదంలో ఒకటో అక్షరానికి నాలుగో గణ మొదటి అక్షరానికి యతి చెల్లుతుంది. యతి లేని చోట ప్రాస యతి ఉంటుంది.
5. ప్రాస నియమం ఉండదు.

‘నాదేశం నశించే పరిస్థితుల్లో నేను జన్మించాను’



మగ్గం వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.



పోటీ పరీక్షల ప్రత్యేకం
వరల్డ్ హిస్టరీ

మాదిరి ప్రశ్నలు

1. కింది వాటిలో ‘అక్షరాజ్య కూటమి’లోని దేశాలేవి?
1) నార్వే, స్వీడన్, డెన్మార్క్
2) ఇటలీ, జర్మనీ, జపాన్
3) అమెరికా, చైనా, స్పెయిన్
4) రష్యా, ఫ్రాన్స్, బ్రిటన్

2. ‘కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా’ తొలి సమావేశం ఎక్కడ జరిగింది?
1) బీజింగ్ 2) నాన్‌కింగ్
3) షాంఘై 4) పెకింగ్

3. ఇటలీ ఏకీకరణోద్యమంలో కీలక పాత్ర పోషించిన గారీబాల్డీ ఎక్కడ జన్మించాడు?
1) నైస్ 2) టస్కనీ
3) సార్డీనియా 4) వెనిస్

4. ముస్తాఫ కెమాల్ పాషాకు ఉన్న బిరుదు అయిన ‘కెమాల్’ అంటే?
1) వేగు చుక్క 2) పరిపూర్ణుడు
3) రక్షకుడు 4) విమోచకుడు

5. కింది వాటిలో సరైన జత ఏది?
1) హిట్లర్ ఆత్మహత్య -1945
2) ఐక్యరాజ్య సమితి సచివాలయం – న్యూయార్క్
3) ఉదయించే సూర్యుడి భూమి – జపాన్
4) పైవన్నీ సరైనవే

6. అడాల్ఫ్ హిట్లర్ ఎవరి తత్వ సిద్ధాంతాలకు ప్రభావితుడయ్యాడు?
1) హిడెన్‌బర్గ్ 2) ముత్సుహిటో
3) జోసెఫ్ గోబెల్స్ 4) నీషి

7. కింది వాటిలో నల్లమందు యుద్ధాలు ఏయే దేశాల మధ్య జరిగాయి?
1) చైనా – బ్రిటన్
2) జర్మనీ – ఆస్ట్రియా
3) జపాన్ – అమెరికా
4) ఫ్రాన్స్ – ఇటలీ

8. ‘చైనా జాతి పిత’ అని ఎవరిని పిలిచారు?
1) సన్ యెట్ సేన్ 2) చౌ ఎన్ లై
3) చూటే 4) మావో సే టుంగ్

9. రెండో విక్టర్ ఇమ్మాన్యుయేల్ ఏ ప్రాంత పాలకుడిగా కీర్తిగాంచి నిజాయితీపరుడైన రాజుగా ప్రసిద్ధి చెందాడు?
1) సార్డీనియా 2) ఫ్లారెన్స్
3) వెనిస్ 4) సెవాయ్

10. ‘నల్లచేయి’ అనే గుర్తు ఉన్న ‘నరోరా ఒబ్రానా సంస్థ’ ఏ దేశ విప్లవ సంస్థ?
1) బోస్నియా 2) సెర్బియా
3) ఆస్ట్రియా 4) మొరాకో

11. కౌంట్ కవూర్ స్థాపించిన పత్రిక ఏది?
1) పీపుల్స్ అబ్జర్వర్
2) ఇల్ రిసార్జిమెంటో
3) ఇస్క్రా 4) అవంతి

12. ‘మతం లేని రాజ్యం దిక్సూచి లేని నౌక లాంటిది’ అని అన్నదెవరు?
1) మెటర్నిక్ 2) ఆటోవాన్ బిస్మార్క్
3) మొదటి విలియం
4) నెపోలియన్ బోనాపార్టే

13. ఆస్ట్రియా యువరాజు ‘ఆర్చ్‌డ్యూక్ ఫెర్డినాండ్’ను ఎక్కడ హత్య చేశారు?
1) సరాజెవో 2) వార్సా
3) బెర్న్ 4) జెనీవా

14. ఫ్రాన్స్ చక్రవర్తి నెపోలియన్ బోనా పార్టే ‘కంకార్డేట్’ అనే మత ఒప్పందం ఎవరితో చేసుకున్నాడు?
1) పోప్ 10వ లియో
2) పోప్ 6వ అలెగ్జాండర్
3) పోప్ 7వ ఫయిస్
4) పోప్ 5వ ఫయిస్

15. వర్సయిల్స్ సంధి సమావేశంలో పాల్గొన్న ఇటలీ ప్రధాన మంత్రి ఎవరు?
1) ఆర్లాండో 2) జార్జ్ క్లెమెన్సో
3) లాయిడ్ జార్జ్ 4) ఉడ్రో విల్సన్

16. ‘యుద్ధం ప్రష్యన్‌ల జాతీయ పరిశ్రమ’ అని అన్నదెవరు?
1) డాంటన్ 2) మిరాబూ
3) రాబిస్పియర్ 4) లఫాయితే

17. కింది వాటిలో జోసెఫ్ మాజినీ స్థాపించిన సంస్థ?
1) ఎర్ర చొక్కాల దళం
2) నల్ల చొక్కాల దళం
3) తుంగ్ మెంగ్ హుయి విప్లవ సంస్థ
4) యంగ్ ఇటలీ సంస్థ

18. జపాన్‌లో ‘షింటో’ ప్రాచీన మతం. ‘షింటో’ అంటే?
1) విప్లవ భూమి 2) పవిత్ర భూమి
3) దేవతల మార్గం
4) దైవ శాపగ్రస్థ దేశం

19. నెపోలియన్ బోనా పార్టే ఏ తేదీన జన్మించాడు?
1) 1769 ఆగస్టు 15
2) 1779 జనవరి 26
3) 1789 మార్చి 19
4) 1766 అక్టోబర్ 14

20. ‘ఆసియా ఆసియావాసులకే’ అనే నినాదం ఏ దేశానిది?
1) జపాన్ 2) చైనా
3) భారత్ 4) శ్రీలంక

21. నెపోలియన్ బోనాపార్టేకి సంబంధించి కింది వాటిలో సరైంది?
1) 1804లో ఫ్రాన్స్ చక్రవర్తిగా అధికారం చేపట్టాడు
2) రెండో జస్టీయన్‌గా కీర్తి పొందాడు
3) 1815లో వాటర్లూ యుద్ధం చేశాడు
4) పైవన్నీ సరైనవే

22. వ్యాపార నిమిత్తం చైనాలో అడుగుపెట్టిన తొలి ఐరోపావాసులు ఎవరు?
1) బ్రిటిషర్లు 2) ఫ్రెంచ్‌వారు
3) పోర్చుగీస్‌వారు 4) డచ్చీవారు

23. నెపోలియన్ బోనాపార్టే ‘భూఖండ విధానం’ ఏ దేశానికి వ్యతిరేకంగా చేపట్టాడు?
1) ప్రష్యా 2) ఇంగ్లండ్
3) రష్యా 3) ఆస్ట్రియా

24. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో 21 డిమాండ్‌ల పత్రాన్ని జపాన్ ఏ దేశానికి పంపింది?
1) ఇంగ్లండ్ 2) రష్యా
3) ఫ్రాన్స్ 4) చైనా

25. టర్కీ.. నానాజాతి సమితిలో ఎప్పుడు సభ్యత్వం పొందింది?
1) 1932 2) 1934
3) 1936 4) 1938

26. ‘బ్లడ్ అండ్ ఐరన్’ పాలసీ సృష్టికర్త ఎవరు?
1) జోసెఫ్ మాజినీ
2) డాక్టర్ సన్‌యేట్‌సేన్
3) ఆటోవాన్ బిస్మార్క్
4) మూడో నెపోలియన్

27. ‘స్త్రీ సంపూర్ణ వ్యక్తిత్వానికి మాతృత్వం ఎలాంటిదో, సంపూర్ణ వికాసానికి యుద్ధం అలాంటిది’ అని అన్నదెవరు?
1) లెనిన్ 2) స్టాలిన్
3) అడాల్ఫ్ హిట్లర్
4) బెనిటో ముస్సోలినీ

28. నానాజాతి సమితి సచివాలయం కేంద్ర కార్యాలయం ఎక్కడ ఉంది?
1) జెనీవా 2) న్యూయార్క్
3) బెర్లిన్ 4) మాస్కో

29. అడాల్ఫ్ హిట్లర్ స్థాపించిన ‘రహస్య పోలీస్ దళం’ ఏది?
1) రీచ్‌స్టాగ్ 2) థర్డ్ సెక్షన్
3) గెస్టాపో 4) ఆగ్‌పూ

30. నానాజాతి సమితిని ఎప్పుడు స్థాపించారు?
1) 1918 2) 1920
3) 1922 4) 1924

31. ‘ప్రాచ్య విజ్ఞాన కోశం’ అని ఏ దేశాన్ని పిలుస్తారు?
1) శ్రీలంక 2) జపాన్
3) చైనా 4) బర్మా

32. కింది వాటిలో అడాల్ఫ్ హిట్లర్ రాసిన గ్రంథం ఏది?
1) ఏప్రిల్ థీసిస్ 2) మీన్‌కాంప్
3) ద స్టడీ ఆఫ్ ఫిజికల్ కల్చర్
4) దాస్ కాపిటల్

33. బెనిటో ముస్సోలిని.. ఫాసిస్ట్ పార్టీని ఎక్కడ స్థాపించాడు?
1) వెనిస్ 2) మిలాన్
3) ఫ్లారెన్స్ 4) రోమ్

34. ‘కార్బోనరీ’ అంటే?
1) సంగీత బృందం 2) గ్రామీణ రైతులు
3) బొగ్గును కాల్చేవారు
4) యుద్ధ ఖైదీలు

35. ‘టర్కీ టర్కులకే’ అనే నినాదం ఇచ్చిందెవరు?
1) ఇస్మత్ ఇనోను
2) ముస్తాఫ కెమాల్ పాషా
3) అలీ ఫతేహి ఒక్యార్
4) జెనిటో జౌరజ్

36. ఐరోపా ఖండంలో వియన్నా కాంగ్రెస్ సమావేశం ఎప్పుడు జరిగింది?
1) 1815 2) 1817
3) 1819 4) 1821

37. కింది వాటిలో సరైన జత ఏది?
1) ఫ్యూరర్ – అడాల్ఫ్ హిట్లర్
2) ఇల్‌డ్యూస్ – బెనిటో ముస్సోలిని
3) అటాటర్క్ – ముస్తాఫా కెమాల్ పాషా
4) పైవన్నీ సరైనవే

38. పెరల్ హార్బర్ సంఘటన ఏ తేదీన జరిగింది?
1) 1941 డిసెంబర్ 7
2) 1942 డిసెంబర్ 17
3) 1943 ఆగస్టు 16
4) 1944 మార్చి 19

39. ఫాసిస్ట్ పార్టీ చిహ్నాలు ఏవి?
1) సూర్యుడు, నాగలి
2) స్వస్తిక్, నక్షత్రం 3) పావురం, పులి
4) పుల్లల మోపు, గొడ్డలి

40. ‘ఇటలీ జాతీయోద్యమానికి ఆత్మ’ అని ఎవరిని పేర్కొంటారు?
1) మాజినీ 2) గారీబాల్డీ
3) కౌంట్‌కవూర్ 4) విన్సెంట్ జియోబర్టీ

41. చైనాలో ‘బాక్సర్ తిరుగుబాటు’ ఎప్పుడు జరిగింది?
1) 1900 2) 1902
3) 1904 4) 1906

42. కింది వాటిలో సరైన జత ఏది?
1) సమురాయ్ – సైన్యాధికార వర్గం (జపాన్)
2) మంచూ – చైనాను పాలించిన చివరి రాజవంశం
3) 20వ శతాబ్దపు కన్ఫ్యూషియస్ – సన్‌యెట్‌సేన్
4) పైవన్నీ సరైనవే

43. అడాల్ఫ్ హిట్లర్ తన ఆర్థికమంత్రిగా ఎవరిని నియమించాడు?
1) లియోపాల్డ్ 2) బెనెడెట్టి
3) షాట్ 4) వాన్‌రూన్

44. ‘మెయిజీ’ అంటే?
1) విజ్ఞతతో వ్యవహరించడం
2) నియంతృత్వ పాలన
3) పెద్ద భూస్వామ్య వర్గం
4) దైవలోక చక్రవర్తి

45. చౌఎన్‌లై ప్రధానిగా ‘ప్రజా రిపబ్లిక్’ ఏ దేశంలో ఏర్పడింది?
1) జపాన్ 2) చైనా
3) ఆస్ట్రియా 4) ప్రష్యా

46. ఆటోవాన్ బిస్మార్క్ ప్రష్యా చాన్స్‌లర్‌గా ఎప్పుడు పదవీ బాధ్యతలు చేపట్టాడు?
1) 1862 2) 1864
3) 1866 4) 1868

47. ‘నాదేశం నశించే పరిస్థితుల్లో నేను జన్మించాను’ అని అన్నదెవరు?
1) మొదటి విలియం
2) 16వ లూయి 3) ముత్సుహిటో
4) నెపోలియన్ బోనాపార్టే

48. ఫ్రాంక్‌ఫర్ట్ సంధి(1871) ఏయే దేశాల మధ్య జరిగింది?
1) ఫ్రాన్స్, ప్రష్యా 2) ప్రష్యా, డెన్మార్క్
3) డెన్మార్క్, ఆస్ట్రియా
4) ఫ్రాన్స్, ఆస్ట్రియా

49. ‘ఐరోపా జబ్బు మనిషి’ అని ఏ దేశానికి పేరు ఉంది?
1) జర్మనీ 2) టర్కీ
3) ఇంగ్లండ్ 4) ఫ్రాన్స్

50. నెపోలియన్ బోనాపార్టే.. ప్రెస్‌బర్గ్ సంధి ఏ దేశంతో చేసుకున్నాడు?
1) పోలాండ్ 2) డెన్మార్క్
3) రష్యా 4) ఆస్ట్రియా

51. మొదటి ప్రపంచ యుద్ధం జరిగిన కాలం?
1) 1914-1918 2) 1915-1918
3) 1914-1917 4) 1914-1924

52. ‘బ్యాటిల్ ఆఫ్ నేషన్స్’ అని ఏ యుద్ధానికి పేరు?
1) లీప్‌జిగ్ యుద్ధం 2) వాటర్లూ యుద్ధం
3) జీనా యుద్ధం 4) ఆస్టర్లిట్జ్ యుద్ధం

53. ‘పొడెస్టాస్ అనే ప్రభుత్వ ఉద్యోగుల పాలనలో స్థానిక స్వపరిపాలనా సంస్థలు ఏ దేశంలో పనిచేశాయి?
1) జర్మనీ 2) ఇటలీ
3) ఆస్ట్రియా 4) రష్యా

54. ముస్తాఫ కెమాల్ పాషా మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో ఏ ప్రాంతంలో బ్రిటన్ దాడిని తిప్పికొట్టాడు?
1) కైరో 2) అంకారా
3) గాల్లిపోలి 4) టోక్యో

55. నెపోలియన్ బోనా పార్టే.. స్పెయిన్ పాలకుడిగా నియమించిన అతని సోదరుడు ఎవరు?
1) జెరోమ్ 2) టాలీరాండ్
3) ఆర్థర్ వెల్లస్లీ 4) జోసెఫ్

56. రష్యాలో ట్రాట్‌స్కీ, ఆయన అనుచరులు శత్రు సైన్యాలను ఏమని పిలిచేవారు?
1) తెల్ల సైన్యం 2) పచ్చ సైన్యం
3) నీలి సైన్యం 4) ఎర్ర సైన్యం


57. రెండో ప్రపంచ యుద్ధ కాలంలో భారత్‌లో ఏ స్వాతంత్ర్యోద్యమం కీర్తిగాంచింది?
1) శాసనోల్లంఘనోద్యమం
2) సహాయ నిరాకరణోద్యమం
3) సైమన్ కమిషన్ వ్యతిరేక ఉద్యమం
4) క్విట్ ఇండియా ఉద్యమం

58. చైనాను పాలించిన మంచూ రాజవంశ ఆఖరి చక్రవర్తి ఎవరు?
1) పూయీ 2) షియోవాంగ్టీ
3) యువాన్ 4) ముత్సుహిటో

59. జపాన్‌ను తన ఆధీనంలోకి తెచ్చుకుని, (1945) మిత్ర రాజ్యాల సైన్యానికి నాయకత్వం వహించింది ఎవరు?
1) జార్జి వాషింగ్టన్ 2) ట్రూమన్
3) జనరల్ మెకార్థర్
4) ఐసన్ హోవర్

సమాధానాలు

1) 2	2) 3	3) 1	4) 2	5) 4
6) 4	7) 1	8) 1	9) 1	10) 2
11) 2	12) 4	13) 1	14) 3	15) 1
16) 2	17) 4	18) 3	19) 1	20) 1
21) 4	22) 3	23) 2	24) 4	25) 1
26) 3	27) 4	28) 1	29) 3	30) 2
31) 3	32) 2	33) 2	34) 3	35) 2
36) 1	37) 4	38) 1	39) 4	40) 1
41) 1	42) 4	43) 3	44) 1	45) 2
46) 1	47) 4	48) 1	49) 2	50) 4
51) 1	52) 1	53) 2	54) 3	55) 4
56) 1	57) 4	58) 1	59) 3	



కొడుకు హింస తాళలేక రాణాను ఆశ్రయించిన వృద్ధుడు

- పెన్షన్ డబ్బుల కోసమే వేధింపులు
- మద్యం తాగి మిత్రుడితో కలిసి చితకబాదిన వైనం



వృద్ధుడు సుబ్బారావు

గుంటూరుఈస్ట్: కన్న కొడుకు కొట్టి ఇంటిలో నుంచి గెంటివేయడంతో కట్టు బట్టలు ఓ సంచిలో కుక్కుకుని అరండల్ పేట పోలీసులను ఆశ్రయించాడు ఓ వృద్ధుడు. గతంలోనూ ఆస్తులు తీసుకోవడంతో పాటు కన్నతండ్రికి ముద్ద కూడా పెట్టకుండా పెన్షన్ కూడా ఇచ్చేయమని వేధింపులకు గురిచేయడంతో గత సెప్టెంబర్‌లో ఓ సారి ఆ వృద్ధుడు ఎస్పీని ఆశ్రయించాడు. మందు కొట్టి మరో మిత్రుని వెంటబెట్టుకుని వచ్చి గొడ్డును బాదినట్టు బాదడంతో వృద్ధుడు గత్యంతరం లేక పోలీస్‌స్టేషన్‌కు చేరాడు. బాధితుడు పొడగరి సుబ్బారావు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు వెంగళరావు నగర్ 5వ లైనుకు చెందిన సుబ్బారావు మొదట ఆర్మీలోను, అనంతరం రైల్వేలోనూ ఉద్యోగం చేసి రిటైర్ అయ్యాడు. ఆయనకు కుమారుడు శోభన్‌బాబు, కుమార్తె ఉన్నారు. గత జూలైలో సుబ్బారావు భార్య సరోజిని మృతి చెందింది. దీంతో శోభన్ బాబు ఇంటి, పొలం డాక్యుమెంట్లు తన వద్దే ఉంచుకుని తండ్రి పెన్షన్ కూడా ఇవ్వమని కుమారుడు తరచూ హింసించేవాడు. మద్యం తాగి వచ్చి పైశాచికంగా కొట్టేవాడు. గతేడాది సెప్టెంబర్‌లో సుబ్బారావు ఎస్పీని ఆశ్రయించగా, ఎస్పీ డీఎస్పీ ద్వారా కౌన్సెలింగ్ ఇప్పించి ఇల్లు, పొలం డాక్యుమెంట్‌లు సుబ్బారావుకు ఇప్పించారు. పైఅంతస్తులో కుమారుడు, కింద అంతస్తులో తండ్రి ఉండేటట్టు ఒప్పదం చేసి పంపారు. సుబ్బారావు రెండు నెలలు కుమార్తె వద్దే ఉండి 20 రోజుల నుంచి ఒప్పదం ప్రకారం తనకు కేటాయించిన కింది పోర్షన్‌లో నివాసం ఉంటున్నాడు. అప్పటి నుంచి శోభన్ బాబు మద్యం తాగి వచ్చి తండ్రిని దుర్భాషలాడ సాగాడు. శుక్రవారం మరో మిత్రుడితో కలిసి మద్యం తాగి వచ్చి సుబ్బారావును కొట్టడంతో పాటు డాక్యుమెంట్ల కోసం బీరువా పగుల కొట్టేందుకు విఫలయత్నం చేశాడు.దెబ్బలకు తాళలేక సుబ్బారావు చేతి సంచిలో కొన్ని బట్టలు సర్దుకుని కన్నీరు మున్నీరవుతూ అరండల్‌పేట పోలీస్‌స్టేషన్‌కు పరుగులు తీశాడు. తనకు ప్రాణ హాని ఉందని కుమారుడి నుంచి రక్షణ కల్పించాలని పోలీసు అధికారులను వేడుకున్నాడు.

నేడు ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ అమలుపై సమావేశం

నెహ్రూనగర్(గుంటూరు): దళిత గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం రూపొందించిన ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం అమలుపై చర్చించి, కార్యాచరణ రూపొందించేందుకు శనివారం బ్రాడీపేటలోని మహిమ గార్డెన్స్‌లో రాష్ట్ర స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు దళిత బహుజన రిసోర్స్ సెంటర్(డీబీఆర్‌సీ) రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో చట్టం అమలులోకి వచ్చిన మూడు సంవత్సరాల్లో జరిగిన బడ్జెట్ కేటాయింపులు, చేసిన ఖర్చులపై రూపొందించిన అధ్యయన నివేదికను విడుదల చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి నక్కా ఆనందబాబు హాజరవుతారని తెలిపారు.

'నల్లబజారు'లో రేషన్ బియ్యం

రాజధాని జిల్లాల్లో ప్రజాపంపిణీ వ్యవస్థ అక్రమాల నెలవుగా మారింది. 'అధికార' మాఫియా పేదల కడుపుగొట్టి నల్లదారిలో రేషన్ బియ్యం అమ్మి సొమ్ము చేసుకుంటోంది. అవినీతికి చెక్ పెట్టేందుకు ఈ పోస్ విధానం అమలు చేస్తున్నట్లు అధికార యంత్రాంగం, రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెబుతున్నప్పటికీ క్షేత్ర స్థాయిలో మాత్రం అక్రమాలే చోటు చేసుకుంటున్నాయి. రేషన్ డీలర్లు, అధికార పార్టీ నేతలు విసిరేసే మామూళ్ల మత్తులో యంత్రాంగం మునిగి అక్రమాలకు గేట్లు తెరిచింది.

– సాక్షి అమరావతిబ్యూరో



ఉయ్యూరులో పట్టుబడిన రేషన్ బియ్యం (ఫైల్)

- అధికార పార్టీ నేతల కనుసన్నల్లో అక్రమ రవాణా
- రీసైక్లింగ్ చేసి ఇతర రాష్ట్రాల మార్కెట్‌కు తరలింపు
- ఈ–పోస్ విధానం అమలైనా ప్రయోజనం శూన్యం
- మామూళ్లతో అధికారుల కళ్లకు గంతలు

కృష్ణా జిల్లాలో 2261 రేషన్ దుకాణాలు ఉండగా ఆయా దుకాణాల్లో 11,76,868 తెల్లకార్డులు, 65,655 ఏఏవై కార్డులు, 412 అన్నపూర్ణ కార్డులు, 1,63,691 గులాబీ కార్డులు ఉన్నాయి. బీపీఎల్ పరిధిలో ఉండే తెల్లకార్డుదారుకు నెలకు 18,500 మెట్రిక్ టన్నుల బియ్యం సరఫరా అవుతోంది. గుంటూరు జిల్లాలో 2,747 చౌక దుకాణాలు ఉన్నాయి. 14.25 లక్షల తెల్లకార్డులు ఉన్నాయి. నెలనెలా 22,300 మెట్రిక్ టన్నుల మేర బియ్యం పంపిణీ అవుతోంది. రెండు జిల్లాలకు సంబంధించి ప్రభుత్వం రాయితీ ద్వారా రూ.8.5 కోట్లు వెచ్చిస్తోంది. ఆహార భద్రత చట్టం అమలులోకి రావడంతో ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యం కిలోకు రూ.1 చొప్పున అందుతోంది.

రీసైక్లింగ్ చేసి నల్లబజారుకు..

రాజధాని ప్రాంతంలో అధికార పార్టీ నేతల కనుసన్నల్లో బియ్యం మాఫియా కొన్నేళ్ల నుంచి రెచ్చిపోతోంది. రేషన్ డీలర్లతో పాటు ఎం.ఎల్.ఎస్ పాయింట్ల వద్ద అధికారులతో సన్నిహిత సంబంధాలు నెరపి తేలిగ్గా బియ్యం తరలిస్తోంది. ప్రభుత్వాలు పంపిణీకి ఆధార్ అనుసంధానం చేసి ఈ–పోస్ విధానం అమలులోకి తెచ్చినా అక్రమాలకు అడ్డుకట్ట పడటం లేదు. తెల్లకార్డుదారుల్లో 30శాతం ఇతర ప్రాంతాలకు వెళ్లడం మరికొందరు రేషన్ బియ్యం తీసుకొనేందుకు ఆసక్తి కరపరచడం లేదు. వారి వద్దే డీలర్లు కిలో బియ్యాన్ని రూ.9 చొప్పున కొనుగోలు చేసి మాఫియాకు ఎక్కువ డబ్బుకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అదే బియ్యం రీసైక్లింగ్‌కు వెళ్లి మార్కెట్‌లో కిలో రూ.50 వరకు పలకడం గమనార్హం.

అక్రమాలు ఇవిగో..

- జగ్గయ్యపేట పట్టణంలో అధికార పార్టీకి చెందిన కొందరు వ్యక్తులు కొన్ని రోజులుగా రేషన్ బియ్యాన్ని సేకరిస్తున్నారు. రహస్య ప్రాంతాల్లో బియ్యాన్ని దాచి అర్ధరాత్రి తెలంగాణకు మళ్లిస్తున్నారని విశ్వసనీయ సమాచారం. స్థానికంగా కీలక అధికార పార్టీ ప్రజాప్రతినిధి సోదరుడే ఈ అక్రమ దందా నడిపిస్తున్నట్లు తెలిసింది. ఆటోల్లో బలుసుపాడు రోడ్ త్రిపురవరం క్రాస్‌రోడ్ వద్ద ఉన్న ఫ్యాక్టరీ వెనుక వైపు స్థలంలో ఇటీవల రూ.10 లక్షల విలువైన బియ్యం బస్తాలు ఉంచారని స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చినా చర్యలు శూన్యం.
- ఉయ్యూరు పట్టణంలో రెండు రోజుల క్రితం 13.86 క్వింటాళ్ల బియ్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. స్థానికంగా బియ్యం మాఫియాకు చెందిన ఓ చోటా నేత ఇంట్లో అధికారులు తనిఖీ చేస్తే రూ.10 లక్షల విలువ చేసే బియ్యం పట్టుబడటం గమనార్హం.
- గండిగుంట రైస్‌మిల్లులో రెవెన్యూ అధికారులు రెండు నెలల క్రితం తనిఖీలు నిర్వహించి 39 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నారు.
- మూడు నెలల క్రితం ఉయ్యూరు నుంచి బియ్యం లోడుతో వాహనం వెళ్తుందని స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు కంకిపాడు మండలం చలివేంద్రపాలెం వద్ద రెవెన్యూ అధికారులు గుర్తించారు. బియ్యానికి బిల్లులు లేవని తేల్చారు. రేషన్ బియ్యం కాదని నిర్ధరించారు.

గతంలో..

గుడివాడలో గతంలో పౌర సరఫరాలశాఖ అధికారులు రెండు రైసుమిల్లుల్లో దాడులు చేసి రూ.17 లక్షల విలువైన బియ్యం స్వాధీనం చేసుకున్నారు. గుడివాడలోని ఆంధ్ర నలంద మున్సిపల్ హైస్కూల్ ఎదురుగా ఉన్న రైస్‌మిల్లులో దాడులు చేస్తే రూ.4 లక్షల విలువైన బియ్యం దొరికాయి.

- గంపలగూడెం మండలం కొణిజర్లలో రెవెన్యూ అధికారులు దాడులు చేసి లక్షల విలువైన బియ్యం స్వాధీనం చేసుకున్నారు.
- గుంటూరు జిల్లాలో నరసరావుపేట , చిలకలూరిపేట, సత్తెనపల్లి ప్రాంతాల నుంచి రేషన్ బియ్యం భారీగా తరలుతోంది. కృష్ణాజిల్లాలో కైకలూరు నుంచి గోదావరి జిల్లాలకు , తిరువూరు, జగ్గయ్యపేట నుంచి తెలంగాణ వైపు బియ్యం వెళ్తోంది.



జ్యోతి వెలిగించి క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న రమణారావు, భూపాల్‌రెడ్డి, విజ్ఞాన్ రత్తయ్య



మహోత్సవ్‌లో కబడ్డీ హంగామా..

అట్టహాసంగా విజ్ఞాన్ మహోత్సవ్ ప్రారంభం

చేబ్రోలు: మండలంలోని వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో శుక్రవారం ఘనంగా 'విజ్ఞాన్ మహోత్సవ్– 2018' ప్రారంభమైంది. రెండు రోజుల పాటు జరిగే ఈ సంబరంలో తొలిరోజు వాలీబాల్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు అరికపూడి రమణరావు, విజ్ఞాన్ అధినేత రత్తయ్య, వర్సిటీ వైస్ చైర్మన్ శ్రీకృష్ణదేవరాయలు, వీసీ ఎం.వైఎ.స్.ప్రసాద్, విజయవాడ ఆదాయపన్ను శాఖ ప్రధాన కమిషనర్ ఎం.భూపాల్‌రెడ్డి, కన్వీనర్ విధు కాంప్రుత్, ఆయా విభాగాల డీన్లు, మాట్లాడారు. క్రీడాజ్యోతిని వెలిగించారు. విద్యార్థులు అతిథులకు గౌరవ వందనమిచ్చారు. కళాశాల మైదానంలో కవాతు నిర్వహించారు. వేడుకలకు దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి 2 వేల మంది విద్యార్థులు తరలివచ్చారు. పలు క్రీడాంశాల్లో పాల్గొన్నారు. శనివారం జరిగే మహోత్సవ్ ముగింపు కార్యక్రమానికి ఒలంపిక్ పతక విజేత కరణం మల్లీశ్వరి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు.

పరిశోధనలు కొనసాగితేనే అభివృద్ధి

డీఆర్డీవో విశ్రాంత శాస్త్రవేత్త లక్ష్మీనారాయణ



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ప్రొఫెసర్ జేమ్స్‌కర్నాడ్

తాడేపల్లి రూరల్: భారత్‌లో పరిశోధనల పరంపర కొనసాగితే భవిష్యత్తులో టెక్నాలజీ పరంగా భారత్ అగ్రస్థానంలో ఉంటుందని, అభివృద్ధి సాధ్యమవుతుందని డీఆర్డీవో విశ్రాంతి శాస్త్రవేత్త డాక్టర్ ఎం.లక్ష్మీనారాయణ అన్నారు. మండల పరిధిలోని కోనేరు లక్ష్మయ్య డీమ్డ్ టూ బీ యూనివర్సిటీలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం ఐఈఈఈ అనే సంస్థతో కలిసి 'సిగ్నల్ ప్రొసెసింగ్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ సిస్టం' అనే అంశంపై శుక్రవారం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. వర్సిటీ వైస్‌ఛాన్సలర్ డాక్టర్ ఎల్.ఎస్.ఎస్.రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అధ్యాపక పరిశోధకులను, సంస్థల డైరెక్టర్లను ఒకే వేదికపైకి తీసుకురావాలని పేర్కొన్నారు. గురువారం, శుక్రవారాల్లో జరిగిన ఈ సమావేశాల్లో అంతర్జాతీయ స్థాయి నుంచి దేశవిదేశాల నుంచి 216 మంది పరిశోధకులు పత్రాలు సమర్పించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా యూనివర్సిటి ఆఫ్ నార్త్ కోర్గోనియా ప్రొఫెసర్ డాక్టర్ జేమ్స్‌కర్నాడ్ 'ఎంబెడెడ్ సిస్టమ్స్', 'టెక్సాస్ ఇన్స్టుమెంట్స్' అనే అంశాలపై విద్యార్థులతో పరిశోధనలు చేయించారు. 220 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం సమావేశం విజయవంతం అయ్యేందుకు సహకరించిన వారిందరికీ నిర్వాహకులు అభినందనలు తెలిపారు.

నాన్నా చెప్పవా

బుల్లెట్ ప్రూఫ్ రహస్యం ఏమిటి?



బుల్లెట్ ప్రూఫ్ గుండా బుల్లెట్ దూసుకుపోకుండా ఒక రకమైన ప్లాస్టిక్ నిరోధిస్తుంది. దానిని లామినేట్ అంటారు. మొదట గాజు, ఆ తరువాత ప్లాస్టిక్, మళ్ళీ గాజు ఇలా బుల్లెట్ ప్రూఫ్ అమరిక ఉంటుంది. ఇది మామూలు అద్దం కంటే మందంగా ఉంటుంది. ఇందులో మధ్యలో వాడే లామినేట్ ప్లాస్టిక్ పాలీ కార్బనేట్ పదార్థం. ఇది చాలా దృఢమైనదే కాక పారదర్శకంగానూ ఉంటుంది. కవచం వంటి ఈ బుల్లెట్ ప్రూఫ్ గుండా బుల్లెట్ (తూటా) దూసుకు రాలేదు. మొదటి పొర అయిన గాజు లోంచి చొచ్చుకుపోయినా ఆ తర్వాత పొర అయిన పాలీ కార్బనేట్ లామినేట్ బుల్లెట్‌కు గల దూసుకుపోయే శక్తిని అడ్డుకుంటుంది. దీంతో బుల్లెట్ లోనికి చొచ్చుకు పోలేదు.

గాలితో పని లేని జీవులున్నాయా?



ఉన్నాయనే అంటున్నారు పరిశోధకులు. మధ్యధరా సముద్ర గర్భంలో ఏ మాత్రమూ ప్రాణ వాయువు జాడ లేని ప్రాంతంలో కొత్త జీవరాశిని పరిశోధకులు కనుగొన్నట్టు సైన్సు డైలీ ప్రకటించింది. చుట్టూ విషపూరిత సల్ఫైడ్‌లు కలిగిన వాతావరణంలో సముద్రగర్భంలో ఉన్న ఆ జీవులను లోరిసీఫెరా వర్గంలో చేర్చారు. ఈ జీవుల్లో జీవక్రియలు బాగానే సాగుతున్నాయని, అంతే కాకుండా ఏ మాత్రమూ ప్రాణ వాయువు లేని ప్రాంతంలో పునరుత్పత్తి ప్రక్రియ కూడా ఈ జీవుల్లో సజావుగా సాగుతోందని గుర్తించారు. ప్రస్తుతం వీటిపై పరిశోధన కొనసాగుతోంది.


రంగులు వేయండి







పైన ఉన్న వింత మనిషి కింద ఉన్న పండు దగ్గరికి రావాలి. దారి చూపండి.




పైన కొన్ని బాక్సులు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లిష్ పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ప్రయత్నించి చూద్దాం!

పూరించండి

పూరించండి – జవాబు

Vampire Bat




పైన ఉన్న రెండు బొమ్మల మధ్య 15 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

కింది పజిల్‌లో పక్కన ఉన్న బొమ్మల పేర్లు అడ్డం, నిలువులుగా ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

toy	b	o	a	t	p	p
boat	x	y	b	c	e	o
star	f	s	e	m	a	t
potty	s	t	a	o	c	t
peach	y	a	c	s	h	y
beach	p	r	h	y	o	t

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



ముక్తి మార్గం



అధ్యాత్మికత గురించి ప్రసంగిస్తున్న గాయత్రీ పరివార్

మంగళగిరి రూరల్: అఖిల విశ్వగాయత్రీ పరివార్ అధ్వర్యంలో ఆశ్వమేధ గాయత్రీ మహాయజ్ఞం శుక్రవారం మంగళగిరి పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో వైభవంగా ప్రారంభమైంది. అనంతరం రెండు వేల మందికిపైగా భక్తులు కలశాలతో కల్యాణ మండపం నుంచి గాలిగోపురం, గౌతమ బుద్ధరోడ్ మీదుగా ఎన్ఆర్ఐ కళాశాల ప్రాంగణం వరకు మంగళ శోభ యాత్ర నిర్వహించారు. అఖిల విశ్వగాయత్రీ పరివార్ హరిద్వార్ బృందంచే నిర్వహించిన కోలాటం, భజనలు ఆకట్టుకున్నాయి. శ్రీరామశర్మ పండితుల మీద ఏర్పాటు చేసిన ప్రదర్శనశాల ఆకట్టుకుంది.


భక్తి శ్రద్ధలతో అధ్యాత్మికతను వింటున్న భక్తులు

జన్మభూమి సభలో ఎమ్మెల్యేపై దాడికి యత్నం

ప్రతిపక్ష ఎమ్మెల్యేపై 'దేశం'నేతల అనుచిత పదజాలం

తిరువూరు: కృష్ణాజిల్లా తిరువూరు నియోజకవర్గ కేంద్రంలో శుక్రవారం జరిగిన జన్మభూమి గ్రామసభలో ఎమ్మెల్యే రక్షణనిధిపై తెలుగుదేశం నాయకులు అనుచితంగా ప్రవర్తించడం ఉద్రిక్తతకు దారితీసింది. నగరపంచాయతీ కార్యాలయ ఆవరణలో జరిగిన గ్రామసభలో పలు సమస్యలపై ఎమ్మెల్యే అధికారుల్ని ప్రశ్నిస్తుండగా 'దేశం' కార్యకర్తలు అడుగడుగునా అడ్డు తగిలారు. తాగునీటి సరఫరాలో లోపాలు, నాణ్యత లేని సీసీ రోడ్లు, ప్రణాళిక లేని పక్కా గృహ నిర్మాణ పథకం, విద్యుత్ సరఫరాలో లోపాలను ఎమ్మెల్యే ప్రస్తావిస్తుండగా పలువురు అధికార పార్టీ నాయకులు గందరగోళం సృష్టించారు. ప్రసంగం ముగించుకుని ఎమ్మెల్యే వెళ్లిపోతుండగా, వేదికపై ఉన్న మాజీ ఎమ్మెల్యే స్వామిదాసు, జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ సుధారాణి ఎమ్మెల్యే రక్షణనిధిని ఉద్దేశించి ఆయన స్థానికుడు కాదని, ఆయనకు ఇక్కడి సమస్యలు ప్రస్తావించే అర్హత లేదని, అసెంబ్లీలో మాట్లాడుకోవాలని అనుచిత పదజాలంతో ఎద్దేవా చేశారు. విద్యుత్ సమస్యపై ఎమ్మెల్యేకు అవగాహన లేదని కూడా విమర్శించారు. ఎమ్మెల్యే రక్షణనిధి తాను అడిగిన సమస్యలపై అధికారులు సమాధానం చెప్పకుండా నాయకులు అడ్డుకుంటున్నారని, అప్రజాస్వామిక రీతిలో జన్మభూమి గ్రామసభ నిర్వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ము టీడీపీ నాయకులకు లేదని ఎమ్మెల్యే సవాలు చేశారు. టీడీపీ కార్యకర్తలు, నాయకులు ఎమ్మెల్యేపైకి దూసుకువస్తుండటంతో సీఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీసులు ఇరువర్గాలను సర్దిచెప్పి పంపారు. ఎమ్మెల్యేకి రక్షణగా సిబ్బంది, పార్టీ కార్యకర్తలు, నాయకులు నిలిచారు.


ఎమ్మెల్యే రక్షణనిధిపైకి దూసుకువస్తున్న టీడీపీ కార్యకర్త

గురుకుల పాఠశాల విద్యార్థినుల పరారీ

- పామర్రులో ప్రత్యక్షం
- ఎట్టకేలకు తల్లిదండ్రులకు అప్పగింత
- ప్రిన్సిపాల్ వేధింపులే కారణం

పామర్రు: నిమ్మకూరు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ వేధింపులు తట్టుకోలేక ఇద్దరు బాలికలు పాఠశాల నుంచి తప్పించుకుని పరారైన సంఘటన. పామర్రు ఎస్ఐ పీ రాంబాబు తెలిపిన వివరాలు..మండల పరిధిలోని నిమ్మకూరు గ్రామంలో గల ఏపీ గురుకుల పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న విద్యార్థినిలు గురువారం రాత్రి స్టడీ అవర్సు పూర్తి అయిన తర్వాత తప్పించుకున్నారు. పాఠశాల నుంచి నిమ్మకూరు రోడ్డు వద్దకు చేరుకుని అక్కడి నుంచి ఆటోలో పామర్రు చేరుకున్నారు. పామర్రు నుంచి నడుకుంటూ స్థానిక మూల మలుపుల వద్దకు చేరుకుని ఆటోలను ఆపుతున్నారు. ఇదే సమయంలో విజయవాడ నుంచి వస్తున్న లారీ డ్రైవర్ యార్లగడ్డ పరశురాంకు విద్యార్థినీల ప్రవర్తనపై అనుమానం వచ్చి స్థానిక ఎస్ఐ రాంబాబుకి సమాచారం అందించారు. పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని విద్యార్థినిలను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తీసుకువచ్చారు. అనంతరం వారి వివరాలు సేకరించారు. పిల్లల తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి వారిని స్టేషన్‌కు పిలిపించారు. విద్యార్థినిలకు ఎస్ఐ కౌన్సెలింగ్ ఇచ్చి ఆ తర్వాత సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు.

చర్యలు చేపడతాం

నిర్లక్ష్యంగా వ్యవహరించి బాలికలు బయటకు రావటానికి కారణమైన ప్రిన్సిపల్‌పై విచారణ చేపడతామని ఎస్ఐ చెప్పారు. అసలు విషయాలు తెలుసుకుని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి వారి ఆదేశాల మేరకు తగు చర్యలు చేపడతామన్నారు.

కిడ్నీ మార్పిడికి తప్పుడు ధ్రువపత్రాలు

- మలుపులు తిరుగుతున్న శివనాగేశ్వర రావు కిడ్నీ ఆపరేషన్ వ్యవహారం
- గుంటూరులోనూ తప్పుడు సర్టిఫికెట్ ఇచ్చినట్లు అనుమానాలు


సాక్షి,గుంటూరు,గుంటూరుమెడికల్: నగరంలోని చంద్రమౌళినగర్‌కు చెందిన చిగురుపాటి శివనాగేశ్వరరావు కిడ్నీ మార్పిడి ఆపరేషన్ వ్యవహారంలో తప్పుడు ధ్రువీకరణ పత్రాలు ఇచ్చారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

దేవరాజుగట్టు గోపీతో రెండోసారి...

తొలుత నరసరావుపేటలో కిడ్నీ దాతపై కేసు నమోదవడంతో గుంటూరు అంకమ్మనగర్‌కు చెందిన దేవరాజుగట్టు గోపీ కిడ్నీ దానం చేసేందుకు వచ్చారని వేదాంత ఆస్పత్రి వైద్యులను అక్టోబర్‌లో కలిశారు. అనుమతులు వచ్చాకా డిసెంబర్‌లో నాగేశ్వరరావుకు గుండె బలహీనంగా ఉందని ఆపరేషన్ చేయబోమని వైద్యులు చెప్పారు. దీంతో విజయవాడ ఆయుష్ ఆస్పత్రిలో కిడ్నీ మార్పిడి ఆపరేషన్ చేయించారు.

ఆరు రోజుల్లోనే అనుమతులు...

చిగురుపాటి నాగేశ్వరరావు 25–11–2017న గుంటూరు జీజీహెచ్‌లో దరఖాస్తు చేసుకోగా 1–12–2017న అనుమతులు ఇచ్చారు. కిడ్నీ దాత దేవరాజుగట్టు గోపీ ఇచ్చిన అడ్రస్ ప్రూఫ్‌లో ఆ పేరుతో ఎవరూ లేకపోవటం, ఖాళీ స్థలం ఉండటంతో ఆపరేషన్‌లో ఏదైనా మతలబు జరిగిందేమోననే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అడ్రసులో చూపిన అంకమ్మనగర్ నగరంపాలెం పోలీసుస్టేషన్ పరిధిలో ఉండగా, రోగీ, కిడ్నీ దాత ఇద్దరికీ పట్టాభిపురం పోలీసు స్టేషన్‌లో క్లియరెన్స్ వచ్చింది. కిడ్నీ దాతలుగా వచ్చిన రవి, గోపీ ఫోన్ నంబర్లు చివరి నంబర్ ఒక్కటి మాత్రమే తేడా ఉండడం గమనార్హం. కేవలం ఆరు రోజుల్లోనే జీజీహెచ్ అధికారులు కిడ్నీ మార్పిడి ఆపరేషన్‌కు అనుమతులు జారీ చేయటంపైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.


Address: GUNTUR
Dept: NEPHROLOGY
Consultant: Dr. CHINTA RAMA KRISHNA, M.D.,DM (NEPHR
Dept: NEPHROLOGY
Consultant: Dr. CHINTA RAMA KRISHNA, M.D., DM (NEPHR

కిడ్నీదాతలు బంధువులు, స్నేహితులు కానప్పటికీ ఒకే సీరిస్‌తో చివరి నంబర్లు మాత్రమే తేడా ఉన్న సెల్‌పోన్ నెంబర్లు ఉన్న దృశ్యం

నాణ్యతా ప్రమాణాలతో ముందుకు సాగండి



లబ్బీపేట(విజయవాడతూర్పు): మహానగరంగా విస్తరించిన విజయవాడలో రిలయన్స్ డెవలపర్స్ సంస్థ అధునాతన సదుపాయాలు, అందుబాటు ధరలతో కూడిన వెంచర్లను అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, దేవినేని ఉమామహేశ్వరరావు, కళా వెంకట్రావు అన్నారు. బృందావనకాలనీలోని ఎ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటుచేసిన ప్రాపర్టీ షోలోని రిలయన్స్ డవలపర్స్ స్టాల్‌ను వారు ప్రారంభించారు. రిలయన్స్ డెవలపర్స్ మేనేజింగ్ పార్టనర్ సోమూరి పూర్ణచంద్రరావు, సీఈవో సోమూరి రాజేష్ మాట్లాడుతూ తమ 27 ఏళ్ల అనుభవంతో విజయవాడకు సమీపంలోని ఎనికేపాడులో 1.40 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో కమర్షియల్, రెసిడెన్షియల్ బ్లాకులను 8 అంతస్తుల్లో నిర్మిస్తున్నట్లు తెలిపారు. నాణ్యాత ప్రమాణాలతో నిర్మాణాలు చేపట్టాలని మంత్రులు సూచించారు.

బాలిక మృతి కేసులో తండ్రి అరెస్టు



అజిత్‌సింగ్‌నగర్ (విజయవాడ సెంట్రల్): పదోతరగతి విద్యార్థిని అల్లు కృష్ణవేణి కేసులో నిందితుడిగా ఆమె తండ్రి రమణను శుక్రవారం పాయకా పురం పోలీసులు అరెస్టు చేశారు. సీఐ సాహేరాబేగం తెలిపిన వివరాలు.. రాజీవ్‌నగర్ ప్రాంతా నికి చెందిన అల్లు రమణ (38) ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇతనికి ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. రాజీవ్ గాంధీ నగరపాలకసంస్థ పాఠశాలలో కుమార్తె పదో తరగతి చదివేది. కొంతకాలంగా సరిగా చదవక, టీవీ చూడటం, ఫోన్లు మాట్లాడుతుండడంతో తండ్రి గద్దించాడు. ఆమె ప్రవర్తనలో మార్పు రాలేదు. గత నెల 29న ఫోన్ మాట్లాడుతూ తండ్రికి కనిపించింది. క్షణికావేశానికి లోనైన రమణ కూతురిని కొట్టాడు. మధ్యాహ్నం పూటుగా మద్యం తాగి వచ్చి ఫోన్లో ఎవ్వరితో మాట్లాడావో చెప్పాలంటూ చితకబాదాడు. ఈ క్రమంలో తల్లి అడ్డుకోగా ఆమెను కూడా బలంగా కొట్టడటంతో ఆమె స్పృహ తప్పి పడిపోయింది. తరువాత కృష్ణవేణిని చీరతో గొంతు నులిమి ఎవ్వరో చెప్పాలంటూ గట్టిగా ప్రశ్నించాడు. ఈ క్రమంలో ఆమె ప్రాణాలు కోల్పోయింది. కూతురి మృతదేహాన్ని బీరువా పక్కన ఉంచి ఏమీ తెలియనట్లు నిద్రపోయాడు. తల్లి లేచి చూడగా కూతురు చనిపోయిందని భర్తను లేపి చెప్పగా ఈ విషయం బయటకు పొక్కకుండా అంత్యక్రియలు నిర్వహించడానికి ప్రయత్నించారు. కృష్ణవేణి మృతిపై అనుమానం వచ్చిన స్థానికులు నున్న ఎస్సై కేవై దాస్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన ఘటనాస్థలానికి చేరుకుని బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. విచారణ చేపట్టిన పోలీసులు దర్యాప్తులో తండ్రే హంతకుడని నిర్ధారించారు.

ప్రకృతి సాగుతో సిరుల పంట

మన పూర్వీకులు ప్రకృతి సిద్ధమైన ఆహారాన్ని తీసుకున్నారు. పరిణామ క్రమంలో మార్పులు చోటుచేసుకున్నాయి. జనాభా పెరుగుదలకు అనుగుణంగా ఆహార ఉత్పత్తులు పెంచాల్సి వచ్చింది. దీంతో రసాయనిక ఎరువులు వినియోగం తప్పనిసరి అయింది. ఆధునిక విధానంతో మనిషి మనుగడకు ప్రమాదంగా పరిణమిచింది. మళ్లీ ప్రకృతి వ్యవసాయాన్ని ఆశ్రయిస్తున్నాడు. అనేక మంది ఔత్సహిక రైతులు సేంద్రియ సాగు చేసి సిరులు పండిస్తున్నారు. ఆ కోవకే చెందిన రైతు సాంబిరెడ్డి..



విరగ కాసిన బత్తాయి



చెట్లకు కషాయం స్ప్రే చేస్తున్న కూలీలు



ఏపుగా పెరుగుతున్న బత్తాయి చెట్లు

చాట్రాయి(నూజివీడు): కష్టాలు వచ్చిన రైతు నేల తల్లిని వదలాడు. ప్రస్తుతం వ్యవసాయంలో రసాయనిక ఎరువుల వినియోగం పెరిగింది. దిగుబడులతో పాటు ఖర్చు పెరిగింది. లాభాలు రాకపోగా భూసారం తగ్గిపోతోంది. ఈ నేపథ్యంలో గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన రైతు పొట్టపల్లి సాంబిరెడ్డి సేంద్రియ వ్యవసాయానికి శ్రీకారం చుట్టారు.

సాగు కోసం మండలంలోని చాట్రాయిలో నాలుగేళ్ల కిందట 17 ఎకరాల బత్తాయి తోట కొనుగోలు చేశాడు. మొత్తం పొలంలో బత్తాయి చెట్లు, 50 మామిడి చెట్లు, సపోట 7, జామ 10, కమలా 10, స్టార్ ఫ్రూట్స్, వాటర్ ఆపిల్ చెట్లు ఉన్నాయి.

ఎరువు తయారీ ఇలా..

ఆవుల ద్వారా సేకరించే మూత్రం, పేడ, 4 కిలోల బెల్లం, 4 కిలోల శనగ పిండి, 5 కిలోల పుట్టమట్టి 5 కిలోల వేప ఆకు కషాయం, 10 తుప్పు పట్టిన ఇనుప ముక్కలను 200 లీటర్ల నీటిలో వారం రోజులు ఊరబెట్టిన జీవామృతాన్ని తయారు చేస్తున్నాడు. తరువాత డ్రిప్ ద్వారా చెట్లకు అందిస్తున్నాడు. తోట దుక్కి దున్నే అవసరం లేదని రైతు చెబుతున్నారు. చెట్ల కింత గడ్డిని పశువులు తింటూ వేస్తున్న మూత్రం, పేడతో నేల సారవంతం అవుతూ చెట్లు ఏపుగా పెరుగుతున్నాయి. దోమ పోటు, బూజు తెగులు, ఆకు ముడత లాంటి తెగుళ్ల నివారణకు 175 లీటర్ల నీటిలో 20 లీటర్ల ఆవు మూత్రం, వేప ఆకు కషాయం, పసుపు, ఇనుప తుప్పతో నెలకు ఒక సారి స్ప్రే చేయిస్తూ తెగుళ్లు రాకుండా జాగ్రత్త పడుతున్నాడు. పిందె కట్టు నిలవడానికి ఆవు మూత్రం, వేప నూనె, పుట్టమట్టి, తీపి గుమ్మడి రసంతో నీటిలో కలిపి 15 రోజులకు ఒక సారి పిచికారీ చేస్తున్నారు. ఈ విధగా నేలపై రసాయనిక అవశేషాల్లేని పంటలను పండిస్తూ అధిక నికర ఆదాయం పొందుతున్నాడు.

పెరిగిన దిగుబడులు, ఆదాయం



ప్రకృతి వ్యవవసాయంతో ఎకరానికి మొదటి ఏడాది 60 టన్నులు రాగా రెండో ఏడాది 85 టన్నులు దిగుబడులు పెరిగాయి. సంవత్సరానికి రెండు పంటలపై రూ.16 లక్షల ఆదాయం వస్తున్నట్లు రైతు చెబుతున్నాడు. ప్రకృతి వ్యవసాయంతో సాగు ఖర్చులు తగ్గాయి. ఆదాయం పెరిగింది. రసాయనిక అవశేషాల్లేని పంటలు పండిస్తున్నా. రైతు ఆనందంగా ఉండాలంటే ప్రకృతి వ్యవసాయం చేయాలి.

–పొట్లపల్లి సాంబిరెడ్డి,
ప్రకృతి వ్యవపాయ రైతు,
చాట్రాయి

8న రంగుల మహోత్సవం

పకడ్బందీ ఏర్పాట్లు : తహసీల్దార్ నాగేశ్వరరావు



మాట్లాడుతున్న తహసీల్దార్ నాగేశ్వరరావు

పెనుగంచిప్రోలు(జగ్గయ్యపేట): శ్రీతిరుపతమ్మ అమ్మవారి రంగుల మహోత్సవం, కల్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని తహసీల్దార్ కె.నాగేశ్వరరావు కోరారు. ఈనెల 8న నిర్వహించనున్న అమ్మవారి రంగుల మహోత్సవానికి సంబంధించి శుక్రవారం ఆలయ ఆవరణలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్ల వెంకటనారాయణ మాట్లాడుతూ జనవరి 8న అమ్మవారితో పాటు పరివార సహదేవతలు 11 విగ్రహాలను రంగుల మండపం వద్దకు సాయంత్రం 3 గంటలకు చేరుస్తారన్నారు. అక్కడి నుంచి రాత్రి 8 గంటల తరువాత 11 ఎడ్లబండ్లపై దేవతామూర్తుల విగ్రహాలను ఉంచి మక్కపేట, చిలకల్లు మీదుగా 9వ తేదీ ఉదయం 6 గంటలకు జగ్గయ్యపేటలోని రంగుల మండపానికి చేర్చటం జరుగుతుందన్నారు. రంగుల అనంతరం 29న విగ్రహాలు జగ్గయ్యపేట నుంచి బయలుదేరి చిల్లకల్లు, భీమవరం, లింగగూడెం మీదుగా పల్లకీల్లో 31 రాత్రికి పెనుగంచిప్రోలు చేరుకుంటాయన్నారు. రాత్రికి రథంపై ఊరేగింపుతో ఉదయానికి ఆలయానికి చేరుతాయన్నారు. ఫిబ్రవరి ఒకటిన దీక్షా స్వాముల ఇరుముడి సమర్పణ, రాత్రికి అమ్మవారి కల్యాణం ఉంటుందన్నారు. సమావేశానికి నందిగామ సీఐ కె.జయకుమార్, వైద్యాధికారి అనిల్‌కుమార్, ఎక్సైజ్ సీఐ సాయి స్వరూప్, ఎంపీడీఓ వై.శ్రీనివాసరెడ్డి, ఆలయ ఏఈఓ మేడా గోపాలరావు, డీఈ రమ, ఏఈ రాజు, ఆర్‌అండ్‌బీ డీఈ సత్యనారాయణ, ఎస్ఐ అవినాష్, విద్యుత్, పీఆర్ ఏఈలు యలమంద, రామాంజనేయులు హాజరయ్యారు.

నాయీ బ్రాహ్మణులు ఐక్యంగా పోరాడాలి

సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యానాదయ్య



మాట్లాడుతున్న సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యానాదయ్య

ఉయ్యూరు:ఐక్యంగా పోరాడి హక్కులు సాధించుకుందామని నాయీబ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.యానాదయ్య అన్నారు. స్థానిక ఆర్యవైశ్య ప్రార్థన మందిరంలో సంఘం సమావేశం శుక్రవారం నిర్వహించారు. యానా దయ్య మాట్లాడుతూ ప్రభుత్వం నాయీబ్రాహ్మణ సంక్షేమ విషయంలో నిర్లక్ష్యం కనబరుస్తుందన్నారు. ఉన్నత సామాజిక వర్గాన్ని బీసీల్లో చేరుస్తూ తీర్మానం చేసి, ఆ కార్పొరేషన్‌కు రూ.వేల కోట్లు కేటాయించడం దారుణమన్నారు. బెదిరిస్తే సంక్షేమానికి పెద్ద పీట వేస్తారా అని ప్రశ్నించారు. నాయీబ్రాహ్మణ జాతిని తాకట్టుపెట్టి పదవులు పొందే వారితో ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. సభలో సంఘం జిల్లా అధ్యక్షుడు కృత్తివెంటి రామారావు, ప్రతినిధులు రావులకొల్లు మల్లేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, పొదిలి సత్యనారాయణ, కస్తూరి, దొండపాటి కృష్ణారావు, వణుకూరు సురేష్, ప్రాకర్ల ఆంజనేయులు, మంచికంటి నాగేశ్వరరావు, కృత్తివెంటి రామకృష్ణ, గాలీబు, రంగారావు పాల్గొన్నారు.

13 నుంచి సంప్రదాయ పడవల పండుగ

నాగాయలంకలో చురుగ్గా ఏర్పాట్లు





సిద్ధంగా ఉన్న సంప్రదాయ పడవలు (ఇన్‌సెట్) ప్రారంభానికి గుర్తుగా ఎగురవేసిన భారీ బెలూన్

నాగాయలంక(అవనిగడ్డ): రాష్ట్ర పర్యాటకశాఖ, స్వచ్ఛ నాగాయలంక సొసైటీ, పంచాయతీ గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో13, 14వ తేదీల్లో దివిసీమ సంప్రదాయ పడవల పోటీలు, సంక్రాంతి సంబరాలు నిర్వహించనున్నట్లు నిర్వాహక కమిటీ ప్రతినిధులు శుక్రవారం తెలిపారు. శ్రీరామపాదక్షేత్రం, నవలంక దీవిలో చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. పోటీలకు అవసరమైన పడవలను సిద్ధం చేశామన్నారు. నాగాయలంక, అవనిగడ్డ సెంటర్లలో సంబరాలను చాటే భారీ బెలూన్‌లను ఎగురవేసినట్లు వివరించారు. కోలపడవల పోటీలో విజేతలకు వరుసగా రూ.25,15,10వేలు చొప్పున బహుమతులు, పాల్గొన్న ప్రతి పడవకు రూ.4 వేలు చొప్పున ప్రోత్సాహక బహుమతి అందించనున్నట్లు పేర్కొన్నారు. మెద్దుడు పడవల పోటీ(భార్యాభర్తలుంటారు) విజేతలకు వరసగా రూ.10,6,3వేలు పాల్గొన్న ప్రతి పడవకు రూ.వెయ్యి ప్రోత్సాహక బహుమతి ఇవ్వనున్నారు. డ్రాగన్ పడవల పోటీలో విజేతలకు వరుసగా రూ.25,15,10వేలు చొప్పున బహుమతులు, పోటీలో పాల్గొన్న ప్రతి పడవకు రూ.4,500 వేలు చొప్పున ప్రోత్సాహక బహుమతి ప్రకటించారు. వివరాలకు 9949553943, 9912745774 సంప్రదించాలని కోరారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా మహిళల కోసం భోగి మంటలు, ముగ్గుల పోటీ, టగ్ ఆఫ్‌వార్, లెమెన్ అండ్ స్పూన్ క్రీడలు, పిల్లలకు భోగి పళ్ళ వేడుక, సంప్రదాయక వేషధారణలు నిర్వహించనున్నారు.

సాంకేతిక విప్లవంపై దృష్టి సారించాలి

ఇస్రో డైరెక్టర్ వెంకటరామన్



మాట్లాడుతున్న ఇస్రో డైరెక్టర్ వెంకటరామన్

కానూరు (పెనమలూరు): డిజిటల్ ప్రపంచంలో వచ్చిన సాంకేతిక విప్లవం పై విద్యార్థులు ప్రత్యేక దృష్టి సారించాలని ఇస్రో స్పేస్ డిపార్టుమెంట్ గ్రూప్ డైరెక్టర్ ఎస్.వెంకటరామన్ అన్నారు. కానూరు వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీలో శుక్రవారం కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో క్రిస్టో కరెన్సీస్– బ్లాక్ చైన్ టెక్నాలజీ అనే అంశంపై నిర్వహించిన సదస్సులో పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు ఎప్పటికప్పుడు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై దృష్టి పెట్టాలని సూచించారు. చైనా, భారత దేశాల్లో బిజినెస్, ఐటీ రంగాల్లో బిట్కాయిన్ విక్రయాలు ఎక్కువగా ఉన్నాయని వివరించారు. 2009లో మొదలైన ఈ టెక్నాలజీ నేడు చాలా ప్రభావంగా ఉందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఏవీ రత్నప్రసాద్, కంప్యూటర్ సైన్ విభాగాధిపతి డాక్టర్ వి.శ్రీనివాసరావు, కో ఆర్డినేటర్లు ప్రవీణ్‌కుమార్, రమేష్‌కుమార్ పాల్గొన్నారు.

ముందే వచ్చిన పండుగ

లబ్బీపేట (విజయవాడతూర్పు): ‘సాక్షి’ పండుగ సంబరాలు ఉత్సాహపూరిత వాతావరణంలో కొనసాగుతున్నాయి. 15 రోజుల పాటు జరిగే సంబరాల్లో పదమూడో డ్రా శుక్రవారం ఎంజీ రోడ్డులోని కళానికేతన్ షోరూమ్‌లో జరిగింది. 12వ డ్రా బంపర్ బహుమతి విజేత పి.వెంకట సురేష్ డ్రా తీసి విజేతను ప్రకటించారు. సోనోవిజన్ కస్టమర్ ఎం.సాయిలక్ష్మి విజేతగా నిలిచి రూ.లక్ష బహుమతిని గెలుచుకున్నారు. అనంతరం షోరూమ్ మేనేజర్ దేవేంద్ర డ్రా తీసి మొదటి కన్సొలేషన్ బహుమతి విజేతను ఎంపిక చేయగా, పలువురు కస్టమర్‌లు డ్రా తీసి మరో నాలుగు కన్సొలేషన్ బహుమతులకు విజేతలను ఎంపికచేశారు. పారదర్శకంగా, ఆద్యంతం ఉత్సాహపూరితంగా నిర్వహిస్తున్న డ్రా పట్ల కస్టమర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో ‘సాక్షి’ యాడ్స్ మేనేజర్‌లు జేఎస్ ప్రసాద్, ఎం.రవీంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు. డిసెంబరు 23న ప్రారంభమైన ‘సాక్షి’ పండుగ సంబరాలు ఈనెల 6వ తేదీ వరకూ కొనసాగుతాయి.

- ఆనందం వ్యక్తంచేస్తున్న ‘సాక్షి’ పండుగ సంబరాల విజేతలు
- పదమూడో డ్రా విజేత సోనోవిజన్ కస్టమర్
- డ్రా తీసి విజేతను ఎంపిక చేసిన పన్నెండో డ్రా విజేత
- బందరు రోడ్డులోని కళానికేతన్‌లో నిర్వహణ
- ప్రధాన స్పాన్సర్ సోనోవిజన్


13వ డ్రా తీస్తున్న 12వ డ్రా విజేత పి.వెంకటసురేష్

పదమూడో డ్రా విజేతలు

పదమూడో డ్రాలో బంపర్ బహుమతి రూ.లక్షను సోనోవిజన్ కస్టమర్ ఎం.సాయిలక్ష్మి గెలుపొందారు. మొదటి కన్సొలేషన్‌ను కళానికేతన్ కస్టమర్ జ్యోతి, రెండో కన్సొలేషన్‌ను రాజారెడ్డి (కళానికేతన్), మూడో కన్సొలేషన్‌ను సోనోవిజన్ కస్టమర్ ఎంఎన్ ఫణికుమార్, నాల్గో కన్సొలేషన్‌ను బిగ్‌సీ కస్టమర్ డి.రాజేష్, ఐదో కన్సొలేషన్‌ను వరుణ్ మోటార్స్ కస్టమర్ పి.పావని గెలుపొందారు.

స్పాన్సర్లు వీరే..

‘సాక్షి’ పండుగ సంబరాల్లో ప్రధాన స్పాన్సర్‌గా సోనోవిజన్ వ్యవహరిస్తుండగా, సపోర్టెడ్ బైగా కళానికేతన్, పవర్డ్ బైగా బిగ్‌సీ మొబైల్స్ వారు వ్యవహరిస్తున్నారు. కో–స్పాన్సర్లుగా రాధామాధవ్ టయోటా, ధారాస్, రాపోర్టు షూ కంపెనీ, మారుతీ సుజికీకి చెందిన మిత్రా ఆటో ఏజెన్సీస్, వరుణ్ మోటార్స్, సంతోష్ మోటార్స్ వ్యవహరిస్తున్నారు. గిఫ్ట్ స్పాన్సర్లుగా ట్విల్స్, దుర్గా మెగా ఫర్నిచర్ మార్ట్, నిత్యం వంటనూనెలు, సెల్‌కాన్ మొబైల్స్, వైట్‌హౌస్ ఉన్నాయి. కాగా, టీవీ పార్టనర్‌గా ‘సాక్షి’ టీవీ, రేడియో పార్టనర్‌గా రెడియో ఎఫ్‌ఎం వారు వ్యవహరిస్తున్నారు.

ఊహించని బహుమతి పొందా



‘సాక్షి’ పండుగ సంబరాల్లో ఊహించని బహుమతి పొందాను. గుంటూరు జిల్లా రేవేంద్రపాడుకు చెందిన నేను కారును కొనేందుకు మిత్రా ఆటో ఏజెన్సీలో బుక్ చేశాను. ఆ సమయంలో ‘సాక్షి’ పండుగ సంబరాల కూపన్‌లు ఇవ్వగా, ఇవన్నీ మామూలే అనుకున్నా. కానీ, గురువారం గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని ఫోన్‌చేసి రూ.లక్ష గెలుపొందినట్లు చెప్పారు. చాలా సంతోషం వేసింది. మరలా ఈరోజు నేను డ్రా తీసి మరో విజేతను ఎంపిక చేయడం సంతోషంగా ఉంది.

– పి.వెంకట సురేష్, పన్నెండో డ్రా విజేత

కస్టమర్లలో ఉత్సాహాన్ని నింపుతోంది



‘సాక్షి’ పండుగ సంబరాలు కస్టమర్లలో ఉత్సాహాన్ని నింపుతున్నాయి. నగరంలో నాలుగేళ్ల విజయవంతంగా నిర్వహించి, అదే స్ఫూర్తితో ఐదో ఏడాది నిర్వహించడం అభినందనీయం. ఈ సంబరాల్లో మేము భాగస్వాములం కావడం సంతోషంగా ఉంది. ఎలాంటి అనుమానాలకు తావివ్వకుండా కస్టమర్ల సమక్షంలో డ్రా నిర్వహించడం బాగుంది. సామాన్యులు సైతం రూ.లక్ష గెలుచుకుంటున్నారు. ఇలాంటి కార్యక్రమాలు ‘సాక్షి’ మరిన్ని చేపట్టాలి.

– వి.దేవేంద్ర, మేనేజర్, కళానికేతన్

నేడు మచిలీపట్నంలో ‘సాక్షి’ హెల్దీ కిచెన్స్

మచిలీపట్నం టౌన్: ‘సాక్షి’ మీడియా గ్రూపు, ఫ్రీడమ్ రైస్ బ్రాన్ ఆయిల్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక జిల్లాకోర్టు సెంటర్‌లోని గాడల్లి వారి కల్యాణం మండపంలో ‘సాక్షి’ హెల్దీ కిచెన్స్ కార్యక్రమం జరగనుంది. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకూ జరిగే ఈ కార్యక్రమానికి విచ్చేసే మహిళలకు పలు వంటకాల తయారీలో శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే మహిళలు వారి పాస్‌పోర్ట్ ఫొటోతో హాజరుకావాలి. ప్రవేశం ఉచితం.

14 నుంచి నూజివీడులో బాస్కెట్‌బాల్ పోటీలు

నూజివీడు: పట్టణంలోని ధర్మ అప్పారావు కళాశాల ఆవరణలో శ్రీరాజా వెంకటాద్రి అప్పారావు బహదూర్ 42వ మెమోరియల్ మహిళల, పురుషుల బాస్కెట్‌బాల్ టోర్నమెంట్ ఈనెల 14 నుంచి 17వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు నూజివీడు ఆక్రో బాస్కెట్‌బాల్ అసోసియేషన్ చైర్మన్ బొబ్బిలి కొండలరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల స్థాయిలో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్‌లో పోటీలను లీగ్ కం నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తామని వివరించారు. 1976 నుంచి ఏటా బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నామని, ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే జట్లు ఈనెల 9వ తేదీ నాటికి ఈ–మెయిల్ ద్వారా కానీ, మెసేజ్ ద్వారా కానీ తెలియజేయాలని తెలిపారు. ఆటగాళ్లకు భోజన వసతి కల్పిస్తామని, బీఎఫ్‌ఐ నిబంధనల ప్రకారం పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు.

23 నుంచి సబ్‌జోన్, సెంట్రల్ జోన్ ఆటలు

నూజివీడు: జన్మభూమి కారణంగా వాయిదాపడిన 81వ గ్రిగ్ మెమోరియల్ సబ్ జోన్, సెంట్రల్ జోన్ బాలుర ఆటల పోటీలు నిర్వహించే తేదీలు ఖరారైనట్లు పీఈటీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి వాకా నాగరాజు తెలిపారు. ఈ విషయంపై డీఈవో రాజ్యలక్ష్మిని శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేసినట్టు ఆయన వివరించారు. అనంతరం తేదీలు ఖరారు చేశామని వివరించారు. జిల్లాలోని పది బాలుర సబ్‌జోన్‌ల ఆటల పోటీలు ఈనెల 23, 24, 25 తేదీల్లో ఆయా సబ్‌జోన్‌లలో నిర్వహిస్తామన్నారు. బాలుర సెంట్రల్ జోన్ ఆటల పోటీలను కైకలూరులో ప్రభుత్వ హైస్కూల్‌లో ఈ నెల 27 నుంచి 30వ తేదీ వరకు నిర్వహిస్తామని వివరించారు. జిల్లాలోని పీఈటీలు, పీడీలు ఆయా తేదీల్లో నిర్వహించే ఆటల పోటీలకు విద్యార్థులను సంసిద్ధులను చేయాలని సూచించారు.

5 వికెట్ల తేడాతో నెగ్గిన ఛత్తీస్‌గఢ్

విజయవాడ స్పోర్ట్స్: మూలపాడులో ఛత్తీస్‌గఢ్, ఆంధ్ర బ్లూస్ జట్ల మధ్య జరిగిన అండర్–23 వన్డే క్రికెట్ మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో ఛత్తీస్‌గఢ్ గెలుపొందింది. శుక్రవారం జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆంధ్ర బ్లూస్ జట్టు 43.3 ఓవర్లలో 188 పరుగులకు ఆలౌటైంది. జట్టులో యూఎంఎస్ గిరినాథ్ (49), డి.నరేన్‌రెడ్డి (61) రాణించగా, ఛత్తీస్‌గఢ్ బౌలర్ అకాష్ సక్సేనా 36 పరుగులిచ్చి 3 వికెట్లు, ఎండీ ఇర్ఫాన్ 25 పరుగులిచ్చి 3 వికెట్లు, సుభంసింగ్ 23 పరుగులిచ్చి 2 వికెట్లు పడగొట్టారు. బదులుగా ఛత్తీస్‌గఢ్ జట్టు 44.5 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 191 పరుగులు చేసింది. జట్టులో సంజిత్ దేశాయ్ (67), ఎండీ ఇర్ఫాన్ (66) హాఫ్ సెంచరీలతో విజయాన్ని అందించారు. ఆంధ్ర బ్లూస్ బౌలర్లు ఎ.వినయ్‌కుమార్ 31 పరుగులిచ్చి 3 వికెట్లు, పీపీ మనోహర్ 33 పరుగులిచ్చి 2 వికెట్లు తీశారు.

సచివాలయ స్పోర్ట్స్ మీట్ విజేతలకు బహుమతులు

సాక్షి, అమరావతి: సచివాలయం ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన యాన్యువల్ స్పోర్ట్స్ మీట్–2017 విజేతలకు సచివాలయంలో శుక్రవారం ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిచంద్ర, టూరిజం శాఖ కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా బహుమతులు అందజేశారు. క్రికెట్, రన్నింగ్, షటిల్ తదితర పోటీల్లో పురుషులు, మహిళా విజేతలకు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేశారు. సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మురళీకృష్ణ ప్రసంగించారు. ఆలిండియా సివిల్ సర్వీసెస్ స్విమ్మింగ్–2016లో కాంస్య పతకం సాధించిన కె.వెంకట్రావు, సౌత్ ఏషియన్ వెటరన్ టేబుల్ టెన్నిస్లో రజత పతకం సాధించిన బి.సుజాతను సభకు పరిచయం చేశారు.

రూ.1.70 లక్షల ఎరువులు, విత్తనాలు సీజ్

తిరువూరు: అనుమతి లేకుండా ఎరువులు, పురుగుమందు విక్రయిస్తున్నట్లు ఫిర్యాదు అందుకున్న విజిలెన్స్ అధికారులు శుక్రవారం తిరువూరులోని రెండు దుకాణాల్లో తనిఖీలు చేశారు. బస్టాండు సెంటర్‌లోని నాళ్లా కోటేశ్వరరావు దుకాణంలో అనధికారికంగా విక్రయిస్తున్న రూ.70వేల ఎరువులు, పురుగు మందులు, నాళ్లా అప్పారావు దుకాణంలో రూ.50వేల విలువైన సరకు సీజ్‌చేసి క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు విజిలెన్స్ డీఎస్పీ ఆర్.విజయపాల్ తెలిపారు. వెంకటసాయి సీడ్స్‌లో రికార్డుల్లో లేని రూ.50వేల విలువైన విత్తనాలను సీజ్‌చేసి నిత్యావసర వస్తువుల చట్టం కింద కేసు నమోదు చేయాల్సిందిగా వ్యవసాయాధికారిని ఆదేశించామని తెలిపారు. పట్టణంలోని సాయిరాం సీడ్స్, సాయిరమణ సీడ్స్, జేపీఆర్ ఆగ్రో కిసాన్ సేవాకేంద్రాల్లో కూడా తనిఖీలు చేసినట్లు వెల్లడించారు. తనిఖీలో విజిలెన్స్ ఏడీఏ సీహెచ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జన ఉత్సాహం

Praja Sankalpa Yaatra

మనవడ్ని చూసినాం.. చాలు



'మా లాంటి వాళ్ల కోసం మా మనవడు (వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి) ఎండల్లో నడిసొస్తాండాడంటే చూడాలని వచ్చినాం. ఆయన్ను చూసినాం. మా బాగోగులు అడిగినాడు. సొంత బిడ్డలా మాట్లాడినాడు. పెద్దాయన్ను (వైఎస్ రాజశేఖరరెడ్డి)ని దగ్గర నుంచి చూసినట్లుండాది. మా మనవడు అధికారంలోకి రాగానే ముసలోళ్లకంతా నెలకు రూ.2వేల పింఛన్ ఇస్తామన్నాడు. ఊరూరా ఇదే విషయం చెబుతాం. అందరూ దీవిస్తా ఉండాం. మా మనవడు కచ్చితంగా సీఎం అవుతాడు..' అంటూ కురబపల్లెకు చెందిన వృద్ధులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా పుంగనూరు నియోజకవర్గంలోని గాండ్లపల్లె నుంచి పాదయాత్రగా బయలుదేరిన జననేత అక్కడే ఉన్న వృద్ధుల్ని కలిశారు. ఆప్యాయంగా పలకరించి వారి బాగోగులు అడగడంతో వృద్ధులు ఉప్పొంగిపోయారు. – చిత్తూరు అర్బన్



గాండ్లపల్లెలో రైతులు ప్రేమగా చుట్టిన తలపాగాతో జననేత జగన్‌మోహన్‌రెడ్డి

మాఫీ లేదు..పెట్టుబడీ లేదు



సాక్షి, చిత్తూరు : ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం చిత్తూరు జిల్లా సదుం మండలం గాండ్లపల్లెలో వరి రైతు సుధాకర్‌తో జననేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాట్లాడారు. రైతుతో కలిసి ధాన్యం తూర్పారబట్టారు. అనంతరం అన్నదాత కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏం అడిగారంటే..

జగన్: ఈ వరి ధాన్యం ఏ రకం?
రైతు: సోనామసూరి సార్
జగన్: ఎకరాకు ఎంత ఖర్చవుతుంది?
రైతు: రూ.30 వేల వరకు అవుతుందన్నా..
జగన్: ఎంత దిగుబడి వస్తుంది?
రైతు: 25 బస్తాల వరకు..
జగన్: ఖర్చులు పోను ఎంత మిగులుతుంది?
రైతు: ఏం మిగలట్లేదు సార్. 75 కేజీల బస్తా రూ.1000. ఇంకా రూ.5 వేలు చేతి నుంచే పడుతోంది. పాడి ఉండబట్టి ఇల్లు గడుస్తోంది.
జగన్: బ్యాంకులో ఎంత రుణం ఉంది? అప్పు మాఫీ అయ్యిందా?
రైతు : రూ.1లక్ష దాకా అప్పు ఉంది. ఒక్క రూపాయీ మాఫీ కాలేదు సార్. చంద్రబాబు నాయుడు మోసం చేసినాడు. బ్యాంకు నుంచి రెండు రోజులకొక సారి వడ్డీ అయినా కట్టాలని ఫోన్ వస్తా ఉండాది. పెట్టుబడులు చూసుకుందుమా..? అప్పులు కట్టుకుందుమా?. ఆ మహానుభావుడు వైఎస్ రాజశేఖరరెడ్డి ఉన్నపుడు రూ.50 వేల దాకా మాఫీ అయ్యింది
జగన్: పాలలో అయినా మిగులుతోందా?
రైతు: ఆడికాడికి సరిపోతా ఉండాది సార్..
జగన్: పాలు లీటర్‌కు రూ.4 రాయితీ ఇస్తామని హామీ ఇచ్చాం తెలిసిందా?
రైతు: తెలిసింది సార్. బాగుంది. పాలపై రాయితీ ఇస్తే చాలా మంచిది. రైతు భరోసా కింద రూ.12,500 ఇస్తారని కూడా తెలిసింది.



కదిలిన జగన్ సైన్యం



ఆనంద క్షణం..



అదిగదిగో అన్న..



చెల్లెమ్మ అభివాదం..



జగనన్న అభిమానం..



రాజన్న బిడ్డను చూడాలని..



జనకెరటం : చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని సదుంలో జరిగిన బహిరంగ సభకు తరలివచ్చిన అశేష జనం

గుండె నిండా సంకల్పం..
లక్ష్య సాధనపై పట్టుదల..
ప్రజలతో మమేకమవ్వాలనే బలమైన కాంక్ష..
ఎంచుకున్న మార్గంపై విశ్వాసం..
వెంట అనుసరిస్తున్న వేలాది జనం..

.. ఇవీ వైఎస్సార్‌సీపీ అధినేత..విపక్ష నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని నవ్యోత్సాహంతో పాదయాత్రలో ముందుకు నడిపిస్తున్న అంశాలు.. మొండైన ఆత్మవిశ్వాసంతో అలుపెరుగని ఆయన అడుగులు రాష్ట్ర చరిత్రను ప్రభావితం చేస్తున్నాయి. ఉదయం తొలి అడుగు పడింది మొదలు చీకటి పడ్డాక బస చేరేవరకూ జనం మధ్యే ప్రస్థానం.. రాజన్న వారసత్వంగా పుణికిపుచ్చుకున్న చెరగని చిరునవ్వు.. సామాన్యుడ్ని అక్కున చేర్చుకునే ప్రేమానురాగం ఈ సంకల్ప సూరీడి విశిష్టతలు. ఇవి చూసే చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గ పల్లె ప్రజలు తమ నాయకుడొచ్చాడని సంబరపడుతున్నారు.. ప్రేమతో అభిమానాలు కురిపిస్తున్నారు.

రైతు బిడ్డగా..



తలపాగా ఇలా చుట్టాలి..



అధైర్యపడొద్దు అండగా ఉంటా..



నవరత్నాలు తెస్తా : అక్కాచెల్లెమ్మలకు భరోసా ఇస్తున్న జననేత



నేనున్నానని : దివ్యాంగుడికి ధైర్యంచెబుతూ..

అభిమానం తోడుగా..



తాత కష్టం వింటున్న మనుమడు

అనురాగ హారతి



గాండ్లపల్లెలో హారతి పడుతున్న అక్కాచెల్లెమ్మలు

ఆత్మీయ సెల్ఫీ



జగనన్నతో సెల్ఫీ తీసుకుంటున్న చెల్లెమ్మ

చిరు కానుక



యాదవ సంఘం నాయకుల కానుక

విన్నపాలు



కందూరు క్రాస్ వద్ద అక్కాచెల్లెమ్మల వినతి

మనువడి ఆప్యాయత



గాండ్లపల్లెలో తాతయ్యను పలకరిస్తూ..

దివ్యమైన భరోసా



సదుంలో దివ్యాంగుడితో మాట్లాడుతూ..